ప్రభాతనవ

సింగిడి

SINGIDI
తెలుగు దినపత్రిక

ప్రతి రంగూ ఓ నిజం

singidinews.com

మంగళవారం 3 నవంబర్ 2026 | సంపుటి: 1 | సంచిక: 138 | పేజీలు 12 | వెల: 6.50

Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nizamabad,Mahabubnagar

'హాలోవీన్' వేళ అమెరికాలో తూటాల వర్షం

గర్భిణీ సహా 13 మంది మృతి, 90 మందికి పైగా గాయాలు



2



2

మా దేశ ఫారిన్ పాలసీని

నడిపిస్తున్నది సైన్యమే

ఓపెన్‌గా చెప్పిన పాకిస్థాన్ రక్షణ మంత్రి

వికారాబాద్-కృష్ణా...



రైలు కూత ఎప్పుడన్నా...

- ఇద్దరు మేటి నేతలున్నా ముందుకు సాగని ప్రాజెక్టు.
- సీఎం రేవంత్,ఎంపీ అరుణల ఎదురుచూపులు.
- 130.28 కిలోమీటర్ల మేర ఖరారైన కొత్త మార్గం
- రూ.2,331.10 కోట్లకు చేరిన తుది డీపీఆర్ అంచనా
- రైల్వే బోర్డు పరిశీలనలోనే కీలక నిర్ణయం
- భూసేకరణ వ్యయం భరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం
- కొడంగల్, నారాయణపేట ప్రాంతాలకు కొత్త రవాణా ద్వారం
- సరిహద్దు ప్రజలకు అందని రైలు ప్రయాణం

ఇద్దరు మేటి నేతలున్నా ముందుకు సాగని ప్రాజెక్టు



దక్షిణ తెలంగాణ లోని వెనుకబడిన ప్రాంతాలకు రైల్వే సౌకర్యం కల్పించాలన్న ఆకాంక్ష దశాబ్దాలుగా కొనసాగుతోంది. వికారాబాద్ నుంచి కృష్ణా జంక్షన్ వరకు కొత్త రైలు మార్గం నిర్మించాలన్న ప్రతిపాదన ప్రభుత్వాలు మారినా కార్యరూపం దాల్చలేదు. 2010-11లోనే ఈ మార్గానికి సంబంధించిన సర్వేకు రైల్వే బోర్డు అనుమతి ఇచ్చింది. 2012లో రెండు ప్రత్యామ్నాయ మార్గాల నివేదికలు సమర్పించినా ఆర్థిక సాధ్యాసాధ్యాలు, రాష్ట్ర ప్రభుత్వ వాటా వంటి అంశాలు అడ్డంకులయ్యాయి. పాత ప్రతిపాదనలు, కొత్త అలైన్‌మెంట్ల మధ్య కాలం గడిచిపోయింది. ఇప్పటికీ ప్రయాణికుల ఆశలు నెరవేరలేదు.

(మహబూబ్ నగర్ బ్యూరో - సింగిడి)

ఇదీ ప్రతిపాదిత రూట్ మ్యాప్..

వికారాబాద్ నుంచి ప్రారంభమై పరిగి, కొడంగల్ మీదుగా నారాయణపేట జిల్లా ప్రాంతాలను కలుపుతూ కర్ణాటక సరిహద్దులోని కృష్ణా జంక్షన్ వరకు ఈ లైన్ వెళ్లనుంది. ప్రతిపాదిత మార్గంలో పరిగి, కొడంగల్, చిట్టంపల్లి, టేకల్‌కోడ్, రావ్వల్‌పల్లి, మద్దూర్, దౌల్తాబాద్, దామరగిద్ద, నారాయణ పేట, మక్తల్ తదితర ప్రాంతాలకు రైల్వే అనుసంధానం కలగనుంది. అయితే ఇవన్నీ ప్రతిపాదిత మార్గంలోని ప్రాంతాలు మాత్రమే.తుది స్టేషన్ జాబితా, స్టేషన్ల కచ్చితమైన స్థానాలపై అధికారిక వివరాలు వేరుగా నిర్ధారించుకోవాల్సి ఉంది.

తుది డీపీఆర్ వరకు..

తొలుత సుమారు 120 కిలోమీటర్ల మేర రూ.2 వేల కోట్ల అంచనాతో రూపుదిద్దుకున్న ఈ ప్రణాళిక, అలైన్‌మెంట్ మార్పులతో 130.28 కిలోమీటర్లకు చేరింది. ఒక దశలో వ్యయం రూ.2,784.11 కోట్లుగా అంచనా వేశారు. అయితే 2026 అక్టోబర్ 17న వెలువడిన తాజా నివేదిక ప్రకారం తుది డీపీఆర్‌లో నిర్మాణ వ్యయాన్ని రూ.2,331.10 కోట్లుగా పేర్కొన్నారు. అంటే గత అంచనాలతో పోలిస్తే వ్యయంలో మార్పు చోటుచేసుకుంది. ఈ తుది నివేదిక ప్రస్తుతం రైల్వే బోర్డు పరిశీలనలో ఉంది.

ఏ దశలో ఆగింది?

ఈ ప్రాజెక్టు ప్రయాణాన్ని పరిశీలిస్తే పలు కీలక మలుపులు కనిపిస్తాయి. 2010లో సర్వేకు అనుమతి, 2012లో ప్రత్యామ్నాయ నివేదికల సమర్పణ, ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వంతో వ్యయ భాగస్వామ్యంపై చర్చలు జరిగాయి. 2024 జనవరిలో సీఎం రేవంత్‌రెడ్డి దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌తో సమావేశమై పనులను వేగవంతం చేయాలని సూచించారు. 2025 సెప్టెంబర్‌లో రైల్వే అధికారులతో సమీక్షించి, అవసరమైన సహకారం అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. అదే ఏడాది డిసెంబర్‌లో రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ పార్లమెంట్‌కు ఇచ్చిన సమాధానంలో 130 కిలోమీటర్ల మార్గానికి క్షేత్రస్థాయి సర్వే పూర్తయిందని తెలిపారు. 2026 అక్టోబర్ నాటికి తుది డీపీఆర్ బోర్డు పరిశీలనకు చేరినట్లు వార్తలు వెలువడ్డాయి.

భూసేకరణకు రాష్ట్రం సిద్ధం..

ఈ ప్రాజెక్టు ఆర్థిక సాధ్యాసాధ్యాలపై గతంలో అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. రైల్వే శాఖతో జరిగిన చర్చల్లో భూసేకరణ ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం భరించాలనే అంశం కీలకంగా మారింది. దీనిపై తెలంగాణ ప్రభుత్వం 2025 అక్టోబర్ 27న రైల్వే శాఖకు లేఖ రాసి, భూముల సేకరణకు అయ్యే మొత్తం వ్యయాన్ని తామే భరిస్తామని అంగీకరించినట్లు తాజా నివేదిక వెల్లడించింది. అయినప్పటికీ నిర్మాణానికి తుది ఆమోదం, నిధుల కేటాయింపు ఇంకా రావాల్సి ఉంది.

...మిగతా 2లో



ట్రాఫిక్ ఉండొద్దు..

చెత్త కనిపించొద్దు!

హైదరాబాద్‌ను పరిశుభ్ర, ట్రాఫిక్ రహిత నగరంగా తీర్చిదిద్దాలి

పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యంపై కఠిన చర్యలు

అధికారులకు సీఎం రేవంత్ ఆదేశాలు

'డయల్ గ్రీన్ ట్యాంకర్' సేవల విస్తరణకు సూచన

2

హైదరాబాద్‌ను 'క్లీన్ అండ్ ట్రాఫిక్ ఫ్రీ సిటీ'గా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. నగరంలో ఎక్కడా చెత్త కనిపించకూడదని, నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. క్యూర్ పరిధిలోని మూడు కమిషనరేట్‌లలో గ్రీన్ ట్యాంకర్ల సరఫరా పెంచాలన్నారు. జూబ్లీహిల్స్ నివాసంలో మున్సిపల్ అధికారులతో వివిధ అంశాలపై సీఎం రేవంత్ సమీక్ష నిర్వహించారు. ట్రాఫిక్ జామ్‌లు లేకుండా సిగ్నల్ రహిత జంక్షన్‌లకు ప్రణాళిక చేయాలని అధికారులను ఆదేశించారు.

-హైదరాబాద్, నవంబర్ 2 (సింగిడి)

హైదరాబాద్ మెట్రోకు

నిధుల జోరు

మెట్రో ఫేజ్-2కు రూ.150 కోట్లు మంజూరు

రుణాల పద్దు కింద మరో రూ.125 కోట్లు కేటాయింపు

పరిపాలనా ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

ఫేజ్-2 అధ్యయనాలు, సర్వేలకు నిధుల వినియోగం

శంషాబాద్ విమానాశ్రయానికి

మెట్రో అనుసంధానం ప్రతిపాదన

ఎయిర్‌పోర్టు నుంచి పాతబస్తీ వరకు..

మెట్రో రెండో దశకు ఊతం

2

లక్షమందికి ఫ్రీగా ఏఐ, క్లౌడ్ ట్రైనింగ్

అమెజాన్‌తో తెలంగాణ సర్కార్ కీలక ఒప్పందం

2



తెలంగాణలో యువతకు భవిష్యత్తు టెక్నాలజీలపై నైపుణ్యాలు అందించేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ అమెజాన్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది. టాస్క్ ద్వారా 643 అనుబంధ కళాశాలల్లోని లక్ష మంది విద్యార్థులకు ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్, డేటా ఇంజినీరింగ్, మెషిన్ లెర్నింగ్, జనరేటివ్ ఏఐలో ఫ్రీగా ట్రైనింగ్ ఇవ్వనున్నారు. 900కు పైగా కోర్సులకు ఏడాది పాటు ఉచిత ప్రవేశం కల్పించడంతో పాటు అంతర్జాతీయ సర్టిఫికేషన్ పరీక్షలకు రాయితీ వోచర్లు అందించనున్నారు.

-హైదరాబాద్, నవంబర్ 2 (సింగిడి)

కాంగ్రెస్‌ను తరిమికొట్టాలి!

ఆరు గ్యారెంటీల అమలులో విఫలం.. రాష్ట్రాన్ని ఏటీఎంగా మార్చారు

'ఆర్ఆర్ ట్యాక్స్' వసూళ్లు.. రాహుల్‌కు చేరుతున్న సొమ్ము

కాంగ్రెస్ వెంటిలేటర్‌పై ఉంది.. తెలంగాణలోనూ అధికారం కోల్పోతుంది

హైదరాబాద్ బీజేపీ మహా పాదయాత్ర ముగింపు సభలో అమిత్ షా విమర్శలు

2

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడం లేదని, రాష్ట్రాన్ని ఏటీఎంగా మార్చుకుని 'ఆర్ఆర్ ట్యాక్స్' వసూలు చేస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆరోపించారు. రేవంత్ రెడ్డి ద్వారా రాహుల్ గాంధీకి ఈ ట్యాక్స్ వెళుతోందని వ్యాఖ్యానించారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అనేక రాష్ట్రాల్లో అధికారం కోల్పోయిందని, ఆ పార్టీ వెంటిలేటర్‌పై ఉందని విమర్శించారు. రాహుల్ గాంధీ కాంగ్రెస్‌ను కాపాడలేరని అన్నారు. తెలంగాణ నుంచి కూడా కాంగ్రెస్‌ను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో సోమవారం నిర్వహించిన బీజేపీ మహా పాదయాత్ర ముగింపు సభలో అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేశారు.

-హైదరాబాద్, నవంబర్ 2 (సింగిడి)



మంత్రి పదవి లేదు..

నిధులూ రావడం లేదు

రేవంత్ ప్రభుత్వంపై కోమటిరెడ్డి ఆగ్రహం

మంత్రి పదవి ఇస్తామని చెప్పి మోసం చేశారని రాజగోపాల్‌రెడ్డి ఆవేదన

సీఎం, డిప్యూటీ సీఎంను కలిసినా నిధులు రావడం లేదని విమర్శ

నిధుల కోసం ప్రతిపక్ష ఎమ్మెల్యేలాగా పోరాడాల్సి వస్తోందని వ్యాఖ్య

బిల్లులు చెల్లించక రోడ్డు పనులు నిలిచిపోతున్నాయని ఆరోపణ

2

మురసు తుపానుతో అలజడి

ఏపీ తీరం వైపు 'మురసు'.. పోర్టుల్లో పెను ప్రమాద హెచ్చరికలు..

దక్షిణ కోస్తాలో రెడ్ అలర్ట్

నిజాంపట్నం, వాడరేవు పోర్టులకు 10వ నంబర్ ప్రమాద హెచ్చరిక

ఒంగోలు సమీపంలో తీరం దాటనున్న తీవ్ర తుపాను

2

బంగాళాఖాతంలో ఏర్పడిన 'మురసు' తీవ్ర తుపాను ఆంధ్రప్రదేశ్ తీరం వైపు వేగంగా దూసుకొస్తుండటంతో అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తమైంది. తుపాను తీవ్రతను సూచిస్తూ కోస్తాంధ్రలోని ప్రధాన ఓడరేవుల్లో ప్రమాద హెచ్చరికలను జారీ చేశారు.



-బాపట్ల, నవంబర్ 2 (సింగిడి)



హైదరాబాద్ పర్యటనకు వచ్చిన కేంద్ర హోం మంత్రి అమిత్ షాను మెగాస్టార్ చిరంజీవి, ఆయన తనయుడు రామ్ చరణ్ మర్యాదపూర్వకంగా కలిశారు. అమిత్ షా బస చేసిన హోటల్ ఐటీసీకి వెళ్లి ఆయనతో కాసేపు మాట్లాడారు. శాలువాతో సత్కరించి.. జ్ఞాపికను బహూకరించారు.

-హైదరాబాద్, నవంబర్ 2 (సింగిడి)

నవంబర్ 11 నుంచి కేటీఆర్ బస్సు యాత్ర

29న భారీ బహిరంగ సభ

మేడిగడ్డ నుంచి గోదావరి బేసిన్ వరకు యాత్ర

రైతుల సాగునీటి కష్టాలను ఎండగట్టడమే లక్ష్యం

2

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బస్సుయాత్రకు సిద్ధమవుతున్నారు. ఈ విషయాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ వెల్లడించారు. నవంబర్ 11 నుంచి 14వ తేదీ మధ్య రెండు రోజుల పాటు కేటీఆర్ బస్సు యాత్ర చేపడతారని తెలిపారు. మేడిగడ్డ నుంచి ప్రారంభమయ్యే ఈ యాత్ర, గోదావరి పరీవాహక ప్రాంతంలోని ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల మీదుగా సాగుతుందని వివరించారు.

-హైదరాబాద్, నవంబర్ 2 (సింగిడి)



ఓట్ చోరీ జరిగితే రాహుల్, రేవంత్

ఎలా గెలిచారు?

కేరళలో కాంగ్రెస్ విజయాన్ని ప్రస్తావించిన భాజపా రాష్ట్ర అధ్యక్షుడు

కాంగ్రెస్ అబద్ధాలకు కేరాఫ్‌గా మారిందని విమర్శ

అమిత్ షా హైదరాబాద్ పర్యటనతో ఆరోపణలకు సమాధానం ఇస్తారని వెల్లడి

అమిత్ షా పాదయాత్రకు లక్ష మందికి పైగా వచ్చే అవకాశం ఉందని అంచనా

వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో భాజపాదే అధికారమని ధీమా

2



‘హాలోవీన్’ వేళ అమెరికాలో తూటాల వర్షం

గర్భిణీ సహా 13 మంది మృతి, 90 మందికి పైగా గాయాలు

న్యూఢిల్లీ, నవంబర్ 2 (సింగిడి)

హాలోవీన్ వేడుకలు, కళాశాల ఫుట్‌బాల్ మ్యాచ్‌ల వేళ అమెరికాలోని పలు రాష్ట్రాల్లో విచక్షణారహిత కాల్పులు చోటుచేసుకున్నాయి. కాలిఫోర్నియాలో కాస్ట్యూమ్స్ కొనేందుకు వెళ్లిన ఓ గర్భిణి మరణించగా.. డల్లాస్, అలబామా, డెలావేర్ సహా పలు నగరాల్లో మొత్తం 13 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. దేశవ్యాప్తంగా జరిగిన వేర్వేరు కాల్పుల ఘటనల్లో 90 మందికి పైగా తీవ్ర గాయాలపాలై ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ‘గన్ వయొలెన్స్ ఆర్కైవ్’ లెక్కల ప్రకారం ఈ ఏడాది ఇప్పటివరకు అమెరికాలో సుమారు 400 మాస్ షూటింగ్ ఘటనలు నమోదయ్యాయి.

అమెరికా అంతటా హాలోవీన్ పండుగ సంబరాలు అంబరాన్నంటుతున్న వేళ విచక్షణారహిత తుపాకీ కాల్పులు తీవ్ర విషాదాన్ని నింపాయి. వారాంతంలో వివిధ రాష్ట్రాల్లో చోటుచేసుకున్న వరుస మాస్ షూటింగ్ ఘటనల్లో గర్భిణి సహా కనీసం 13 మంది దుర్మరణం పాలవగా, 90 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. పార్టీలు, ఆటలు, షాపింగ్‌లతో సందడిగా ఉండాల్సిన వీధులు క్షణాల వ్యవధిలో రక్తసిక్తమయ్యాయి. ఇటీవల ఒరెగాన్ ఎలిమెంటరీ స్కూల్లో జరిగిన కాల్పుల ఘటన మరువకముందే ఈ దారుణాలు జరిగాయి.

కాస్ట్యూమ్ స్టోర్ వద్ద కాల్పులు.. నిండు గర్భిణి బలి

కాలిఫోర్నియాలోని ఫెయిర్‌ఫీల్డ్ నగరంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. హాలోవీన్ వేడుకల కోసం కాస్ట్యూమ్స్ కొనుగోలు చేసేందుకు ‘స్పిరిట్ హాలోవీన్’ స్టోర్‌కు వచ్చిన కాన్‌స్టాన్స్ హోగెస్ (31) అనే గర్భిణిపై గుర్తుతెలియని దుండగుడు కాల్పులు జరపడంతో ఆమె అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. ఈ ఘటనలో మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. దీంతో సమీప షాపింగ్ మాల్స్‌లో ఈవెంట్లను వెంటనే రద్దు చేశారు.

మంత్రి పదవి లేదు.. నిధులూ రావడం లేదు

రేవంత్ ప్రభుత్వంపై కోమటిరెడ్డి ఆగ్రహం

మంత్రి పదవి ఇస్తామని చెప్పి మోసం చేశారని రాజగోపాల్‌రెడ్డి ఆవేదన

సీఎం, డిప్యూటీ సీఎంను కలిసినా నిధులు రావడం లేదని విమర్శ

నిధుల కోసం ప్రతిపక్ష ఎమ్మెల్యేలాగా పోరాడాల్సి వస్తోందని వ్యాఖ్య

బిల్లులు చెల్లించక రోడ్డు పనులు నిలిచిపోతున్నాయని ఆరోపణ

అభివృద్ధి జరగకపోతే ఎమ్మెల్యే పదవిని వదులుకుంటానని ప్రకటన

హైదరాబాద్, నవంబర్ 2 (సింగిడి)

తెలంగాణ కాంగ్రెస్‌లో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మరోసారి సొంత ప్రభుత్వంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మంత్రి పదవి ఇస్తామని చెప్పి మోసం చేశారని ఆవేదన వెలిబుచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసి అడిగినా నియోజకవర్గానికి నిధులు రావడం లేదని వాపోయారు. అవసరమైతే ఎమ్మెల్యే పదవినే స్వేతం త్యాగం చేస్తానంటూ చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్‌లో మరోసారి చర్చకు దారి తీశాయి. గట్టుప్పల్ మండలంలో పర్యటించిన సందర్భంగా రాజగోపాల్‌రెడ్డి మంత్రి పదవిపై మాట్లాడారు. పదవి ఇస్తామని చెప్పి మోసం చేశారని, అయినప్పటికీ మనసు చంపుకొని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిని కలిసినా ప్రయోజనం లేకుండా పోయిందని అన్నారు. తనకు మంత్రి పదవి ఇస్తే ఎక్కడికో వెళ్లిపోతాననే ఉద్దేశంతోనే ఇవ్వడం లేదని వ్యాఖ్యానించారు. నియోజకవర్గ అభివృద్ధికి నిధులు విడుదల చేయాలని కోరుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని రాజగోపాల్‌రెడ్డి విమర్శించారు. అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ నిధుల కోసం ప్రతిపక్ష ఎమ్మెల్యేలాగా పోరాడాల్సి వస్తోందన్నారు. రోడ్ల నిర్మాణానికి టెండర్లు పిలుస్తున్నా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించడం లేదని, దీంతో పనులు మధ్యలోనే నిలిచిపోతున్నాయని చెప్పారు. ప్రస్తుత పనులకే నిధులు ఇవ్వకపోతే కొత్త పనులు ఎలా చేపడతారని ప్రశ్నించారు. జీతాలు, రైతు భరోసా వంటి పథకాలకు నిధుల కేటాయింపులోనూ ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోందని వ్యాఖ్యానించారు. మునుగోడు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి జరగకపోతే పదవులను పట్టుకుని వేలాడబోనని, అవసరమైతే ఎమ్మెల్యే పదవిని వదులుకోవడానికి కూడా సిద్ధమని స్పష్టం చేశారు. గతంలో తాను కష్టపడి గెలిపించిన పలువురు నేతలు తనను మోసం చేశారని ఆరోపించారు. ఎవరికీ భయపడేది లేదని, రాజీపడే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. రాజగోపాల్‌రెడ్డి తాజా వ్యాఖ్యలతో సీఎం రేవంత్‌రెడ్డితో ఆయనకు విభేదాలు మరోసారి తెరపైకి వచ్చాయి. గతంలోనూ ఇద్దరి మధ్య దూరం పెరిగిందనే ప్రచారం జరిగింది. ఆ తర్వాత ముఖ్యమంత్రి పాల్గొన్న సభకు రాజగోపాల్‌రెడ్డి హాజరుకావడంతో పరిస్థితులు సద్దుమణిగాయని కాంగ్రెస్ వర్గాలు భావించాయి. అయితే రేడియల్ రోడ్ల టెండర్ల వ్యవహారం మళ్లీ వివాదానికి కారణమైంది. తన కుటుంబానికి చెందిన కంపెనీని ప్రభుత్వం పక్కన పెట్టిందని ఆరోపిస్తూ ఆయన న్యాయపోరాటం చేస్తున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో తాజా వ్యాఖ్యలు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకా? లేక సీఎం రేవంత్‌రెడ్డితో మరోసారి నేరుగా తలపడేందుకు సంకేతమా? అన్న చర్చ మొదలైంది. ఇటీవల నిధుల విషయంలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ తీవ్రంగా స్పందించిన నేపథ్యంలో, రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలపై పార్టీ నాయకత్వం ఎలా వ్యవహరిస్తుందో చూడాలి.

మా దేశ ఫారిన్ పాలసీని నడిపిస్తున్నది సైన్యమే..

ఓపెన్‌గా చెప్పిన పాకిస్థాన్ రక్షణ మంత్రి

న్యూఢిల్లీ, నవంబర్ 2 (సింగిడి)

పాకిస్థాన్ విదేశాంగ విధాన నిర్ణయాల్లో ఆ దేశ సైన్యం కీలకపాత్ర పోషిస్తున్నది. ఈ విషయాన్ని ఆ దేశ రక్షణమంత్రి ఖవాజా ఆసిఫ్ స్వయంగా వెల్లడించారు. పౌర ప్రభుత్వం, సైనిక నాయకత్వం కలిసి అధికారాన్ని పంచుకుంటున్నాయని తెలిపారు. దేశంలో అమలవుతున్నది సంప్రదాయ ప్రజాస్వామ్య పాలన కాదని, ఇది ఒక ‘హైబ్రిడ్ వ్యవస్థ’ అని చెప్పారు. బ్రిటిష్-అమెరికన్ జర్నలిస్ట్ మెహ్దీ హసన్‌తో జరిగిన ఇంటర్వ్యూలో ఖవాజా ఆసిఫ్ ఈ వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్‌లో సైన్యాధిపతి అసిమ్ మునీర్‌కు ప్రభుత్వ పెద్దలకంటే ఎక్కువ అధికారం ఉందా..? అన్న ప్రశ్నకు ఆయన స్పందిస్తూ.. సైన్యం, పౌర నాయకత్వం మధ్య నిర్ణయాలు ఏకాభిప్రాయంతో జరుగుతాయని చెప్పారు. అయితే అధికార పంపిణీ సమానంగా లేదని అంగీకరించారు. దేశంలో సైన్యం పాత్రను ప్రస్తావిస్తూ.. గతంలో సైనిక పాలకుల కారణంగా ఈ వ్యవస్థ మరింత స్పష్టంగా కనిపించిందని ఆసిఫ్ అన్నారు. అమెరికాలోనూ ప్రభుత్వ నిర్ణయాల వెనుక ‘డీప్ స్టేట్’ ఉందని వ్యాఖ్యానించారు. అయితే పాకిస్థాన్‌లో ప్రస్తుతం సైనిక పాలన లేదని, సైన్యం ఎన్నికైన ప్రభుత్వానికి సహకరిస్తోందని ఆయన గతంలో కూడా పలుమార్లు సమర్థించారు. 2025లో అరబ్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలోనూ ఆసిఫ్ పాకిస్థాన్ పాలనా విధానాన్ని ‘హైబ్రిడ్ మోడల్’ గా అభివర్ణించారు.

కాంగ్రెస్‌ను తరిమికొట్టాలి!

హైదరాబాద్, నవంబర్ 2 (సింగిడి)

‘లోకతంత్ర బచావో – అరాచకత హటావో’ నినాదంతో తెలంగాణ బీజేపీ ఈ పాదయాత్రను నిర్వహించింది. బషీర్‌బాగ్‌లోని నిజాం కాలేజీ ఎదురుగా ఉన్న డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం నుంచి ప్రారంభమైన యాత్ర అబిడ్స్ మీదుగా మోజంజాహీ మార్కెట్ వరకు సాగింది. అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో అమిత్ షా ప్రసంగించారు. ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై కాంగ్రెస్, ఇండియా కూటమి చేస్తున్న విమర్శలకు బీజేపీ ఇచ్చిన ప్రతివ్యూహంలో భాగంగా జరిగింది.

ఈవీఎంలపై రాహుల్ గాంధీ చేస్తున్న విమర్శలపైనా అమిత్ షా స్పందించారు. ఈవీఎంల వల్లే ఎన్నికల్లో అక్రమాలు జరుగుతున్నాయన్నది కాంగ్రెస్ వాదన అయితే, తెలంగాణలో కాంగ్రెస్ ఎలా గెలిచిందని ప్రశ్నించారు. కేరళం, హిమాచల్‌ప్రదేశ్‌లో ఆ పార్టీ విజయాలు ఎలా సాధ్యమయ్యాయని నిలదీశారు. ప్రధానిగా మోదీ 12 ఏళ్లు పూర్తి చేసుకున్నారని, ఆయన పాలనపై ఎలాంటి అవినీతి ఆరోపణలు లేవని అన్నారు. మోదీ ఇచ్చిన హామీలు అమలయ్యాయని పేర్కొంటూ, తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు మాత్రం అమలుకు నోచుకోవడం లేదని



విమర్శించారు.

దేశంలోని అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారం కోల్పోతోందని అమిత్ షా వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీని కాపాడటం రాహుల్ గాంధీ వల్ల సాధ్యం కాదన్నారు. తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

అంతకుముందు సోమవారం మధ్యాహ్నం అమిత్ షా బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్నారు. కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు సహా పలువురు పార్టీ నేతలు ఆయనకు స్వాగతం పలికారు. అక్కడి నుంచి చార్మినార్ సమీపంలోని భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. కిషన్‌రెడ్డి, రాంచందర్‌రావుతో పాటు ఎంపీ రఘునందన్‌రావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఐటీసీ కాకతీయ హోటల్‌కు చేరుకున్న అమిత్ షా అక్కడ భోజన విరామం తీసుకున్నారు. పార్టీ ముఖ్య నేతలతో పాటు పలువురు ప్రముఖులతోనూ సమావేశమయ్యారు. అనంతరం ప్రారంభమైన పాదయాత్రలో కిషన్‌రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్, రాంచందర్‌రావు, పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ పాదయాత్రకు ‘లోకతంత్ర బచావో – అరాచకత హటావో’ (ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం – అరాచకవాదాన్ని అంతం చేద్దాం) అనే పేరు పెట్టింది. ఢిల్లీలో నిన్న కాంగ్రెస్, ఇండియా కూటమి నేతలు నిర్వహించిన ‘ఓట్ చోరీ’ వ్యతిరేక ర్యాలీకి ప్రతిగా, ఎస్ఐఆర్‌పై విపక్షాలు చేస్తున్న ఆరోపణలను తిప్పికొట్టడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని బీజేపీ నేతలు ప్రకటించారు. హైదరాబాద్ పాదయాత్రతో పాటు దేశంలోని ఇతర ప్రాంతాల్లోనూ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ ప్రణాళిక రూపొందించింది.

వికారాబాద్-కృష్ణా...రైలు కూత ఎప్పుడన్నా

ఇద్దరు నేతలు.. ఎవరి చొరవ ఎంత?

కొడంగల్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర స్థాయిలో రైల్వే అధికారులతో సమావేశాలు నిర్వహించి ఈ మార్గం ప్రాధాన్యతను వివరించారు. మరోవైపు మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ సహా ప్రజాప్రతినిధులపై కూడా ఈ ప్రాంత ప్రజలు ఆశలు పెట్టుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం ఉంటేనే ఇలాంటి భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టు ముందుకు కదులుతుంది.

రైలు వస్తే ప్రాంతానికి కొత్త దారి..

ఈ మార్గం అందుబాటులోకి వస్తే పరిగి, కొడంగల్, దౌల్తాబాద్, మద్దూరు దామరగిద్ద, నారాయణపేట, మక్తల్ ప్రాంతాల ప్రజలకు ప్రయాణ సౌకర్యం మెరుగుపడనుంది. ధాన్యం, పత్తి, మిర్చి వంటి వ్యవసాయ ఉత్పత్తుల రవాణాతో పాటు ఎరువులు, సిమెంట్, గ్రానైట్ వంటి సరుకుల తరలింపునకు ప్రత్యామ్నాయ మార్గం ఏర్పడుతుంది. టేకల్‌కోడ్ పరిసరాల్లో గుర్తించిన సున్నపురాయి నిక్షేపాలు, ప్రతిపాదిత సిమెంట్, వస్త్ర పరిశ్రమల అభివృద్ధికి కూడా ఈ అనుసంధానం ఉపయోగపడే అవకాశం ఉంది. హైదరాబాద్ నుంచి గోవా వైపు వెళ్లే రైళ్లకు ప్రత్యామ్నాయ మార్గం ఏర్పడి సుమారు 40 నుంచి 50 కిలోమీటర్ల దూరం తగ్గే అవకాశముందని నివేదికలు పేర్కొంటున్నాయి.

పనులకు శ్రీకారం ఎప్పుడు?

2026 అక్టోబర్ 31న సీఎం రేవంత్‌రెడ్డి కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో భేటీ అయ్యారు. వికారాబాద్–కృష్ణా మధ్య 130 కిలోమీటర్ల కొత్త మార్గానికి తక్షణ అనుమతులు ఇవ్వాలని కోరారు. టేకల్‌కోడ్ ప్రాంతంలో సున్నపురాయి నిల్వలు, సిమెంట్, వస్త్ర పరిశ్రమల అభివృద్ధి అవకాశాలను కూడా వివరించారు. అయినా తుది మంజూరు ఎప్పుడు వస్తుందన్నది స్పష్టత లేదు. డీపీఆర్ పరిశీలన నుంచి పరిపాలనా ఆమోదం, నిధుల కేటాయింపు, భూసేకరణ, టెండర్లు, నిర్మాణం వరకు ఇంకా కీలక దశలు మిగిలే ఉన్నాయి. మొత్తానికి దశాబ్దాల నిరీక్షణ తర్వాత ప్రాజెక్టు నివేదిక రైల్వే బోర్డు ముందుకు చేరడం ఆశాజనక పరిణామమే. కానీ ఆమోద ముద్ర పడే వరకు, పనులు మొదలయ్యే వరకు ఈ ప్రాంత ప్రజలకు రైలు ప్రయాణం కలగానే మిగిలిపోనుంది. నాయకుల మధ్య చొరవ, ఘనతపై చర్చలు పక్కన పెట్టి కేంద్రం, రాష్ట్రం కలిసి నిర్ణయం తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది.

ట్రాఫిక్ ఉండొద్దు..చెత్త కనిపించొద్దు!

నగరాన్ని క్లీన్ అండ్ ట్రాఫిక్ ఫ్రీగా మార్చాలి

భాగ్యనగరాన్ని పరిశుభ్రమైన, ట్రాఫిక్ జామ్‌లు లేని సిటీగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. నగరంలో ఎక్కడా చెత్త కనిపించకూడదని, చెత్త సేకరణపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని అధికారులకు సూచించారు. రోజూ ఇంటింటి చెత్త సేకరణ జరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ ఆదేశించారు.

నిర్మాణ వ్యర్థాల తరలింపునకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. ఇండస్ట్రియల్ ఏరియాల్లో చెత్త సేకరణకు పారిశ్రామిక వాడల అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. నగరంలో నిర్మాణ పనులు, పార్కుల నిర్వహణ, ల్యాండ్ స్కేపింగ్, గార్డెనింగ్‌తో పాటు ఇతర పనులకు ఎస్టీపీల్లో శుద్ధి చేసిన నీటిని సరఫరా చేసే ఉద్దేశంతో గ్రీన్ ట్యాంకర్స్‌ను సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని సీఎం అధికారులకు సూచించారు.

గ్రీన్ వాటర్ సరఫరా మరింత విస్తరించాలి

నిర్మాణ రంగం, గ్రీనరీ మెయింటెనెన్స్, పార్కుల అభివృద్ధి వంటి అవసరాలకు తాగునీటిని ఉపయోగిస్తున్నారని, దీనికి బదులుగా ఎస్టీపీల్లో శుద్ధి చేసిన నీటిని వినియోగించడం ద్వారా తాగునీటిని ఆదా చేయవచ్చని సీఎం అభిప్రాయపడ్డారు. జలమండలి తొలివిడతలో 19 ఎస్టీపీ నుంచి 28 గ్రీన్ వాటర్ ట్యాంకర్ల ద్వారా సేవలు అందుబాటులోకి తీసుకొచ్చిందని గుర్తు చేశారు. జీహెచ్ఎంసీతో పాటు సీఎంసీ, ఎంఎంసీ పరిధిలో గ్రీన్ వాటర్ సరఫరాను మరింత విస్తరించాలని సీఎం సూచించారు. నగరంలో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టి ట్రాఫిక్ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

సిగ్నల్ ఫ్రీ ట్రాఫిక్ వ్యవస్థకు ప్రణాళికలు

ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. సిగ్నల్ ఫ్రీ వ్యవస్థను తీసుకురావడానికి అవసరమైన చోట అండర్‌పాస్‌లు, ఎలివేటెడ్ కారిడార్‌లను నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. సాధ్యమైనంత వరకు సిగ్నళ్ల వద్ద ట్రాఫిక్ నిలిచిపోకుండా వాహనాల రాకపోకలు నిరంతరాయంగా కొనసాగేలా చూడాలన్నారు. సమీక్షా సమావేశంలో ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ఉన్నతాధికారులు మాణిక్ రాజ్, సర్వరాజ్ అహ్మద్, జి. సృజన, తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ మెట్రోకు నిధుల జోరు

హైదరాబాద్‌లో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీకి పరిష్కారం చూపడంతో పాటు ప్రజా రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టుకు సంబంధించి నిధులు మంజూరు చేస్తూ పరిపాలనా ఉత్తర్వులు జారీ చేసింది. రెండో దశ (ఫేజ్-2) పనుల కోసం రూ.150 కోట్లు, ప్రభుత్వ రుణాల పద్దు కింద మరో రూ.125 కోట్లు కేటాయించింది.

నగరంలో పెరుగుతున్న జనాభా, ఐటీ, పారిశ్రామిక రంగాల విస్తరణకు అనుగుణంగా మెట్రో నెట్‌వర్క్‌ను శివారు ప్రాంతాలకు విస్తరించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. తాజా నిధులతో ఫేజ్-2కు సంబంధించిన సాధ్యాసాధ్యాల అధ్యయనాలు, ప్రాథమిక పనులు, ప్రతిపాదిత కారిడార్ల సర్వేలు వేగవంతం కానున్నాయి.



రెండో దశలో శంషాబాద్ విమానాశ్రయం, ఐటీ హబ్ పరిధిలోని రాయదుర్గం-కోకాపేట, పాతబస్తీ పరిధిలోని ఎంజీబీఎస్-చంద్రాయణగుట్టతో పాటు ఇతర శివారు ప్రాంతాలను కలిపే కారిడార్లను ప్రతిపాదించారు.

మరోవైపు ప్రభుత్వ రుణాల పద్దు కింద కేటాయించిన రూ.125 కోట్లతో మెట్రో ప్రాజెక్టు నిర్వహణ, ఆర్థిక బకాయిలకు సంబంధించిన అవసరాలను సమతుల్యం చేయాలని భావిస్తున్నారు. ఈ నిధుల కేటాయింపుతో ఫేజ్-2 పనులకు సంబంధించిన తదుపరి చర్యలు ముందుకు సాగనున్నాయి.

నవంబర్ 11 నుంచి కేటీఆర్ బస్సు యాత్ర



ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితిని పరిశీలిస్తూ, రైతుల ఇబ్బందులను ఆధారాలతో ప్రజలకు వివరిస్తామని పేర్కొన్నారు. మరోవైపు, తెలంగాణ ఉద్యమంలో చారిత్రక ఘట్టమైన దీక్షా దివస్‌ను పురస్కరించుకుని నవంబర్ 29న భారీ బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించినట్లు గంగుల తెలిపారు. 2009లో కేసీఆర్‌ను అరెస్టు చేసిన అలుగునూరు లేదా నుస్తులాపూర్ ప్రాంతంలో ఈ సభను ఏర్పాటు చేయనున్నామన్నారు. ఈ సభకు సుమారు 50 వేల మంది ప్రజలను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు.

మురసు తుపానుతో అలజడి

ముఖ్యంగా, బాపట్ల జిల్లాలోని నిజాంపట్నం, వాడరేవు ఓడరేవుల్లో అత్యంత తీవ్రతను సూచించే 10వ నంబర్ ప్రమాద హెచ్చరికను ప్రదర్శించారు. అదేవిధంగా, మచిలీపట్నం పోర్టులో 9వ నంబర్, కృష్ణపట్నం పోర్టులో 8వ నంబర్ సిగ్నల్స్ జారీ చేశారు. విశాఖపట్నం, భీమునిపట్నం, గంగవరం, కాకినాడ, కళింగపట్నం ఓడరేవుల్లో 3వ నంబర్ హెచ్చరికలను కొనసాగిస్తున్నారు.

గత 6 గంటలుగా ఈ తుపాను గంటకు 10 కిలోమీటర్ల వేగంతో పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతోంది. సోమవారం మధ్యాహ్నం నాటికి ఇది నెల్లూరుకు 100 కి.మీ, కావలికి 120 కి.మీ, ఒంగోలుకు 160 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉంది. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, సోమవారం (నవంబర్ 2) అర్ధరాత్రి నుంచి మంగళవారం (నవంబర్ 3) తెల్లవారుజాము మధ్యలో నెల్లూరు-నరసాపురం మధ్య ఒంగోలు సమీపంలో ఈ తీవ్ర తుపాను తీరం దాటే అవకాశం ఉంది. ముఖ్యంగా, ఒంగోలుకు దక్షిణం వైపున ఇది తీరం దాటుతుందని వాతావరణ నివేదికలు చెబుతున్నాయి. తీరం దాటే సమయంలో



గంటకు 100 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో ప్రచండ గాలులు వీస్తాయని, గరిష్ఠంగా గంటకు 120 కిలోమీటర్ల వేగాన్ని కూడా అందుకోవచ్చని అధికారులు హెచ్చరిస్తున్నారు.

తుపాను నేపథ్యంలో ప్రభుత్వం ముందుజాగ్రత్త చర్యలు చేపట్టింది. బాపట్ల జిల్లాలో మంగళవారం (నవంబర్ 3) పాఠశాలలు, కళాశాలలకు కలెక్టర్ సెలవు ప్రకటించారు. సూర్యలంక బీచ్‌ను మూసివేసి, పర్యాటకులు, స్థానికులు ఎవరూ అటువైపు వెళ్లవద్దని హెచ్చరికలు జారీ చేశారు. ఇదే తరహాలో ఎన్టీఆర్, పల్నాడు, నెల్లూరు జిల్లాల్లోనూ విద్యాసంస్థలకు సెలవులు ఇచ్చారు. సహాయక చర్యల కోసం బాపట్లలో 9281413774, గుంటూరులో 9440827526 నంబర్లతో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేశారు.

తుపాను ప్రభావంతో పలు రైళ్లు, విమాన సర్వీసులు రద్దయ్యాయి. ముఖ్యంగా విజయవాడ-గూడూరు, తెనాలి-రేపల్లె మార్గాల్లో పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు రైల్వే శాఖ ప్రకటించింది. విజయవాడ, భోగాపురం విమానాశ్రయాల నుంచి రాకపోకలు సాగించాల్సిన అనేక విమాన సర్వీసులను కూడా నిలిపివేశారు. కోస్తాంధ్ర, ఉత్తర తమిళనాడు ప్రాంతాలకు రెడ్ అలర్ట్ జారీ చేసిన అధికారులు, లోతట్టు ప్రాంతాలు 1 నుంచి 1.5 మీటర్ల మేర ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనవసర ప్రయాణాలు మానుకోవాలని సూచించారు.



ఓట్ చోరీ జరిగితే రాహుల్, రేవంత్ ఎలా గెలిచారు?

ఓట్ చోరీ ఆరోపణలపై భాజపా తెలంగాణ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. ఎన్నికల్లో అక్రమాలు జరిగితే రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డి ఎలా గెలిచారని ప్రశ్నించారు. ఎస్ఐఆర్ ప్రభావం ఉంటే కేరళలో కాంగ్రెస్ ఎలా విజయం సాధించిందని నిలదీశారు. కాంగ్రెస్ అబద్ధాలకు కేరాఫ్‌గా మారిందని విమర్శించారు. కాంగ్రెస్ ఆరోపణలకు సమాధానం చెప్పేందుకే కేంద్ర హోంమంత్రి అమిత్ షా హైదరాబాద్‌కు వస్తున్నారని రాంచందర్ రావు తెలిపారు. రాజ్యాంగబద్ధ సంస్థలపై ప్రజలకు నమ్మకం పోయేలా చేయడం ప్రమాదకరమన్నారు. అలాంటి పరిస్థితులు దేశంలో అరాచకానికి దారితీస్తాయని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ వైఖరిని ప్రజలకు వివరించేందుకే అమిత్ షా పర్యటన చేపడుతున్నారని చెప్పారు. అమిత్ షా పాదయాత్రకు లక్ష మందికి పైగా హాజరయ్యే అవకాశం ఉందని రాంచందర్ రావు వెల్లడించారు. ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి ర్యాలీలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలకు హైదరాబాద్ వేదికగా అమిత్ షా సమాధానం చెబుతారని అన్నారు. తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో భాజపా కచ్చితంగా అధికారంలోకి వస్తుందని రాంచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. పార్టీని బలోపేతం చేసేందుకు ప్రజల్లోకి వెళ్తున్నామని తెలిపారు.

లక్షమందికి ఫ్రీగా ఏఐ, క్లౌడ్ ట్రైనింగ్

ఇంజినీరింగ్ విద్యార్థులతో పాటు ఆర్ట్స్, కామర్స్ విద్యార్థులకూ ప్రత్యేకంగా ట్రైనింగ్ ఇవ్వనున్నారు. టీచర్లకు టెక్నికల్ ట్రైనింగ్ ఇవ్వడం ద్వారా కాలేజీల్లో నైపుణ్యాభివృద్ధికి ప్రోత్సాహం కల్పించనున్నారు. తెలంగాణ విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి సాంకేతిక నైపుణ్యాలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ప్రముఖ టెక్నాలజీ సంస్థ అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఏడబ్ల్యూఎస్) సహకారంతో లక్ష మంది విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్లౌడ్ కంప్యూటింగ్‌లో ఉచిత శిక్షణ అందించనుంది. ఇందుకు సంబంధించి తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్), ఏడబ్ల్యూఎస్ మధ్య సోమవారం కీలక ఒప్పందం కుదిరింది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని 643 టాస్క్ అనుబంధ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులకు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా టెక్నికల్స్ స్కిల్స్ నేర్పించనున్నారు. ప్రభుత్వానికి, కళాశాలలకు, విద్యార్థులకు ఎలాంటి ఆర్థిక భారం లేకుండా ఈ కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ప్రస్తుతం ఉద్యోగ మార్కెట్‌లో వేగంగా ప్రాధాన్యం పెరుగుతున్న ఏఐ, క్లౌడ్ టెక్నాలజీలపై యువతకు అవగాహనతో పాటు ప్రాక్టికల్ అనుభవం కల



‘హాలోవీన్’ వేళ అమెరికాలో తూటాల వర్షం

గర్భిణీ సహా 13 మంది మృతి, 90 మందికి పైగా గాయాలు

న్యూఢిల్లీ, నవంబర్ 2 (సింగిడి)

హాలోవీన్ వేడుకలు, కళాశాల ఫుట్‌బాల్ మ్యాచ్‌ల వేళ అమెరికాలోని పలు రాష్ట్రాల్లో విచక్షణారహిత కాల్పులు చోటుచేసుకున్నాయి. కాలిఫోర్నియాలో కాస్ట్యూమ్స్ కొనేందుకు వెళ్లిన ఓ గర్భిణి మరణించగా.. డల్లాస్, అలబామా, డెలావేర్ సహా పలు నగరాల్లో మొత్తం 13 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. దేశవ్యాప్తంగా జరిగిన వేర్వేరు కాల్పుల ఘటనల్లో 90 మందికి పైగా తీవ్ర గాయాలపాలై ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ‘గన్ వయొలెన్స్ ఆర్కైవ్’ లెక్కల ప్రకారం ఈ ఏడాది ఇప్పటివరకు అమెరికాలో సుమారు 400 మాస్ షూటింగ్ ఘటనలు నమోదయ్యాయి.

అమెరికా అంతటా హాలోవీన్ పండుగ సంబరాలు అంబరాన్నంటుతున్న వేళ విచక్షణారహిత తుపాకీ కాల్పులు తీవ్ర విషాదాన్ని నింపాయి. వారాంతంలో వివిధ రాష్ట్రాల్లో చోటుచేసుకున్న వరుస మాస్ షూటింగ్ ఘటనల్లో గర్భిణి సహా కనీసం 13 మంది దుర్మరణం పాలవగా, 90 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. పార్టీలు, ఆటలు, షాపింగ్‌లతో సందడిగా ఉండాల్సిన వీధులు క్షణాల వ్యవధిలో రక్తసిక్తమయ్యాయి. ఇటీవల ఒరెగాన్ ఎలిమెంటరీ స్కూల్లో జరిగిన కాల్పుల ఘటన మరువకముందే ఈ దారుణాలు జరిగాయి.

కాస్ట్యూమ్ స్టోర్ వద్ద కాల్పులు.. నిండు గర్భిణి బలి

కాలిఫోర్నియాలోని ఫెయిర్‌ఫీల్డ్ నగరంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. హాలోవీన్ వేడుకల కోసం కాస్ట్యూమ్స్ కొనుగోలు చేసేందుకు ‘స్పిరిట్ హాలోవీన్’ స్టోర్‌కు వచ్చిన కాన్‌స్టాన్స్ హోగెస్ (31) అనే గర్భిణిపై గుర్తుతెలియని దుండగుడు కాల్పులు జరపడంతో ఆమె అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. ఈ ఘటనలో మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. దీంతో సమీప షాపింగ్ మాల్స్‌లో ఈవెంట్లను వెంటనే రద్దు చేశారు.

మంత్రి పదవి లేదు.. నిధులూ రావడం లేదు

రేవంత్ ప్రభుత్వంపై కోమటిరెడ్డి ఆగ్రహం

మంత్రి పదవి ఇస్తామని చెప్పి మోసం చేశారని రాజగోపాల్‌రెడ్డి ఆవేదన

సీఎం, డిప్యూటీ సీఎంను కలిసినా నిధులు రావడం లేదని విమర్శ

నిధుల కోసం ప్రతిపక్ష ఎమ్మెల్యేలాగా పోరాడాల్సి వస్తోందని వ్యాఖ్య

బిల్లులు చెల్లించక రోడ్డు పనులు నిలిచిపోతున్నాయని ఆరోపణ

అభివృద్ధి జరగకపోతే ఎమ్మెల్యే పదవిని వదులుకుంటానని ప్రకటన

హైదరాబాద్, నవంబర్ 2 (సింగిడి)

తెలంగాణ కాంగ్రెస్‌లో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మరోసారి సొంత ప్రభుత్వంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మంత్రి పదవి ఇస్తామని చెప్పి మోసం చేశారని ఆవేదన వెలిబుచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసి అడిగినా నియోజకవర్గానికి నిధులు రావడం లేదని వాపోయారు. అవసరమైతే ఎమ్మెల్యే పదవినే స్వేతం త్యాగం చేస్తానంటూ చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్‌లో మరోసారి చర్చకు దారి తీశాయి. గట్టుప్పల్ మండలంలో పర్యటించిన సందర్భంగా రాజగోపాల్‌రెడ్డి మంత్రి పదవిపై మాట్లాడారు. పదవి ఇస్తామని చెప్పి మోసం చేశారని, అయినప్పటికీ మనసు చంపుకొని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిని కలిసినా ప్రయోజనం లేకుండా పోయిందని అన్నారు. తనకు మంత్రి పదవి ఇస్తే ఎక్కడికో వెళ్లిపోతాననే ఉద్దేశంతోనే ఇవ్వడం లేదని వ్యాఖ్యానించారు. నియోజకవర్గ అభివృద్ధికి నిధులు విడుదల చేయాలని కోరుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని రాజగోపాల్‌రెడ్డి విమర్శించారు. అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ నిధుల కోసం ప్రతిపక్ష ఎమ్మెల్యేలాగా పోరాడాల్సి వస్తోందన్నారు. రోడ్ల నిర్మాణానికి టెండర్లు పిలుస్తున్నా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించడం లేదని, దీంతో పనులు మధ్యలోనే నిలిచిపోతున్నాయని చెప్పారు. ప్రస్తుత పనులకే నిధులు ఇవ్వకపోతే కొత్త పనులు ఎలా చేపడతారని ప్రశ్నించారు. జీతాలు, రైతు భరోసా వంటి పథకాలకు నిధుల కేటాయింపులోనూ ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోందని వ్యాఖ్యానించారు. మునుగోడు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి జరగకపోతే పదవులను పట్టుకుని వేలాడబోనని, అవసరమైతే ఎమ్మెల్యే పదవిని వదులుకోవడానికి కూడా సిద్ధమని స్పష్టం చేశారు. గతంలో తాను కష్టపడి గెలిపించిన పలువురు నేతలు తనను మోసం చేశారని ఆరోపించారు. ఎవరికీ భయపడేది లేదని, రాజీపడే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. రాజగోపాల్‌రెడ్డి తాజా వ్యాఖ్యలతో సీఎం రేవంత్‌రెడ్డితో ఆయనకు విభేదాలు మరోసారి తెరపైకి వచ్చాయి. గతంలోనూ ఇద్దరి మధ్య దూరం పెరిగిందనే ప్రచారం జరిగింది. ఆ తర్వాత ముఖ్యమంత్రి పాల్గొన్న సభకు రాజగోపాల్‌రెడ్డి హాజరుకావడంతో పరిస్థితులు సద్దుమణిగాయని కాంగ్రెస్ వర్గాలు భావించాయి. అయితే రేడియల్ రోడ్ల టెండర్ల వ్యవహారం మళ్లీ వివాదానికి కారణమైంది. తన కుటుంబానికి చెందిన కంపెనీని ప్రభుత్వం పక్కన పెట్టిందని ఆరోపిస్తూ ఆయన న్యాయపోరాటం చేస్తున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో తాజా వ్యాఖ్యలు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకా? లేక సీఎం రేవంత్‌రెడ్డితో మరోసారి నేరుగా తలపడేందుకు సంకేతమా? అన్న చర్చ మొదలైంది. ఇటీవల నిధుల విషయంలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ తీవ్రంగా స్పందించిన నేపథ్యంలో, రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలపై పార్టీ నాయకత్వం ఎలా వ్యవహరిస్తుందో చూడాలి.

మా దేశ ఫారిన్ పాలసీని నడిపిస్తున్నది సైన్యమే..

ఓపెన్‌గా చెప్పిన పాకిస్థాన్ రక్షణ మంత్రి

న్యూఢిల్లీ, నవంబర్ 2 (సింగిడి)

పాకిస్థాన్ విదేశాంగ విధాన నిర్ణయాల్లో ఆ దేశ సైన్యం కీలకపాత్ర పోషిస్తున్నది. ఈ విషయాన్ని ఆ దేశ రక్షణమంత్రి ఖవాజా ఆసిఫ్ స్వయంగా వెల్లడించారు. పౌర ప్రభుత్వం, సైనిక నాయకత్వం కలిసి అధికారాన్ని పంచుకుంటున్నాయని తెలిపారు. దేశంలో అమలవుతున్నది సంప్రదాయ ప్రజాస్వామ్య పాలన కాదని, ఇది ఒక ‘హైబ్రిడ్ వ్యవస్థ’ అని చెప్పారు. బ్రిటిష్-అమెరికన్ జర్నలిస్ట్ మెహ్దీ హసన్‌తో జరిగిన ఇంటర్వ్యూలో ఖవాజా ఆసిఫ్ ఈ వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్‌లో సైన్యాధిపతి అసిమ్ మునీర్‌కు ప్రభుత్వ పెద్దలకంటే ఎక్కువ అధికారం ఉందా..? అన్న ప్రశ్నకు ఆయన స్పందిస్తూ.. సైన్యం, పౌర నాయకత్వం మధ్య నిర్ణయాలు ఏకాభిప్రాయంతో జరుగుతాయని చెప్పారు. అయితే అధికార పంపిణీ సమానంగా లేదని అంగీకరించారు. దేశంలో సైన్యం పాత్రను ప్రస్తావిస్తూ.. గతంలో సైనిక పాలకుల కారణంగా ఈ వ్యవస్థ మరింత స్పష్టంగా కనిపించిందని ఆసిఫ్ అన్నారు. అమెరికాలోనూ ప్రభుత్వ నిర్ణయాల వెనుక ‘డీప్ స్టేట్’ ఉందని వ్యాఖ్యానించారు. అయితే పాకిస్థాన్‌లో ప్రస్తుతం సైనిక పాలన లేదని, సైన్యం ఎన్నికైన ప్రభుత్వానికి సహకరిస్తోందని ఆయన గతంలో కూడా పలుమార్లు సమర్థించారు. 2025లో అరబ్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలోనూ ఆసిఫ్ పాకిస్థాన్ పాలనా విధానాన్ని ‘హైబ్రిడ్ మోడల్’ గా అభివర్ణించారు.

కాంగ్రెస్‌ను తరిమికొట్టాలి!

హైదరాబాద్, నవంబర్ 2 (సింగిడి)

‘లోకతంత్ర బచావో – అరాచకత హటావో’ నినాదంతో తెలంగాణ బీజేపీ ఈ పాదయాత్రను నిర్వహించింది. బషీర్‌బాగ్‌లోని నిజాం కాలేజీ ఎదురుగా ఉన్న డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం నుంచి ప్రారంభమైన యాత్ర అబిడ్స్ మీదుగా మోజంజాహీ మార్కెట్ వరకు సాగింది. అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో అమిత్ షా ప్రసంగించారు. ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై కాంగ్రెస్, ఇండియా కూటమి చేస్తున్న విమర్శలకు బీజేపీ ఇచ్చిన ప్రతివ్యూహంలో భాగంగా జరిగింది.

ఈవీఎంలపై రాహుల్ గాంధీ చేస్తున్న విమర్శలపైనా అమిత్ షా స్పందించారు. ఈవీఎంల వల్లే ఎన్నికల్లో అక్రమాలు జరుగుతున్నాయన్నది కాంగ్రెస్ వాదన అయితే, తెలంగాణలో కాంగ్రెస్ ఎలా గెలిచిందని ప్రశ్నించారు. కేరళం, హిమాచల్‌ప్రదేశ్‌లో ఆ పార్టీ విజయాలు ఎలా సాధ్యమయ్యాయని నిలదీశారు. ప్రధానిగా మోదీ 12 ఏళ్లు పూర్తి చేసుకున్నారని, ఆయన పాలనపై ఎలాంటి అవినీతి ఆరోపణలు లేవని అన్నారు. మోదీ ఇచ్చిన హామీలు అమలయ్యాయని పేర్కొంటూ, తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు మాత్రం అమలుకు నోచుకోవడం లేదని



విమర్శించారు.

దేశంలోని అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారం కోల్పోతోందని అమిత్ షా వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీని కాపాడటం రాహుల్ గాంధీ వల్ల సాధ్యం కాదన్నారు. తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

అంతకుముందు సోమవారం మధ్యాహ్నం అమిత్ షా బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్నారు. కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు సహా పలువురు పార్టీ నేతలు ఆయనకు స్వాగతం పలికారు. అక్కడి నుంచి చార్మినార్ సమీపంలోని భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. కిషన్‌రెడ్డి, రాంచందర్‌రావుతో పాటు ఎంపీ రఘునందన్‌రావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఐటీసీ కాకతీయ హోటల్‌కు చేరుకున్న అమిత్ షా అక్కడ భోజన విరామం తీసుకున్నారు. పార్టీ ముఖ్య నేతలతో పాటు పలువురు ప్రముఖులతోనూ సమావేశమయ్యారు. అనంతరం ప్రారంభమైన పాదయాత్రలో కిషన్‌రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్, రాంచందర్‌రావు, పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ పాదయాత్రకు ‘లోకతంత్ర బచావో – అరాచకత హటావో’ (ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం – అరాచకవాదాన్ని అంతం చేద్దాం) అనే పేరు పెట్టింది. ఢిల్లీలో నిన్న కాంగ్రెస్, ఇండియా కూటమి నేతలు నిర్వహించిన ‘ఓట్ చోరీ’ వ్యతిరేక ర్యాలీకి ప్రతిగా, ఎస్ఐఆర్‌పై విపక్షాలు చేస్తున్న ఆరోపణలను తిప్పికొట్టడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని బీజేపీ నేతలు ప్రకటించారు. హైదరాబాద్ పాదయాత్రతో పాటు దేశంలోని ఇతర ప్రాంతాల్లోనూ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ ప్రణాళిక రూపొందించింది.

వికారాబాద్-కృష్ణా...రైలు కూత ఎప్పుడన్నా

ఇద్దరు నేతలు.. ఎవరి చొరవ ఎంత?

కొడంగల్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర స్థాయిలో రైల్వే అధికారులతో సమావేశాలు నిర్వహించి ఈ మార్గం ప్రాధాన్యతను వివరించారు. మరోవైపు మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ సహా ప్రజాప్రతినిధులపై కూడా ఈ ప్రాంత ప్రజలు ఆశలు పెట్టుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం ఉంటేనే ఇలాంటి భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టు ముందుకు కదులుతుంది.

రైలు వస్తే ప్రాంతానికి కొత్త దారి..

ఈ మార్గం అందుబాటులోకి వస్తే పరిగి, కొడంగల్, దౌల్తాబాద్, మద్దూరు దామరగిద్ద, నారాయణపేట, మక్తల్ ప్రాంతాల ప్రజలకు ప్రయాణ సౌకర్యం మెరుగుపడనుంది. ధాన్యం, పత్తి, మిర్చి వంటి వ్యవసాయ ఉత్పత్తుల రవాణాతో పాటు ఎరువులు, సిమెంట్, గ్రానైట్ వంటి సరుకుల తరలింపునకు ప్రత్యామ్నాయ మార్గం ఏర్పడుతుంది. టేకల్‌కోడ్ పరిసరాల్లో గుర్తించిన సున్నపురాయి నిక్షేపాలు, ప్రతిపాదిత సిమెంట్, వస్త్ర పరిశ్రమల అభివృద్ధికి కూడా ఈ అనుసంధానం ఉపయోగపడే అవకాశం ఉంది. హైదరాబాద్ నుంచి గోవా వైపు వెళ్లే రైళ్లకు ప్రత్యామ్నాయ మార్గం ఏర్పడి సుమారు 40 నుంచి 50 కిలోమీటర్ల దూరం తగ్గే అవకాశముందని నివేదికలు పేర్కొంటున్నాయి.

పనులకు శ్రీకారం ఎప్పుడు?

2026 అక్టోబర్ 31న సీఎం రేవంత్‌రెడ్డి కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో భేటీ అయ్యారు. వికారాబాద్–కృష్ణా మధ్య 130 కిలోమీటర్ల కొత్త మార్గానికి తక్షణ అనుమతులు ఇవ్వాలని కోరారు. టేకల్‌కోడ్ ప్రాంతంలో సున్నపురాయి నిల్వలు, సిమెంట్, వస్త్ర పరిశ్రమల అభివృద్ధి అవకాశాలను కూడా వివరించారు. అయినా తుది మంజూరు ఎప్పుడు వస్తుందన్నది స్పష్టత లేదు. డీపీఆర్ పరిశీలన నుంచి పరిపాలనా ఆమోదం, నిధుల కేటాయింపు, భూసేకరణ, టెండర్లు, నిర్మాణం వరకు ఇంకా కీలక దశలు మిగిలే ఉన్నాయి. మొత్తానికి దశాబ్దాల నిరీక్షణ తర్వాత ప్రాజెక్టు నివేదిక రైల్వే బోర్డు ముందుకు చేరడం ఆశాజనక పరిణామమే. కానీ ఆమోద ముద్ర పడే వరకు, పనులు మొదలయ్యే వరకు ఈ ప్రాంత ప్రజలకు రైలు ప్రయాణం కలగానే మిగిలిపోనుంది. నాయకుల మధ్య చొరవ, ఘనతపై చర్చలు పక్కన పెట్టి కేంద్రం, రాష్ట్రం కలిసి నిర్ణయం తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది.

ట్రాఫిక్ ఉండొద్దు..చెత్త కనిపించొద్దు!

నగరాన్ని క్లీన్ అండ్ ట్రాఫిక్ ఫ్రీగా మార్చాలి

భాగ్యనగరాన్ని పరిశుభ్రమైన, ట్రాఫిక్ జామ్‌లు లేని సిటీగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. నగరంలో ఎక్కడా చెత్త కనిపించకూడదని, చెత్త సేకరణపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని అధికారులకు సూచించారు. రోజూ ఇంటింటి చెత్త సేకరణ జరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ ఆదేశించారు.

నిర్మాణ వ్యర్థాల తరలింపునకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. ఇండస్ట్రియల్ ఏరియాల్లో చెత్త సేకరణకు పారిశ్రామిక వాడల అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. నగరంలో నిర్మాణ పనులు, పార్కుల నిర్వహణ, ల్యాండ్ స్కేపింగ్, గార్డెనింగ్‌తో పాటు ఇతర పనులకు ఎస్టీపీల్లో శుద్ధి చేసిన నీటిని సరఫరా చేసే ఉద్దేశంతో గ్రీన్ ట్యాంకర్స్‌ను సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని సీఎం అధికారులకు సూచించారు.

గ్రీన్ వాటర్ సరఫరా మరింత విస్తరించాలి

నిర్మాణ రంగం, గ్రీనరీ మెయింటెనెన్స్, పార్కుల అభివృద్ధి వంటి అవసరాలకు తాగునీటిని ఉపయోగిస్తున్నారని, దీనికి బదులుగా ఎస్టీపీల్లో శుద్ధి చేసిన నీటిని వినియోగించడం ద్వారా తాగునీటిని ఆదా చేయవచ్చని సీఎం అభిప్రాయపడ్డారు. జలమండలి తొలివిడతలో 19 ఎస్టీపీ నుంచి 28 గ్రీన్ వాటర్ ట్యాంకర్ల ద్వారా సేవలు అందుబాటులోకి తీసుకొచ్చిందని గుర్తు చేశారు. జీహెచ్ఎంసీతో పాటు సీఎంసీ, ఎంఎంసీ పరిధిలో గ్రీన్ వాటర్ సరఫరాను మరింత విస్తరించాలని సీఎం సూచించారు. నగరంలో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టి ట్రాఫిక్ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

సిగ్నల్ ఫ్రీ ట్రాఫిక్ వ్యవస్థకు ప్రణాళికలు

ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. సిగ్నల్ ఫ్రీ వ్యవస్థను తీసుకురావడానికి అవసరమైన చోట అండర్‌పాస్‌లు, ఎలివేటెడ్ కారిడార్‌లను నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. సాధ్యమైనంత వరకు సిగ్నళ్ల వద్ద ట్రాఫిక్ నిలిచిపోకుండా వాహనాల రాకపోకలు నిరంతరాయంగా కొనసాగేలా చూడాలన్నారు. సమీక్షా సమావేశంలో ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ఉన్నతాధికారులు మాణిక్ రాజ్, సర్వరాజ్ అహ్మద్, జి. సృజన, తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ మెట్రోకు నిధుల జోరు

హైదరాబాద్‌లో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీకి పరిష్కారం చూపడంతో పాటు ప్రజా రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టుకు సంబంధించి నిధులు మంజూరు చేస్తూ పరిపాలనా ఉత్తర్వులు జారీ చేసింది. రెండో దశ (ఫేజ్-2) పనుల కోసం రూ.150 కోట్లు, ప్రభుత్వ రుణాల పద్దు కింద మరో రూ.125 కోట్లు కేటాయించింది.

నగరంలో పెరుగుతున్న జనాభా, ఐటీ, పారిశ్రామిక రంగాల విస్తరణకు అనుగుణంగా మెట్రో నెట్‌వర్క్‌ను శివారు ప్రాంతాలకు విస్తరించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. తాజా నిధులతో ఫేజ్-2కు సంబంధించిన సాధ్యాసాధ్యాల అధ్యయనాలు, ప్రాథమిక పనులు, ప్రతిపాదిత కారిడార్ల సర్వేలు వేగవంతం కానున్నాయి.



రెండో దశలో శంషాబాద్ విమానాశ్రయం, ఐటీ హబ్ పరిధిలోని రాయదుర్గం-కోకాపేట, పాతబస్తీ పరిధిలోని ఎంజీబీఎస్-చంద్రాయణగుట్టతో పాటు ఇతర శివారు ప్రాంతాలను కలిపే కారిడార్లను ప్రతిపాదించారు.

మరోవైపు ప్రభుత్వ రుణాల పద్దు కింద కేటాయించిన రూ.125 కోట్లతో మెట్రో ప్రాజెక్టు నిర్వహణ, ఆర్థిక బకాయిలకు సంబంధించిన అవసరాలను సమతుల్యం చేయాలని భావిస్తున్నారు. ఈ నిధుల కేటాయింపుతో ఫేజ్-2 పనులకు సంబంధించిన తదుపరి చర్యలు ముందుకు సాగనున్నాయి.

నవంబర్ 11 నుంచి కేటీఆర్ బస్సు యాత్ర



ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితిని పరిశీలిస్తూ, రైతుల ఇబ్బందులను ఆధారాలతో ప్రజలకు వివరిస్తామని పేర్కొన్నారు. మరోవైపు, తెలంగాణ ఉద్యమంలో చారిత్రక ఘట్టమైన దీక్షా దివస్‌ను పురస్కరించుకుని నవంబర్ 29న భారీ బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించినట్లు గంగుల తెలిపారు. 2009లో కేసీఆర్‌ను అరెస్టు చేసిన అలుగునూరు లేదా నుస్తులాపూర్ ప్రాంతంలో ఈ సభను ఏర్పాటు చేయనున్నామన్నారు. ఈ సభకు సుమారు 50 వేల మంది ప్రజలను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు.

మురసు తుపానుతో అలజడి

ముఖ్యంగా, బాపట్ల జిల్లాలోని నిజాంపట్నం, వాడరేవు ఓడరేవుల్లో అత్యంత తీవ్రతను సూచించే 10వ నంబర్ ప్రమాద హెచ్చరికను ప్రదర్శించారు. అదేవిధంగా, మచిలీపట్నం పోర్టులో 9వ నంబర్, కృష్ణపట్నం పోర్టులో 8వ నంబర్ సిగ్నల్స్ జారీ చేశారు. విశాఖపట్నం, భీమునిపట్నం, గంగవరం, కాకినాడ, కళింగపట్నం ఓడరేవుల్లో 3వ నంబర్ హెచ్చరికలను కొనసాగిస్తున్నారు.

గత 6 గంటలుగా ఈ తుపాను గంటకు 10 కిలోమీటర్ల వేగంతో పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతోంది. సోమవారం మధ్యాహ్నం నాటికి ఇది నెల్లూరుకు 100 కి.మీ, కావలికి 120 కి.మీ, ఒంగోలుకు 160 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉంది. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, సోమవారం (నవంబర్ 2) అర్ధరాత్రి నుంచి మంగళవారం (నవంబర్ 3) తెల్లవారుజాము మధ్యలో నెల్లూరు-నరసాపురం మధ్య ఒంగోలు సమీపంలో ఈ తీవ్ర తుపాను తీరం దాటే అవకాశం ఉంది. ముఖ్యంగా, ఒంగోలుకు దక్షిణం వైపున ఇది తీరం దాటుతుందని వాతావరణ నివేదికలు చెబుతున్నాయి. తీరం దాటే సమయంలో



గంటకు 100 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో ప్రచండ గాలులు వీస్తాయని, గరిష్ఠంగా గంటకు 120 కిలోమీటర్ల వేగాన్ని కూడా అందుకోవచ్చని అధికారులు హెచ్చరిస్తున్నారు.

తుపాను నేపథ్యంలో ప్రభుత్వం ముందుజాగ్రత్త చర్యలు చేపట్టింది. బాపట్ల జిల్లాలో మంగళవారం (నవంబర్ 3) పాఠశాలలు, కళాశాలలకు కలెక్టర్ సెలవు ప్రకటించారు. సూర్యలంక బీచ్‌ను మూసివేసి, పర్యాటకులు, స్థానికులు ఎవరూ అటువైపు వెళ్లవద్దని హెచ్చరికలు జారీ చేశారు. ఇదే తరహాలో ఎన్టీఆర్, పల్నాడు, నెల్లూరు జిల్లాల్లోనూ విద్యాసంస్థలకు సెలవులు ఇచ్చారు. సహాయక చర్యల కోసం బాపట్లలో 9281413774, గుంటూరులో 9440827526 నంబర్లతో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేశారు.

తుపాను ప్రభావంతో పలు రైళ్లు, విమాన సర్వీసులు రద్దయ్యాయి. ముఖ్యంగా విజయవాడ-గూడూరు, తెనాలి-రేపల్లె మార్గాల్లో పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు రైల్వే శాఖ ప్రకటించింది. విజయవాడ, భోగాపురం విమానాశ్రయాల నుంచి రాకపోకలు సాగించాల్సిన అనేక విమాన సర్వీసులను కూడా నిలిపివేశారు. కోస్తాంధ్ర, ఉత్తర తమిళనాడు ప్రాంతాలకు రెడ్ అలర్ట్ జారీ చేసిన అధికారులు, లోతట్టు ప్రాంతాలు 1 నుంచి 1.5 మీటర్ల మేర ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనవసర ప్రయాణాలు మానుకోవాలని సూచించారు.



ఓట్ చోరీ జరిగితే రాహుల్, రేవంత్ ఎలా గెలిచారు?

ఓట్ చోరీ ఆరోపణలపై భాజపా తెలంగాణ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. ఎన్నికల్లో అక్రమాలు జరిగితే రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డి ఎలా గెలిచారని ప్రశ్నించారు. ఎస్ఐఆర్ ప్రభావం ఉంటే కేరళలో కాంగ్రెస్ ఎలా విజయం సాధించిందని నిలదీశారు. కాంగ్రెస్ అబద్ధాలకు కేరాఫ్‌గా మారిందని విమర్శించారు. కాంగ్రెస్ ఆరోపణలకు సమాధానం చెప్పేందుకే కేంద్ర హోంమంత్రి అమిత్ షా హైదరాబాద్‌కు వస్తున్నారని రాంచందర్ రావు తెలిపారు. రాజ్యాంగబద్ధ సంస్థలపై ప్రజలకు నమ్మకం పోయేలా చేయడం ప్రమాదకరమన్నారు. అలాంటి పరిస్థితులు దేశంలో అరాచకానికి దారితీస్తాయని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ వైఖరిని ప్రజలకు వివరించేందుకే అమిత్ షా పర్యటన చేపడుతున్నారని చెప్పారు. అమిత్ షా పాదయాత్రకు లక్ష మందికి పైగా హాజరయ్యే అవకాశం ఉందని రాంచందర్ రావు వెల్లడించారు. ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి ర్యాలీలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలకు హైదరాబాద్ వేదికగా అమిత్ షా సమాధానం చెబుతారని అన్నారు. తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో భాజపా కచ్చితంగా అధికారంలోకి వస్తుందని రాంచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. పార్టీని బలోపేతం చేసేందుకు ప్రజల్లోకి వెళ్తున్నామని తెలిపారు.

లక్షమందికి ఫ్రీగా ఏఐ, క్లౌడ్ ట్రైనింగ్

ఇంజినీరింగ్ విద్యార్థులతో పాటు ఆర్ట్స్, కామర్స్ విద్యార్థులకూ ప్రత్యేకంగా ట్రైనింగ్ ఇవ్వనున్నారు. టీచర్లకు టెక్నికల్ ట్రైనింగ్ ఇవ్వడం ద్వారా కాలేజీల్లో నైపుణ్యాభివృద్ధికి ప్రోత్సాహం కల్పించనున్నారు. తెలంగాణ విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి సాంకేతిక నైపుణ్యాలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ప్రముఖ టెక్నాలజీ సంస్థ అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఏడబ్ల్యూఎస్) సహకారంతో లక్ష మంది విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్లౌడ్ కంప్యూటింగ్‌లో ఉచిత శిక్షణ అందించనుంది. ఇందుకు సంబంధించి తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్), ఏడబ్ల్యూఎస్ మధ్య సోమవారం కీలక ఒప్పందం కుదిరింది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని 643 టాస్క్ అనుబంధ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులకు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా టెక్నికల్స్ స్కిల్స్ నేర్పించనున్నారు. ప్రభుత్వానికి, కళాశాలలకు, విద్యార్థులకు ఎలాంటి ఆర్థిక భారం లేకుండా ఈ కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ప్రస్తుతం ఉద్యోగ మార్కెట్‌లో వేగంగా ప్రాధాన్యం పెరుగుతున్న ఏఐ, క్లౌడ్ టెక్నాలజీలపై యువతకు అవగాహనతో పాటు ప్రాక్టికల్ అనుభవం కల

జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు



రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి 02 (సింగిడి):

శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెల రోజుల నవంబర్ 1వ తేది నుండి 30 వరకు పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు.దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు,రాస్తా రోకోలు,నిరసనలు,ర్యాలిలు,పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదాని, నిబంధనలకు విరుద్దిదంగా డి.జే వినియోగించారాదని తెలిపారు.శాతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు.జిల్లా ప్రజలు పోలీసు ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

తెలంగాణ రక్షణ సేన పార్టీలో చేరిన అన్నారం గ్రామ మహిళలు

మానకొండూర్,నవంబర్ 02(సింగిడి)



తెలంగాణ రక్షణ సేన పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవితక్క ప్రవేశపెట్టిన పాంచజన్య సూత్రాలు,మహిళా సంక్షేమం, సామాజిక న్యాయం, ఉచిత విద్య, ఉచిత వైద్యం వంటి అంశాలకు ఆకర్షితులై మానకొండూరు నియోజకవర్గంలోని అన్నారం గ్రామానికి చెందిన పలువురు మహిళలు తెలంగాణ రక్షణ సేన పార్టీలో చేరారు.మానకొండూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ చెన్నమల్ల చైతన్య ఆదేశాల మేరకు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు ఎం.డి.సల్మా, ఆర్గనైజేషన్ సెక్రటరీ కొలిపాక గౌతమి ఆధ్వర్యంలో ఈ చేరికల కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అరెల్లి అనిత,కనకం సంధ్య, కండె సరిత, రామగిరి ఇంద్ర, అరెల్లి రజిత, పూసల మణెమ్మ, అరెల్లి కవిత, మల్లాపుల లక్ష్మి , పప్పు సరవ్య, పిట్టల స్వరూప తదితర మహిళలకు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మహిళా అధ్యక్షురాలు ఎం.డి. సల్మా మాట్లాడుతూ మహిళలకు రాజకీయాల్లో సముచిత స్థానం, సమాన హక్కులు, ఆర్థిక స్వావలంబన కల్పించడమే తమ లక్ష్యమని తెలిపారు. పాంచజన్య సూత్రాలు ప్రజల జీవితాల్లో మార్పునకు దోహదపడతాయని పేర్కొన్నారు. గ్రామస్థాయిలో మహిళా సంఘాలను బలోపేతం చేస్తూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని అన్నారు.

జ్వాలాముఖి మాతా నవజ్యోతి దివ్యదర్శనం

కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 02 (సింగిడి)



హిమాచల్ ప్రదేశ్‌లోని కాంగ్రా జిల్లాలో ప్రసిద్ధి చెందిన శ్రీ జ్వాలాముఖి మాతా ఆలయంలో భక్తులు అమ్మవారి నవజ్యోతి అఖండ జ్యోతులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి సిరా నైవేద్యాన్ని సమర్పించి, గంగాజలాన్ని సమర్పించుకున్నారు. పవిత్రమైన అమ్మవారి సన్నిధిలో దివ్య జ్యోతుల దర్శనం చేసుకోవడం ఎంతో ఆనందంగా, అదృష్టంగా భావిస్తున్నట్లు భక్తులు తెలిపారు. లోకకల్యాణం, సర్వమానవాళి సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తూ సుఖశాంతి హోమాన్ని నిర్వహించారు. ఎలాంటి వత్తులు, నూనె లేకుండానే సహజంగా వెలుగుతున్న అమ్మవారి పవిత్ర జ్యోతులను దర్శించుకోవడం భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించింది. సురేష్ మహారాజ్, సరిచంద్ మహారాజ్, శ్రీ హరిచంద్ మహారాజ్, శ్రీ జగదీష్ మహారాజ్‌ల ఆధ్వర్యంలో బోట్టు మోతిరాం నాయక్– మాజీ ఉప సర్పంచ్ బస్సి నర్సింగ్ – లచ్చిబాయి– మంజ జవర్ సింగ్– భారతి బాయి– రాథోడ్ సుభాష్ – కవిత– రాంమోహన్ – లక్షి – మోతి అమ్మవారిని దర్శించుకున్నారు.

క్రికెట్ లో ఉత్తమ ప్రతిభ చూపాలి

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి నవంబర్ 02 (సింగిడి)



క్రికెట్ పోటీల్లో గూడెపు వంశిక ఉత్తమ ప్రతిభ చూపాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. ఈ నెల 12 వ తేదీ నుంచి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయస్థాయిలో జమ్మూ కశ్మీర్ రాష్ట్రంలో నిర్వహించనున్న క్రికెట్ టోర్నమెంట్లో రాష్ట్రం తరఫున జిల్లా నుంచి ముస్తాబాద్ మండలం నామాపూర్ గ్రామానికి చెందిన గూడెపు వంశిక పాల్గొననున్నది. ఆ క్రీడాకారిణికి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పోర్ట్స్ కిట్, సామగ్రి అందజేసి.అభినందించారు. నిత్యం సాధన చేయాలని, మంచి ప్రతిభ చూపి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి, మత్స్య శాఖ అధికారి సౌజన్య, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి రాందాసు తదితరులు పాల్గొన్నారు.

దళితులపై పోలీసుల దౌర్జన్యం సహించేది లేదు...

పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 02 (సింగిడి):

రాఘవపూర్ గ్రామంలో దళితులపై జరిగిన దాడి ఘటనను బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసిపేట శివాజీ తీవ్రంగా ఖండించారు. ఇటీవల చోటుచేసుకున్న ఈ ఘటనపై ఆయన స్పందిస్తూ.. పెద్దపల్లి సీఐ వ్యవహరించిన తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన మాజీ ప్రజాప్రతినిధుల అక్రమాలకు పోలీసుల అండ తోడవడమేమిటని ఆయన ప్రశ్నించారు. ఈ సందర్భంగా రాఘవపూర్ గ్రామాన్ని సందర్శించిన కాసిపేట శివాజీ బాధిత దళిత కుటుంబాలను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. దళితులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి భౌతిక దాడికి పాల్పడ్డారన్న ఆరోపణలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని తెలిపారు.చట్టాన్ని కాపాడాల్సిన పోలీసులే కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం దారుణమని, దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఎలాంటి చర్యలనూ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని స్పష్టం చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జాతీయ ఎస్సీ కమిషన్‌తో పాటు మానవ హక్కుల కమిషన్ లో ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. బాధితులకు పూర్తి న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.ఈ పరామర్శ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కాంపల్లి రఘు, సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్, రాఘవపూర్ ఉపసర్పంచ్ కొడపత్రి వినోద్, నాయకులు సాయితేజ, కొట్టె అభి, గంట్ల రాజు, కొమ్ము రమాకాంత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రెస్టారెంట్లలో ఆహార భద్రతా శాఖ తనిఖీలు

కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 02 (సింగిడి)

కామారెడ్డి: ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలనే లక్ష్యంతో కామారెడ్డి పట్టణంలోని రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లలో సోమవారం ఆహార భద్రతా శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు రెస్టారెంట్లలో అపరిశుభ్రత, ఆహార తయారీలో నిబంధనల ఉల్లంఘనలను గుర్తించారు.కామారెడ్డి పట్టణంలోని అల్ సుభాన్ రెస్టారెంట్‌ను ఆహార భద్రత అధికారి విక్రమ్ తనిఖీ చేయగా, చికెన్ కూరలు, ఫ్రైడ్ రైస్ తదితర వంటకాల తయారీలో అనుమతిలేని కృత్రిమ ఆహార రంగులు వినియోగిస్తున్నట్లు గుర్తించారు. వంటశాల అపరిశుభ్రంగా ఉండటంతో పాటు వ్యర్థాల నిర్వహణ సక్రమంగా లేకపోవడం, వంట సిబ్బంది తల కవర్లు, చేతి తొడుగులు, ఏప్రాన్లు ధరించకపోవడం వంటి లోపాలు బయటపడ్డాయి.దీంతో మానవ వినియోగానికి పనికిరాని సుమారు 15 కిలోల నిల్వ ఆహార పదార్థాలను అక్కడికక్కడే ధ్వంసం చేశారు. అనుమానిత ఆహార నమూనాలను సేకరించి ప్రయోగశాలకు పంపించారు. సంబంధిత రెస్టారెంట్‌కు ఆహార భద్రత, ప్రమాణాల చట్టం–2006లోని సెక్షన్ 32 ప్రకారం నోటీసు జారీ చేశారు.అదేవిధంగా పట్టణంలోని ఎస్ఎస్ఎస్ టిఫిన్ సెంటర్‌లోనూ అధికారులు తనిఖీలు నిర్వహించారు. అక్కడ వంటశాల అపరిశుభ్రంగా ఉండటం, వ్యర్థాల నిర్వహణ సరిగా లేకపోవడం వంటి లోపాలను గుర్తించి మెరుగుదల నోటీసు జారీ చేశారు. ఆహార నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం ప్రయోగశాలకు పంపించారు.ఈ సందర్భంగా ఆహార భద్రత అధికారి విక్రమ్ మాట్లాడుతూ హోటళ్లు, రెస్టారెంట్ల నిర్వాహకులు తప్పనిసరిగా ఆహార భద్రతా ప్రమాణాలను పాటించాలని సూచించారు. వంటశాలలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు నాణ్యమైన ముడి పదార్థాలను వినియోగించాలని, సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలిపారు. ఆహార పదార్థాల్లో నిబంధనలకు విరుద్ధంగా కృత్రిమ రంగులు కలిపితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలిఅధికంగా కృత్రిమ రంగులు కలిపిన ఆకర్షణీయమైన ఆహార పదార్థాలను కొనుగోలు చేయవద్దని, హోటళ్లు, రెస్టారెంట్లలో ఆహార నాణ్యత, పరిశుభ్రతపై అనుమానాలు ఉంటే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు.

అనుమతిలేని కృత్రిమ రంగులు వినియోగిస్తే చర్యలు
ఆహార భద్రత అధికారి విక్రమ్



బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి నవంబర్ 02 (సింగిడి):



ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 19 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.....ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

ఉమ్మడి నల్గొండ బ్యూరో)
నవంబర్ 2 (సింగిడి)

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి అన్నారు.సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ తో కలిసి వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 158 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 102,హౌసింగ్ 12,ఉపాధి కల్పన 7, ఎస్సీ కార్పొరేషన్ 5, గ్రామీణ అభివృద్ధి శాఖ 4,సర్వే ల్యాండ్స్ 4, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ 4, మండల పరిషత్ 3, విద్య 2, వైద్య ఆరోగ్య 2, మున్సిపాలిటీ 2, పంచాయతీ 2, మైన్స్, విద్యుత్, సివిల్ సప్లై, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, ఈ.డి. ఎం , వ్యవసాయ, సంక్షేమ , ఇరిగేషన్ శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కృష్ణా రెడ్డి ,గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగి రెడ్డి,డిప్యూటీ కలెక్టర్ సాత్విక్,జెడ్పీ సీఈఓ శోభా రాణి, డి.పి.ఓ శ్రీనివాస్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో 71 ఫిర్యాదులు

కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 02 (సింగిడి)

ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహించకుండా, ప్రతి ఫిర్యాదును నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆదేశించారు.కామారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి మొత్తం 71 ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలని కోరారు.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజల నుంచి అందిన అర్జీలను సంబంధిత శాఖల వారీగా అధికారులకు పంపిణీ చేస్తూ, ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పరిష్కరించాలని సూచించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రాకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం చేయరాదని ఆదేశించారు. ప్రతి అర్జీపై ప్రత్యేక దృష్టి సారించి, ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సూచించారు.పరిష్కరించిన ఫిర్యాదుల వివరాలను సంబంధిత పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని, అర్జీల పరిష్కారానికి సంబంధించి అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి వినతిని ప్రాధాన్యతగా తీసుకుని బాధ్యతతో విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు.ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందేందుకు ప్రజావాణి మంచి వేదిక అని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విక్టర్, డీఆర్ఓ పాండు, సీఈఓ చందర్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కులాంతర వివాహ ప్రోత్సాహకం అందించిన కలెక్టర్

9 మందికి రూ.2,50,000 చొప్పున బాండ్లను పంపిణీ చేసిన గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి నవంబర్ 02 (సింగిడి)



ఎస్సీ సంక్షేమ శాఖ ద్వారా మంజూరైన కులాంతర వివాహ ప్రోత్సాహక ఫిక్స్డ్ బాండ్లను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అందజేశారు.జిల్లాలోని ఆయా మండలాలకు చెందిన 9 మంది కులాంతర వివాహం చేసుకొని ప్రభుత్వ ప్రోత్సాహక కోసం ఎస్సీ సంక్షేమ శాఖకు దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సీ సంక్షేమ శాఖ నుంచి ఒక్కో జంటకు మంజూరు అయిన రూ. 2,50,000 విలువైన ఫిక్స్డ్ బాండ్ ను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అందజేశారు. కార్యక్రమంలో ఇంచార్జి జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి విజయలక్షి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సేవలో మానవత్వం.. పోలీసుల అసలైన లక్షణాలు

కానిస్టేబుల్ ప్రశాంత్, హోంగార్డు శ్రీనివాస్ లకు ప్రోత్సాహకాలు, ప్రశంసా పత్రాలు అందజేత

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి నవంబర్ 02(సింగిడి):



ప్రజల రక్షణే లక్ష్యంగా విధులు నిర్వహించడంతో పాటు, ఆపదలో ఉన్న వారికి ఆపన్నహస్తం అందించడం కూడా పోలీసుల ప్రధాన బాధ్యత అని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే అన్నారు.ఇటీవల ఎల్లారెడ్డిపేట మండలంలోని మొదటి బైపాస్ రోడ్డుపై ఫిట్స్ వచ్చి అపస్మారక స్థితిలో పడిపోయిన మహిళకు తక్షణ సహాయం అందించి, మానవత్వం చాటుకున్న బ్లూకోట్ కానిస్టేబుల్ ప్రశాంత్, హోంగార్డు శ్రీనివాస్ చారిలకు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ప్రోత్సాహకాలు, ప్రశంసా పత్రాలు అందజేసి ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.పోలీసుల విధులు కేవలం శాంతిభద్రతల పరిరక్షణకే పరిమితం కాకుండా, ఆపదలో ఉన్న ప్రజలకు అండగా నిలిచి, అవసరమైన సమయంలో తక్షణ సహాయం అందించడం కూడా పోలీసుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది మానవత్వం, సేవాభావం, నిబద్ధతతో విధులు నిర్వహించాలని సూచించారు. విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉంటూ, సమయస్ఫూర్తితో స్పందించి ప్రజలకు మెరుగైన సేవలందించే సిబ్బందిని ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తామని తెలిపారు.పోలీస్ శాఖ ప్రతిష్టను పెంపొందించేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.

రైతులు ముందస్తు జాగ్రత్తలు పాటించాలి

మానకొండూర్, నవంబర్02(సింగిడి)



బంగాళాఖాతంలో ఏర్పడిన మురాసు తుఫాను నేపథ్యంలో రైతులు పంట నష్టపోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సూచించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుతం వరి కోతలు, ధాన్యం నూర్పిళ్లు కొనసాగుతున్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. కోసిన వరి పంటను పొలాల్లోనే వదిలేయకుండా సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవకుండా టార్పాలిన్లు, కవర్లను అందుబాటులో ఉంచుకోవాలని, కల్లాల్లో, రహదారుల పక్కన ఆరబెట్టిన ధాన్యాన్ని వర్షం నుంచి కాపాడేందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని పేర్కొన్నారు.ధాన్యం నిల్వ కేంద్రాలు, కొనుగోలు కేంద్రాల వద్ద ముందస్తు రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి గ్రామంలోనూ వాతావరణ పరిస్థితులపై రైతులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని, ఈ దిశగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండి రైతులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.వ్యవసాయ మార్కెట్ కమిటీలు, పీఏసీఎస్ పాలకవర్గాలు సమన్వయంతో పనిచేస్తూ రైతులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కోరారు. సర్పంచులు, ఉప సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సైతం రైతులకు అండగా నిలిచి, ధాన్యం తడవకుండా అవసరమైన రక్షణ చర్యలు చేపట్టడంలో తమ వంతు సహకారం అందించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.

తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ అడ్వైజరీ కమిటీ సభ్యుడిగా కామారెడ్డికి చెందిన జైపాల్ రెడ్డి నియామకం

కామారెడ్డి: ప్రతినిధి నవంబర్ 02 సింగిడి



తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్, స్థానిక ఆర్మీ గ్రూప్ సీఈఓ, ప్రముఖ విద్యావేత్త, కామారెడ్డి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్, కామారెడ్డి ఒలింపిక్ డే రన్ చైర్మన్ జైపాల్ రెడ్డిని తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ అడ్వైజరీ కమిటీ మెంబర్‌గా నియమించింది.. క్రీడారంగంలో ఆయన అందిస్తున్న సేవలను గుర్తిస్తూ ఒలింపిక్ అసోసియేషన్ ఈ బాధ్యతలను అప్పగించింది. ఈ నియామకాన్ని తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ పి. మల్లారెడ్డి గారు అధికారికంగా నిర్ధారించారు. కామారెడ్డి జిల్లా నుండి జైపాల్ రెడ్డి ఎంపిక కావడంపై స్థానికంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. విద్యావంతుడైన జైపాల్ రెడ్డి గారు నిరంతరం విద్యార్థులను, యువతను అథ్లెటిక్స్ వైపు, క్రీడల వైపు ప్రోత్సహిస్తూ, అందరినీ చైతన్యపరుస్తూ ముందుకు తీసుకెళ్తున్నందుకే తనకు ఈ గొప్ప అవకాశం దక్కిందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.జైపాల్ రెడ్డి నియామకం పట్ల కామారెడ్డి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సభ్యులు, వివిధ క్రీడ సంఘాలు, వివిధ కళాశాలల అధ్యాపక బృందం, విద్యార్థులు, స్థానిక అథ్లెట్లు, క్రీడాకారులు మరియు క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు ఘనంగా అభినందనలు తెలియజేశారు. జైపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ తనకు ఇంతటి బాధ్యత ను అప్పగించినందుకు స్టేట్ ఒలింపిక్ కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో కామారెడ్డి జిల్లా క్రీడాకారులకు రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో సముచిత స్థానం దక్కేలా, అన్ని రకాల క్రీడల్లో మన జిల్లా క్రీడాకారులు ప్రాతినిధ్యం వహించేలా కృషి చేస్తానని తెలిపారు. తద్వారా తెలంగాణ రాష్ట్రానికి క్రీడా రంగంలో మంచి పేరు తీసుకువస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.

Editorial

ఎడిటోరియల్

న్యాయం అందని చోట.. ప్రజాస్వామ్యానికి అర్థమేమిటి?

రాజ్యాంగం ఉంది.. చట్టాలున్నాయి.. న్యాయస్థానాలున్నాయి.. ప్రజాస్వామ్య వ్యవస్థలున్నాయి! అయినా సామాన్యుడికి సకాలంలో న్యాయం అందుతోందా? అధికారాన్ని ప్రశ్నించే వ్యక్తికి రక్షణ ఉందా? అవినీతికి పాల్పడినవాడు శిక్షకు గురవుతున్నాడా? చట్టం ముందు పేద, ధనిక, పాలకుడు, ప్రతిపక్షం నిజంగానే సమానమా?
ఈ ప్రశ్నలకు సమాధానాలు వెతికితే భారత న్యాయపాలన వ్యవస్థ ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం స్పష్టమవుతోంది. ప్రపంచ న్యాయ ప్రాజెక్టు అక్టోబరు 21న విడుదల చేసిన ప్రపంచ న్యాయపాలన సూచీ--2026లో 143 దేశాలు, న్యాయ పరిధుల్లో భారత్ 88వ స్థానంలో నిలిచింది. మొత్తం స్కోరు 0.48. 2025లో 86వ స్థానంలో, 0.49 స్కోరుతో ఉన్న భారత్ ఈసారి రెండు స్థానాలు దిగజారింది. 2024లో 79వ స్థానంలో ఉన్న దేశం రెండేళ్లలో తొమ్మిది స్థానాలు వెనక్కి వెళ్లడం ఆందోళనకరం. ర్యాంకు ఒక్కటే దేశ న్యాయవ్యవస్థకు అంతిమ తీర్పు కాకపోయినా, స్కోరు తగ్గడం, కీలక అంశాల్లో వెనుకబడటం హెచ్చరికగానే భావించాలి.

అధికారానికి హద్దులున్నాయా?
ప్రభుత్వ అధికారాలపై నియంత్రణల్లో భారత్ 64వ స్థానంలో నిలిచింది. ప్రజాస్వామ్యంలో మెజారిటీ సాధించడం అధికార దుర్వినియోగానికి అనుమతి పత్రం కాదు. ప్రభుత్వాలు రాజ్యాంగానికి లోబడి పనిచే యాలి. శాసన, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థలు స్వతంత్రంగా వ్యవహరించాలి. ప్రభుత్వ నిర్ణయాలను ప్రశ్నించే మీడియా, ప్రతిప క్షాలు, పౌర సమాజాన్ని శత్రువులుగా చూడటం ప్రజాస్వామ్య స్ఫూర్తికే విరుద్ధం. ఎన్నికల్లో గెలవడం ప్రజాస్వామ్యానికి ఆరంభం మాత్రమే; ప్రజలకు జవాబుదారీగా ఉండటమే అసలైన పరీక్ష. బహిరంగ పాలనలో భారత్ 45వ స్థానంలో ఉండటం సాపేక్షంగా మెరుగైన అంశం. అయితే సమాచారం అందుబాటులో ఉండటమే పారదర్శకత కాదు. ప్రజలు ప్రశ్నించగలగాలి, ప్రభుత్వాలు సమాధా నం చెప్పాలి, తప్పులను సరిదిద్దుకోవాలి. సమాచార హక్కును బలోపేతం చేయడంతోపాటు అవినీతిని బయటపెట్టేవారికి రక్షణ కల్పించాలి.

హక్కులు రాజ్యాంగంలోనేనా.. ప్రజల జీవితాల్లోనూ ఉన్నాయా?
ప్రాథమిక హక్కుల్లో భారత్ 103వ స్థానంలో నిలవడం తీవ్రంగా పరిగణించాల్సిన విషయం. భావప్రకటనా స్వేచ్ఛ, వ్యక్తిగత స్వేచ్ఛ, సమానత్వం, గౌరవంగా జీవించే హక్కు ప్రజలకు ఆచరణలో అందాలి. మహిళలు, పిల్లలు, మైనారిటీలు, అణగారిన వర్గాలు, వలస కార్మికుల హక్కులకు రక్షణ ఉండాలి. హక్కుల ఉల్లంఘన



జరిగినప్పుడు బాధితుడు న్యాయం కోసం పోలీస్ స్టేషన్ నుంచి కోర్టు వరకు ఆర్థికంగా, మానసికంగా కుంగిపోవాల్సి వస్తే రాజ్యాంగ హామీల ప్రయోజనమేమిటి?
శాంతిభద్రతల్లో భారత్ 115వ స్థానంలో ఉంది. పోలీసులపై రాజకీయ ఒత్తిళ్లు, ఫిర్యాదుల స్వీకరణలో నిర్లక్ష్యం, దర్యాప్తులో పక్షపాతం, కస్టడీ హింస వంటి ఆరోపణలు వ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీస్తాయి. పోలీసు సంస్కరణలు, శాస్త్రీయ దర్యాప్తు, స్వతంత్ర పర్యవేక్షణ, బాధితులకు రక్షణ అత్యవసరం. నేరస్థులకు శిక్ష పడటం ఎంత ముఖ్యమో, నిర్దోషులు శిక్షించబడకుండా చూడటం కూడా అంతే ముఖ్యం.

కోర్టుల్లో కేసుల కొండలు.. న్యాయం ఎప్పటికి?
పౌర న్యాయంలో భారత్ 116వ స్థానం, క్రిమినల్ న్యాయంలో 90వ స్థానం సాధించింది. 2026 జూలై 30 నాటికి జిల్లా, దిగువ స్థాయి కోర్టుల్లో దాదాపు 4.99 కోట్ల కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు పార్లమెంటరీ గణాంకాలు వెల్లడించాయి. తెలంగాణలోనే సుమారు 10.02 లక్షల కేసులు పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నాయి. న్యాయమూర్తుల ఖాళీలు, సిబ్బంది కొరత, దర్యాప్తులో జాప్యం, పదేపదే వాయిదాలు వంటి సమస్యలు న్యాయప్రక్రియను భారంగా మారుస్తున్నాయి. భూమి కోసం పోరాడే రైతు, వేతనం కోసం ఎదురుచూసే కార్మికుడు, హింసకు గురైన మహిళ, బెయిల్ కోసం నిరీక్షించే విచారణ ఖైదీకి న్యాయం ఆలస్యమైతే అది మరో శిక్షే. న్యాయమూర్తుల ఖాళీలను భర్తీ చేయాలి. కోర్టులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి. ఉచిత న్యాయసహాయాన్ని విస్తరించాలి. చిన్న వివాదాలకు మధ్యవర్తిత్వం, లోక్ అదాలత్‌లను ప్రోత్సహించాలి. సాంకేతికతను ఉపయోగించాలి. అయితే వేగం పేరుతో న్యాయ నాణ్యతను, వ్యక్తుల హక్కులను బలిచేయకూడదు.

అవినీతికి అడ్డుకట్ట ఎక్కడ?
అవినీతి లేకపోవడంలో భారత్ 96వ స్థానంలో, నియంత్రణల అమలులో 77వ స్థానంలో ఉంది. చిన్న పని కోసం లంచం ఇవ్వాల్సి రావడం నుంచి ప్రభుత్వ నిర్ణయాల్లో పారదర్శకతపై అనుమానాలు తలెత్తడం వరకు అవినీతి ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తుంది. అవినీతి నిరోధక సంస్థలు రాజకీయ ఒత్తిళ్లకు అతీతంగా పనిచేయాలి. అధికారపక్షం, ప్రతిపక్షం అనే తేడా లేకుండా ఒకే ప్రమాణంతో విచారణ జరగాలి. ఆరోపణ ఎదుర్కొన్నంత మాత్రాన ఎవరూ దోషులు కారు; పలుకుబడి ఉన్నంత మాత్రాన ఎవరూ చట్టానికి అతీతులూ కారు. క్రిమినల్ న్యాయంలో సంస్కరణలు, విచారణ ఖైదీల హక్కుల రక్షణ, న్యాయసహాయం, జైళ్లలో రద్దీ తగ్గింపు కూడా అత్యవసరం. న్యాయం అంటే నేరస్థులను శిక్షించడం మాత్రమే కాదు; నిర్దోషులకు అన్యాయం జరగకుండా చూడటం కూడా.

ర్యాంకు కాదు.. ప్రజలకు అందే న్యాయమే కొలమానం!
రెండు లక్షల పదిహేను వేలకు పైగా కుటుంబ సర్వేలు, 3,400కుపైగా న్యాయ నిపుణులు, న్యాయవాదుల సర్వేల ఆధారంగా ఈ సూచీ రూపొందించారు. ఎనిమిది ప్రధాన అంశాలు, 44 ఉపసూచికల ద్వారా 143 దేశాలు, న్యాయ పరిధులను అంచనా వేశారు. డెన్మార్క్ అగ్రస్థానంలో నిలిచింది. ఈ సూచీ ప్రతి న్యాయస్థాన పనితీరుకు అంతిమ తీర్పు కాకపోయినా, వ్యవస్థాగత బలహీనతలను గుర్తించడానికి ఉపయోగపడుతుంది.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయపాలన మెరుగుదలకు కొలవగల లక్ష్యాలు నిర్దేశించాలి. న్యాయవ్యవస్థ స్వతంత్రతను కాపాడాలి. పోలీసు సంస్కరణలు చేపట్టాలి. కేసుల జాప్యాన్ని తగ్గించాలి. హక్కుల ఉల్లంఘనలపై వేగంగా స్పందించాలి. అవినీతి నిరోధక వ్యవస్థలను బలోపేతం చేసి, వాటి పనితీరుపై ప్రజలకు జవాబుదారీగా ఉండాలి.

ప్రజాస్వామ్య బలం అధికారంలో కాదు.. అధికారాన్ని చట్టం
నియంత్రించగలగడంలో ఉంది. రాజ్యాంగ గొప్పతనం దాని పుటల్లో కాదు.. సామాన్యుడి జీవితంలో అది కల్పించే రక్షణలో ఉంది. న్యాయం కొనగలిగినవారికే అందితే అది న్యాయం కాదు; న్యాయం కోసం జీవితాన్ని కోల్పోవాల్సి వస్తే అది పాలనా వైఫల్యం. ప్రపంచ సూచీలో 88వ స్థానం అంతిమ అపజయం కాకపోవచ్చు.. కానీ ఆత్మసంతృప్తికి మాత్రం ఎంతమాత్రం కారణం కాకూడదు. ర్యాంకు మెరుగుపడటం కంటే న్యాయం మెరుగుపడాలి. చట్టాలు ఉండటం కంటే సమానంగా అమలవాలి. అప్పుడే ప్రజాస్వామ్యం బలపడుతుంది.. రాజ్యాంగం ప్రజల జీవితాల్లో సజీవమవుతుంది.

(కాలగిరి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్, సెల్: 9010128884)



అమూల్య భారత రత్నం అమర్త్య సేన్

భారత దేశం గర్వించదగిన శాస్త్ర వేత్తలలో ప్రముఖులు అమర్త్యసేన్.ఆయన భారతీయ తత్వ శాస్త్రవేత్త, ఆర్థిక శాస్త్రంలో నోబెల్ బహుమతి స్వీకరించిన తొలి భారతదేశపు ఆర్థిక శాస్త్రవేత్త. 1998లో కరువు, మానవ అభివృద్ధి సిద్ధాంతము, సంక్షేమ ఆర్థిక శాస్త్రము, పేదరికమునకు కారణములు, పొలిటికల్ లిబరలిజం లలో చేసిన విశేష కృషికి 1999 లో నోబెల్ బహుమతి లభించింది. 1933 నవంబర్ 3న బెంగాల్‌లోని శాంతినికేతన్ లో జన్మించిన అమర్త్య సేన్ 1941లో ఉన్నత పాఠశాల విద్య ఢాకాలో పూర్తి చేసుకొన్నారు. 1947లో దేశ విభజన తర్వాత భారత దేశానికి తిరిగివచ్చి విశ్వభారతి, ప్రెసిడెన్సీ కళాశాలలలో అభ్యసించారు. కేంబ్రిడ్జిలోని ట్రినిటి కళాశాలలో 1956 గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్నారు. 1959లో పి.హెచ్.డి పట్టా పుచ్చుకున్నారు.

సేన్ మాతామహుడు క్షితిమోహన్ సేన్ మధ్య యుగ చరిత్రలో పండితుడు. ఆయన రవీంద్రనాథ్ టాగూర్ కు సన్నిహితుడు. సేన్ తల్లి అమితా సేన్, తండ్రి అశుతోష్ సేన్. తండ్రి ఢాకా విశ్వ విద్యాలయంలో రసాయన శాస్త్రము బోధించేవారు.

1971 లో ఆయన లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో ఎకనామిక్స్ ప్రొఫెసర్‌గా చేరారు. అక్కడ 1977 వరకు బోధించాడు. 1977 నుండి 1988 వరకు, ఆక్స్ఫర్డ్ విశ్వ విద్యాలయంలో బోధించారు. అక్కడ మొదట ఎకనామిక్స్ ప్రొఫెసర్, నఫిల్డ్ కాలేజీ ఫెలో , తరువాత పొలిటికల్ ఎకానమీ ప్రొఫెసర్, ఫెలో ఆల్ సోల్స్ కళాశాల, ఆక్స్ఫర్డ్ 1980 నుండి 1987 లో, సేన్ థామస్ డబ్ల్యూ. లామోంట్ యూనివర్శిటీ ఎకనామిక్స్ ప్రొఫెసర్‌గా హార్వర్డ్‌లో చేరారు. 1998 లో కేంబ్రిడ్జిని మాస్టర్ ఆఫ్ ట్రినిటీ కాలేజీగా నియమించ బడ్డారు. ఆక్స్ఫర్డ్ కళాశాల యొక్క మొదటి ఆసియా వాసిగా అధిపతి అయ్యారు . జనవరి 2004 లో, సేన్ హార్వర్డ్‌కు తిరిగి వచ్చారు.

సంక్షేమ ఆర్థిక శాస్త్రం, సామాజిక ఎంపిక సిద్ధాంతం , ఆర్థిక మరియు సామాజిక న్యాయం, కరువు యొక్క ఆర్థిక సిద్ధాంతాలు , నిర్ణయ సిద్ధాంతం, అభివృద్ధి ఆర్థిక శాస్త్రం, ప్రజారోగ్యం మరియు దేశాల శ్రేయస్సు యొక్క చర్యలకు సేన్ కృషి చేశారు. సంక్షేమం వైపు, పేదరికం, నిరుద్యోగం వైపు అమర్త్య సేన్ కృషి అమోఘమైనది. సంక్షేమ అర్థశాస్త్రం వైపు దృష్టి సారించి ప్రజలకు కనీస అవసరాలు ఎలాగో ప్రజాస్వామిక హక్కులు కూడా అంతే ముఖ్యమని ఉద్ఘాటించాడు. ప్రపంచంలోని అన్ని దేశాలు తమతమ రక్షణ బడ్జెట్ ను తగ్గించాలని హితవు పలికారు. పేదరిక స్థాయిని నిర్ధారించడానికి అమర్త్య సేన్ సోషల్ ఛాయిస్ అనే నూతన సూత్రీకరణను ప్రవేశపెట్టారు. పేదరికానికి, కరువుకు ప్రధాన కారణం ఆహార ధాన్యాల కొరత కాదని, ఉపాధి లేక పోవడంతో ప్రజల వద్ద కొనుగోలు శక్తి లేక పోవడమే ప్రధాన కారణమని తమ అధ్యయనాల ద్వారా నిరూపించారు. ప్రాథమిక విద్య, ఆరోగ్యం ఏ దేశ అభివృద్ధిలో నైనా కీలక పాత్ర వహిస్తాయని ఉద్ఘాటించారు. నీతిశాస్త్రం, తత్వశాస్త్రాల వెలుగులో అభివృద్ధి అర్థశాస్త్రానికి కొత్త రూపం చేర్చారు.1943లో బెంగాల్ లో కరువు



సంభవించి నప్పుడు అప్పటి బ్రిటీష్ ప్రభుత్వం నియమించిన ఎంక్వైరీ కమిషన్... సకాలంలో వర్షాలు లేక పోవడం, బర్మా నుండి ధాన్యం దిగుబటి కాకపోవడం వంటి కారణాలను చూపించగా, అమర్త్యసేన్ దానికి పూర్తిగా విరుద్ధమైన కారణాలను అర్థశాస్త్ర పరంగా విశ్లేషించారు. కరువు అనేది ఆహారం లేకపోవడం వల్లనే కాదు, ఆహారాన్ని పంపిణీ చేసే యంత్రాంగాల్లో నిర్మించిన అసమానతల నుండి అని వాదించారు. ఆహార ధరలను పెంచిన పట్టణ ఆర్థిక వృద్ధి కారణంగా బెంగాల్ కరువు ఏర్పడిందని, తద్వారా వేతనాలు అందనపుడు లక్షలాది మంది గ్రామీణ కార్మికులు ఆకలితో చనిపోతారని సేన్ వాదించారు.
సంక్షేమ అర్థశాస్త్రానికి కొత్త రూపం ఇచ్చారు. కరువు కారణాలపై ఆయన చేసిన ముఖ్యమైన పనితో పాటు, ఐక్యరాజ్య సమితి అభివృద్ధి కార్యక్రమం ప్రచురించిన " మానవ అభివృద్ధి నివేదిక " ను రూపొందించడంలో అభివృద్ధి ఆర్థిక శాస్త్రంలో సేన్ చేసిన కృషి గణనీయమైన ప్రభావాన్ని చూపింది. పౌరులు ఓటు వేసే సామర్థ్యాన్ని కలిగి ఉండాలంటే, వారు మొదట "విధులు" కలిగి ఉండాలని, ఈ "విధులు" విద్య లభ్యత వంటి చాలా విస్తృతమైనవని, ఎన్నికలకు రవాణా వంటి ప్రత్యేకమైనవి ఉండాలని, అలాంటి అడ్డంకులు తొలగించ బడినప్పుడు మాత్రమే పౌరుడు స్వేచ్ఛా వాతావరణంలో మనగలరని వివరించారు. జిడిపి లేదా తలసరి ఆదాయం వంటి కొలమానాలపై దృష్టి పెట్టడం కంటే, వ్యక్తులు అనుభవించే నిజమైన స్వేచ్ఛను అభివృద్ధి చేసే ప్రయత్నంగా అభివృద్ధిని చూడాలని సేన్ వాదించారు. రాజకీయ స్వేచ్ఛలు, ఆర్థిక సౌకర్యాలు, సామాజిక అవకాశాలు, పారదర్శకత హామీలు మరియు రక్షణ భద్రత అనే ఐదు నిర్దిష్ట రకాల స్వేచ్ఛలను సేన్ వివరించారు. రాజకీయ స్వేచ్ఛలు ప్రభుత్వంలో స్వరం కలిగి ఉండటానికి, అధికారులను పరిశీలించగల సామర్థ్యాన్ని సూచిస్తాయి. ఆర్థిక సౌకర్యాలు మార్కెట్‌లోని వనరులు మరియు మార్కెట్ విధానం రెండింటికీ సంబంధించినవి. దేశంలో ఆదాయం మరియు సంపదపై ఏదైనా దృష్టి పెడితే ప్రజలకు ఆర్థిక సౌకర్యాలు పెరుగుతాయి. సామాజిక అవకాశాలు ప్రజలకు ఆరోగ్య సంరక్షణ లేదా విద్య వంటి ప్రయోజనాలను అందించే సంస్థలతో వ్యవహరిస్తాయి, వ్యక్తులు మంచి జీవితాలను గడపడానికి వీలు కల్పిస్తాయి. పారదర్శకత హామీలు వ్యక్తులు కొంతవరకు నమ్మకంతో మరియు పరస్పర పరిజ్ఞానం గురించి సంభాషించడానికి అనుమతిస్తాయి. రక్షణ భద్రత అనేది సామాజిక భద్రత వలల వ్యవస్థ, ఇది పేదరికంతో బాధపడుతున్న సమూహాన్ని భయంకరమైన దు:ఖానికి గురిచేస్తుంది. అని నిర్దిష్ట స్వేచ్ఛలను సేన్ వివరించారు. పేదవారికి ఆర్థిక పరిస్థితులను మెరుగు పర్చడానికి ఉపయోగ కరమైన సమాచారాన్ని అందించే పేదరికాన్ని కొలిచే పద్ధతులను సేన్ రూపొందించారు.

ప్రేమ పునాదిగా పంచబడే న్యాయం ఒడంబడిక ద్వారా పంచబడే న్యాయం కంటే విలువైనదని, అశోకుడు బుద్ధిస్టు సూత్రాలపై ఏర్పరచిన రాజ్యంలో 'ప్రజాసంక్షేమం బలంగా అంతర్లీనమై ఉంటుందని,
అక్బర్ సెక్యులర్ న్యాయ పునాదులు వేసిన చక్రవర్తి అని, సర్వమత సమానత్వ సూత్రీకరణను రూపొందించిన తాత్వికుడని, ఇటలీలో 1600 సంవత్సరంలో బ్రూనోను మత విశ్వాసాలను ధిక్కరిస్తూ హేతుబద్ధ ఆలోచనలను ప్రకటించి నందుకు సజీవంగా కాల్చి చంపుతున్న కాలంలోనే... అక్బరు అద్భుత లౌకిక జాతీయ వాదానికి పునాదులు వేసాడని, భగవద్గీత లోని కృష్ణుని యుద్ధ నీతి పాజిటివ్ న్యాయ సిద్ధాంతం కాగా. గాంధీ అహింసలోనే హింసావాదం దాగి ఉందని అమర్త్య సేన్ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.
1998లో అత్యున్నతమైన నోబెల్ బహుమతి స్వీకరించారు. 1999లో భారత ప్రభుత్వపు భారత రత్న అవార్డుకు ఎంపికైనారు. 2000లో లియోంటీఫ్ ప్రైజ్, 2000లో అమెరికా దేశపు ఐసెన్ హోవర్ మెడల్ పొందారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...
9440595494**

సామాజిక సానుకూల మార్పులకు
దోహదపడుతున్న జీవావరణ నిల్వలు
'అంతర్జాతీయ జీవావరణ నిల్వల దినం" సందర్భంగా..

జీవుల ఉనికి ఉన్న భూమి ఉపరితలం, పైన ఉన్న గాలి, భూమి లోపలి భాగాలు కలిగిన భూభాగ ప్రాంతాన్ని "జీవావరణం లేదా బయోస్ఫియర్" అని పిలుస్తాం. నేలపై ఉన్న మట్టి, జలం, గాలి కలిసిన పొర కలిగిన ప్రదేశంలో జీవులు మనుగడ సాగిస్తాయి. సూక్ష్మ జీవుల నుంచి అతి పెద్ద జంతువులు, వృక్షాల వరకు అనేక రకాల జీవరాసులు కలిగిన ప్రదేశమే జీవావరణంగా పేర్కొనబడుతుంది. అతి ముఖ్యమైన వనరులకు జీవావరణం ఆలవాలంగా నిలుస్తున్నది.
జీవావరణం ద్వారా ఆహారం, ఔషధాలు, నిర్మాణ వస్తువులు, ఇంధనాలు లభిస్తాయి. ఒక్క ఉప్పు తప్ప మిగిలిన అన్ని రకాల ఆహార పదార్థాలు జీవావరణం నుంచే లభిస్తాయి. పర్యావరణంలో జీవావరణం (బయోస్ఫియర్)తో పాటు జలావరణం (హైడ్రోస్ఫియర్), శిలావరణం(లిథోస్ఫియర్), వాతావరణం(అట్మాస్ఫియర్) అనబడే నాలుగు విభాగాలు ఉంటాయి.



అంతర్జాతీయ జీవావరణ నిల్వల దినం-2026 ఇతివృత్తం:
యునెస్కో చొరవతో 2022లో తీసుకున్న నిర్ణయం ప్రకారం ప్రతి ఏట 03 నవంబర్ రోజున ప్రపంచవ్యాప్తంగా "అంతర్జాతీయ జీవావరణ నిల్వల దినం (ఇంటర్నేషనల్ డే ఫర్ బయోస్ఫియర్ రిజర్వ్)" పాటించుట ఆనవాయితీగా మారింది. 2026 ఇతివృత్తంగా "జీవావరణ నిల్వలతో సామాజిక మార్పులు : స్థానిక ఆర్థిక వ్యవస్థలను అనుసంధానం చేయడం, జీవనోపాధులు, వాతావరణ సానుకూలతలు" అను అంశాన్ని తీసుకొని కోల్పోయిన జీవ వైవిధ్యాన్ని పునఃప్రతిష్టాపన చేయడానికి పథక రచన, అమలుకు పూనుకోవడం తక్షణ అవసరంగా భావించాలి. జీవ వైవిధ్యానికి నెలవులుగా "జీవావరణ నిల్వలు లేదా బయోస్ఫియర్ రిజర్వ్(బిఆర్)" సేవలు అందిస్తున్నాయి. పలు రకాల జంతువులు, వృక్షాలకు చిరునామాలుగా జీవావరణ నిల్వలు పని చేస్తున్నాయి. మానవాళికి ఆర్థిక, సామాజిక సుస్థిరాభివృద్ధితో పాటు అరుదైన జీవరాశులను, అంతరించే దశలో ఉన్న జీవులను కాపాడడానికి జీవావరణ నిల్వలు ఉపకరిస్తు న్నాయి. బయోస్ఫియర్ రిజర్వ్ ద్వారా అన్ని రకాల జీవజాతుల పరిరక్షణ, భూభాగాలను కాపాడడం, మానవుల కదలికలు, జీవవ్యవస్థలు, పర్యవేక్షణ, శిక్షణలు, విద్య లాంటి ప్రయోజనాలు ఉన్నాయి.

భారత్‌లో జీవావరణ నిల్వలు:
ప్రపంచవ్యాప్తంగా 136 దేశాల్లో 759 జీవావరణ నిల్వలతో 74.42 లక్షల చదరపు కిమీ విస్తీర్ణంలో విస్తరించగా ఆయా ప్రాంతాల్లో 275 మిలియన్ల ప్రజలు నివసిస్తున్నారు. ఇండియాలో 60,000 చదరపు కిమీ విస్తీర్ణంలో 18 బయోస్ఫియర్ రిజర్వ్ ఉన్నాయి. ఈ 18 జీవావరణ నిల్వల్లో 13 మాత్రమే "మ్యాన్ అండ్ బయోస్ఫియర్ ప్రోగ్రామ్(ఎంఏబి)" అంతర్జాతీయ గుర్తింపును పొందాయి. వీటిలో ముఖ్యమైనవి నిలగిరి ప్రాంత రిజర్వ్, గల్ఫ్ ఆఫ్ మున్నార్, సుందర్‌బన్, నందా దేవి, నొక్రెక్, పచ్‌మర్హి, సిమిలిపాల్, అతనక్మార్, గ్రేట్ నికోబార్, అగస్త్యమాల, కంచన్ జోంగా, పన్నా అనబడేవి ఉన్నాయి. జీవావరణ నిల్వలతో జీవ వైవిధ్యం/జీవ వ్యవస్థలు కాపాడబడడం, సాంస్కృతిక వారసత్వం కాపాడడం, సమాజ సుస్థిరాభివృద్ధికి ఊతం ఇవ్వడం, స్థానిక ప్రజల జీవనశైలిని మెరుగుపరుచుకోవడం, అంతర్జాతీయ యంత్రాగం ఏర్పాటు చేయడం, శాస్త్రీయ పరిశోధనలు చేయడం, వాతావరణ సానుకూల మార్పులు, పర్యవేక్షణ, విద్య, శిక్షణ లాంటి ప్రయోజనాలు ఉన్నాయి.జీవావరణ నిల్వల్లో కోర్ ఏరియా, బఫర్ జోన్, ట్రాన్సిషన్ ఏరియా అను మూడు భాగాలు ఉన్నాయి.

భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని జీవ వైవిధ్యంతో పాటు సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడంలో బిఆర్‌ల ప్రాధాన్యాన్ని గుర్తించి "కున్మింగ్ – మాంట్రియేల్ గ్లోబల్ బిఆర్ ఫ్రేమ్‌వర్క్" నిర్దేశిత లక్ష్యాల సాధనలో ప్రభుత్వాలు, పౌర సమాజం, ఎన్‌జిఓలు ముందడుగు వేయాలి. బిఆర్ ప్రాంత ప్రజల భూమి హక్కులను కాపాడడం, మరి కొన్ని ప్రాంతాలను బిఆర్‌లుగా ప్రకటించి కాపాడడం, ఈ ప్రాంతాల్లో అక్రమాలకు పాల్పడే వ్యక్తులను కట్టడి చేయడం నిరంతరం జరగాలి. జీవకోటిలో ఓ చిన్న భాగం మానవాళి అని, అన్ని జీవజాతులు ఉంటేనే మానవుడి మనుగడని గమనించి రేపటి ఆరోగ్యకర భవిత కోసం నేటి నుంచే జాగ్రత్త పడదాం, మనల్ని మనమే రక్షించుకుందాం.

**డాక్టర్ : బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037**

అక్రమంగా నిల్వ ఉంచిన 6 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత

పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 2 (సింగిడి):



పెద్దపల్లి పట్టణంలో అక్రమంగా నిల్వ ఉంచిన 6 క్వింటాళ్ల ప్రజా పంపిణీ వ్యవస్థ సన్నబియ్యాన్ని పౌరసరఫరాల శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. జిల్లా పౌరసరఫరాల అధికారి కె. శ్రీనాథ్ తెలిపిన వివరాల ప్రకారం... సోమవారం పౌరసర ఫరాల శాఖ అధికారులు పెద్దపల్లి పట్టణంలోని సాగర్ రోడ్‌లో ఉన్న ఇంటి నంబర్ 3-3-136/ఏ/1లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో బజ్జూరి శంకర్ అనే వ్యక్తి పీడీఎస్ సన్నబియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి, ప్యాకేజీ బ్యాగుల్లో నింపి అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఘటనా స్థలంలో 23 బ్యాగుల్లో నిల్వ ఉంచిన 6 క్వింటాళ్ల సన్నబియ్యాన్ని స్వాధీనం చేసుకుని, తదుపరి భద్రత నిమిత్తం స్థానిక ఎంఎల్ఎస్ పాయింట్‌కు తరలించారు. అక్రమ బియ్యం వ్యాపారానికి పాల్పడుతున్న బజ్జూరి శంకర్‌పై 6-ఏ కేసుతో పాటు క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు శ్రీనాథ్ వెల్లడించారు.ఈ తనిఖీల్లో డిప్యూటీ తహసీల్దార్ (పౌరసరఫరాలు) పోచయ్య, సివిల్ సప్లైస్ ఇన్‌స్పెక్టర్ రాజిరెడ్డి, ఈటీఎఫ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను గుర్తించిన పోలీసులు

కరీంనగర్, నవంబర్2(సింగిడి)



పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను కరీంనగర్ రూరల్ పోలీసులు సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించి యజమానికి అందజేశారు. ఖమ్మంకు చెందిన బాంద్ర మనోహర్ ఇటీవల బొమ్మకల్‌లో తన పోకో ఫోన్ పోగొట్టుకోగా, పోలీసులకు ఫిర్యాదు చేశాడు.సీఈఐఆర్ సాంకేతికత సాయంతో ఫోన్‌ను గుర్తించిన పోలీసులు మంథనిలో స్వాధీనం చేసుకున్నారు. అనంతరం రూరల్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి ఫోన్‌ను మనోహర్‌కు అందజేశారు. ఫోన్ గుర్తించడంలో కృషి చేసిన సాంకేతిక బృందం కానిస్టేబుళ్లు చిట్యాల రాంసాయి, బానోత్ రేనాను సీఐ అభినందించారు.

ప్రజావాణిలో బీజేపీ నేతల ధర్నా

పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 02 (సింగిడి):



తప్పుడు పత్రాలతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన జూలపల్లి మండలం వడకాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు గుడిపాటి (ఊకంటి) వీణావాణిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు అమరగాని ప్రదీప్ ఆధ్వర్యంలో నాయకులు ధర్నా నిర్వహించారు. అనంతరం ప్రజావాణిలో ఎంపీడీఓకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రదీప్ మాట్లాడుతూ.. గతంలో విద్యాశాఖ అధికారులను మోసం చేసిన వ్యవహారంపై ఎంఈఓ జరిపిన విచారణలో వీణావాణి అక్రమాలకు పాల్పడినట్లు తేలినప్పటికీ, అధికారులు చర్యలు తీసుకోవడంలో జాప్యం చేస్తున్నారని మండిపడ్డారు. ఫోర్జరీ సంతకాలు, నకిలీ పత్రాలతో ప్రభుత్వ ధనాన్ని దోచుకున్న ఆమెపై చీటింగ్, ఫోర్జరీ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. వారం రోజుల్లో చర్యలు తీసుకోకపోతే ఆందోళనను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గొల్లపల్లి రాందెడ్డి, పెద్దోళ్ల ఐలయ్య, కొమ్మ ఐలయ్య, దొడ్ల రాజయ్య, తీగల అశోక్, మల్లెత్తుల అంజి యాదవ్, మేరుగు కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

అంతర్గాం పోలీస్ స్టేషన్‌లో ఏసీపీ వార్షిక తనిఖీ

అంతర్గాం, నవంబర్ 02 (సింగిడి):



అంతర్గాం పోలీస్ స్టేషన్‌ను గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ సోమవారం వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న ఆయనకు స్థానిక పోలీస్ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం స్టేషన్‌లోని వివిధ విభాగాలను పరిశీలించి, పోలీస్ స్టేషన్ నిర్వహణకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా స్టేషన్‌లో అందుబాటులో ఉన్న రికార్డులు, కేసుల వివరాలు, సిబ్బంది విధుల నిర్వహణ తదితర అంశాలపై సమీక్షించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల సమస్యలను బాధ్యతాయుతంగా స్వీకరించి, వాటికి చట్టపరిధిలో సత్వర పరిష్కారం చూపాలని సూచించారు. ప్రజలకు పోలీస్ శాఖపై నమ్మకం పెరిగేలా ప్రతి ఒక్కరూ అంకితభావంతో విధులు నిర్వహించాలని పేర్కొన్నారు.శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అంశాలపై నిరంతరం నిఘా ఉంచాలని పోలీస్ సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.ఈ వార్షిక తనిఖీలో రామగుండం సీఐ కృష్ణకుమార్, అంతర్గాం ఎస్ఐ ఉదయ్ కిరణ్‌తో పాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల వలయంలో పశు వైద్యశాఖ!

శిథిలావస్థలో 15 పశువైద్యశాలలు.. ఖాళీ పోస్టులతో కుంటుపడుతున్న వైద్య సేవలు-పశువులకు అనారోగ్యం వస్తే రైతులకు తప్పని ఎదురుచూపులు.. ఆసుపత్రులున్నా అందని వైద్యం!

వనపర్తి ప్రతినిధి, నవంబర్ 2 (సింగిడి)



రైతుకు వ్యవసాయం ఎంత ముఖ్యమో.. పశుసంపద కూడా అంతే ముఖ్యం. వ్యవసాయంతో పాటు పాడి పశువుల పెంపకాన్ని జీవనాధారంగా చేసుకుని ఎన్నో కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. పాలు, పాల ఉత్పత్తుల ద్వారా ఆదాయం పొందుతూ కుటుంబాలను పోషించుకుంటున్న రైతులకు పశువులే ఆర్థిక భరోసా. అలాంటి పశు సంపదకు అనారోగ్యం వస్తే సకాలంలో వైద్యం అందించాల్సిన పశువైద్యశాఖే సమస్యల వలయంలో చిక్కుకోవడం ఆందోళన కలిగిస్తోంది.వనపర్తి జిల్లాలో 15 పశువైద్యశాలలు శిథిలావస్థకు చేరుకున్నాయన్న సమాచారం శాఖలో మౌలిక సదుపాయాల పరిస్థితిని ప్రశ్నిస్తోంది. పశువులకు వైద్యం అందించాల్సిన ఆసుపత్రుల భవనాలే మరమ్మతులకు నోచుకోకపోతే అక్కడ పనిచేసే సిబ్బంది పరిస్థితి ఏమిటి? వైద్యం కోసం ఆసుపత్రులకు వచ్చే రైతులకు ఎలాంటి సౌకర్యాలు అందుతున్నాయి? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

పశువుల ప్రాణాలకు భరోసా ఏది?

పశువులకు వ్యాధులు సోకినప్పుడు సకాలంలో చికిత్స అందకపోతే రైతులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది. ముఖ్యంగా పాడి పశువులపై ఆధారపడి జీవించే చిన్న, సన్నకారు రైతులకు ఒక్క పశువు అనారోగ్యం పాలైనా కుటుంబ ఆదాయంపై ప్రభావం పడుతుంది. పశువులకు టీకాలు, వ్యాధి నిర్ధారణ, అత్యవసర చికిత్స, కృత్రిమ గర్భధారణ వంటి సేవలు నిరంతరం అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం పశుసంపద అభివృద్ధి, పాడి పరిశ్రమ ప్రోత్సాహం గురించి చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో పశువైద్యశాలల భవనాలు శిథిలావస్థలో ఉండటం, సిబ్బంది కొరత సమస్యలు పరిష్కారం కాకపోవడం ఆ ప్రకటనల అమలుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.-అధికారులు, ప్రభుత్వానికి రైతుల

ఖాళీ పోస్టులతో వైద్య సేవలకు ఆటంకం!

మరోవైపు పశువైద్య, పశుసంవర్ధక శాఖలో పలు పోస్టులు ఖాళీగా ఉండటం సేవలపై ప్రభావం చూపుతున్నట్లు తెలుస్తోంది. జిల్లాలోని ఏదుల, రేమద్దుల, కేతేపల్లి, రేవల్లి, తూముకుంట, కదిరే పాడు, వనపర్తి, పానగల్ పశువైద్య కేంద్రాల్లో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్, పశు సంవర్ధక అధికారి, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్, పశుసంవర్ధక సహాయకుడు, వెటర్నరీ అసిస్టెంట్, ఆఫీస్ సబార్డినేట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. పశువైద్య అధికారులు, పశుసంవర్ధక సిబ్బంది కొరత ఉంటే గ్రామీణ ప్రాంతాల్లో పశువులకు సకాలంలో వైద్యం అందించడం ఎలా సాధ్యం? అత్యవసర పరిస్థితుల్లో పశువైద్యుల కోసం రైతులు ఎదురుచూడాల్సిన పరిస్థితులు ఏర్పడితే నష్టపోయేది రైతులే నని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

శిథిలావస్థలో 15 పశువైద్యశాలలు

ఒకవైపు శిథిలమైన భవనాలు.. మరోవైపు సిబ్బంది కొరత.. ఇంకోవైపు అవసరమైన వైద్య సదుపాయాల సమస్యలు.. ఇలా అనేక సమస్యలు శాఖను చుట్టుముట్టినట్లు కనిపిస్తున్నాయి. వనపర్తి జిల్లాలో 2 ప్రాంతీయ పశువైద్యశాలలు, 19 ప్రాథమిక పశు వైద్యశాలలు, 29 పశు వైద్య ఉప కేంద్రాలు ఉన్నాయి. అందులో ప్రాథమిక పశువైద్యశాలలు, పశువైద్య ఉపకేంద్రాలు 15 శిథిలావస్థకు చేరుకున్నాయి. ఏదుల, పానగల్, రేమద్దుల, చందాపూర్, కదుకుంట్ల, అజ్జకొల్లు, కదిరే పాడు, కొప్పునూరు, రేవల్లి, తాటిపాముల, మూలమల్ల, వీర రాఘవపూర్, అమడబాకుల, కేతేపల్లి, తూముకుంట గ్రామాల్లో పశు వైద్యశాలలు శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారాయి. ఎన్నో సంవత్సరాలుగా ఈ భవనాలు శిథిలావస్థకు చేరిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శలు ఉన్నాయి.

ప్రభుత్వ నిర్లక్ష్యంతో తగ్గుతున్న పశు సంపద

ప్రభుత్వం అధికారుల నిర్లక్ష్యంతో జిల్లాలో పశు సంపద తగ్గుతూ వస్తున్నది. ఒకవైపు యంత్రాలతో వ్యవసాయం చేస్తున్న మరో పక్క పశువులపై ఆధారపడి వ్యవసాయాన్ని నేటికీ కొనసాగిస్తూనే ఉన్నారు. ఆత్మకూరులో 3642 పశువులు, 2914 గేదెలు, 73541 గొర్రెలు, 6040 మేకలు, చిన్నంబావిలో 4876 మేకలు, 3284 గేదెలు, 85289 గొర్రెలు, 8215 మేకలు, కొత్తకోటలో 64 32 పశువులు, 7986 గేదెలు, 102560 గొర్రెలు, 6060 మేకలు మదనాపూర్ లో 3164 పశువులు, 3475 గేదెలు, 59876 గొర్రెలు, 5618 మేకలు, పానగల్ లో 7801 పశువులు, 5260 గేదెలు, 1225 49 గొర్రెలు, 6002 మేకలు, రేవల్లిలో 3305 పశువులు, 3387 గేదెలు, 52788 గొర్రెలు, 4198 మేకలు, శ్రీరంగాపూర్ లో 2286 పశువులు, 2248 గేదెలు, 28292 గొర్రెలు, 2426 మేకలు, వనపర్తి లో 2100 పశువులు, 4104 గేదెలు, 81362 గొర్రెలు, 3756 మేకలు, వీపనగండ్ల లో 5834 పశువులు, 3825 గేదెలు, 102178 గొర్రెలు, 4365 మేకలు ఉన్నాయి. ఇంతటి పశు సంతతి ఉన్న వాటిని కాపాడేందుకు అధికారులు చర్యలు తీసుకోకపోవడం పలు విమర్శలకు దారి తీస్తున్నది.ఇప్పటికైనా జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితులను పరిశీలించాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి శిథిలావస్థలో ఉన్న భవనాల పునర్నిర్మాణం, ఖాళీ పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు

గెస్ట్ ఫ్యాకల్టీకి నెలవారీ పూర్తి పారితోషికం చెల్లించాలి

ప్రభుత్వ, పండుగ సెలవుల పేరుతో వేతనాల్లో కోత విధించొద్దు

కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 02 (సింగిడి)



ప్రభుత్వ కళాశాలల్లో విధులు నిర్వహిస్తున్న గెస్ట్ ఫ్యాకల్టీకి ప్రభుత్వ సెలవులు, పండుగ సెలవులతో సంబంధం లేకుండా ప్రతి నెలా పూర్తి స్థాయి కన్సాలిడేటెడ్ పారితోషికం చెల్లించాలని గెస్ట్ ఫ్యాకల్టీ అసోసియేషన్ నాయకులు కోరారు. ఈ మేరకు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయ్ కుమార్‌కు అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా గెస్ట్ ఫ్యాకల్టీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నీరడ్ కార్తీక్, కార్యదర్శి నూనె అంజనేయులు మాట్లాడుతూ.. ప్రస్తుతం గెస్ట్ ఫ్యాకల్టీకి నెలవారీ పారితోషికం చెల్లించే సమయంలో దసరా, సంక్రాంతి వంటి పండుగ సెలవులతో పాటు ఇతర ప్రభుత్వ సెలవులను మినహాయించి, మిగిలిన పని దినాలకు మాత్రమే వేతనం చెల్లిస్తున్నారని తెలిపారు. దీనివల్ల ప్రతి నెలా పారితోషికంలో కోత పడుతూ గెస్ట్ ఫ్యాకల్టీ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రోజురోజుకూ నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఇప్పటికే పరిమితమైన పారితోషికంతో కుటుంబాలను పోషించుకోవడం కష్టంగా మారిందన్నారు. దీనికి తోడు ప్రభుత్వ సెలవులు, పండుగ సెలవుల పేరుతో వేతనాల్లో కోత విధించడం వల్ల ఆర్థిక భారం మరింత పెరుగుతోందని పేర్కొన్నారు.గెస్ట్ ఫ్యాకల్టీ కూడా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సేవలను గుర్తించి ఉద్యోగ భద్రతతో పాటు ఆర్థికంగా న్యాయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. విధుల నిర్వహణలో భాగంగా నెలవారీగా నిర్ణయించిన కన్సాలిడేటెడ్ పారితోషికాన్ని సెలవుల పేరుతో తగ్గించకుండా పూర్తి మొత్తాన్ని చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమస్యను ఉన్నత విద్యా మండలి దృష్టికి తీసుకెళ్లి, గెస్ట్ ఫ్యాకల్టీకి ప్రతి నెలా పూర్తి పారితోషికం అందేలా సానుకూల సిఫార్సులు చేయాలని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయ్ కుమార్‌ను విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం తమ సమస్యను సానుకూలంగా పరిశీలించి న్యాయం చేయాలని గెస్ట్ ఫ్యాకల్టీ అసోసియేషన్ నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో గెస్ట్ ఫ్యాకల్టీ అసోసియేషన్ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

సీనియర్ నాయకులకు సముచిత గుర్తింపు ఇస్తాం ఎమ్మెల్యే హామీ

కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 02 (సింగిడి)



హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ కోసం కష్టకాలంలో పనిచేసిన ప్రతి కార్యకర్తకు, సీనియర్ నాయకులకు తగిన గుర్తింపు, సముచిత ప్రాధాన్యత కల్పిస్తామని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు హామీ ఇచ్చారు.ఇటీవల సీనియర్ నాయకులు మాసుల శివకుమార్, ఎం.డి. సాజిద్ ఖాన్ పార్టీ నాయకత్వంపై తమ అభిప్రాయాలను వెల్లడిస్తూ పత్రికా ప్రకటన విడుదల చేసిన నేపథ్యంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు వారిని హైదరాబాద్‌లోని తన నివాసానికి ఆహ్వానించి మాట్లాడారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పార్టీ కష్టకాలంలో అండగా నిలిచి, పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించిన ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని, ఎవరికీ అన్యాయం జరగకుండా తగిన గుర్తింపు కల్పిస్తానని భరోసా ఇచ్చారు. అదేవిధంగా మాసుల శివకుమార్‌కు మండల కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యుడిగా, సంగెపు వంశీకుమార్‌కు పోల్కంపేట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని లింగంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోకుల్ సాయిరాంకు ఫోన్ ద్వారా ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. ఎమ్మెల్యే ఇచ్చిన హామీతో సంతృప్తి వ్యక్తం చేసిన సీనియర్ నాయకులు మాసుల శివకుమార్, ఎం.డి. సాజిద్ ఖాన్ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు అభినందనలు తెలిపారు. గ్రామ సీనియర్ నాయకులు మాసుల శివకుమార్, ఎం.డి. సాజిద్ ఖాన్, సంగెపు వంశీకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కలిసికట్టుగా ఉంటేనే అభివృద్ధి సాధ్యం

వనపర్తి ప్రతినిధి, నవంబర్ 2 (సింగిడి)

కలిసికట్టుగా ఉంటేనే అభివృద్ధి పనులు సాధ్యమని ఆదర్శనగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండి.సర్దార్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మండ్ల రాజు అన్నారు. ఆదివారం రాత్రి వనపర్తి పట్టణంలోని డబల్ బెడ్ రూమ్ ఆదర్శ్ నగర్ కాలనీలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జర్నలిస్ట్ ఎండి.నిరంజన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన కాలనీలో ఎన్నో సమస్యలు ఉండేవని, కాలనీని అభివృద్ధి చేసుకోవాలనే ఉద్దేశంతో అసోసియేషన్ ఏర్పాటు చేసుకొని సమస్యలపై పోరాటం చేస్తూ వస్తున్నామని చెప్పారు. అసోసియేషన్ చేస్తున్న పోరాట ఫలితంగా కాలనీలో మంచినీటి సమస్య, విద్యుత్ సౌకర్యం, సిసి రోడ్లు నిర్మాణం, మరుగుదొడ్ల నిర్మాణం తదితర వాటిని సాధించుకున్నామని చెప్పారు. ఇంకా కాలనీలో రేషన్ షాపు, హెల్త్ సబ్ సెంటర్, అంగన్వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాల, కమ్యూనిటీ భవనం, పార్కులు తదితర సమస్యలు పరిష్కరించుకోవలసి ఉందని తెలిపారు. వీటన్నిటిని సాధించాలంటే కాలనీలోకుల మతాలకతీతంగా ఐక్యమత్యంగా ముందుకు వెళ్తేనే సాధ్యమని వివరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు ఎండి.జమీరుద్దీన్, గోపాల కృష్ణ, జర్నలిస్టు ధనుంజయ చారి, సాయిలీల, సంధ్య, సుజాత, వేదవతి, జమ్ములమ్మ, మహేశ్వరి, ఎండి.సాజిద్, గిరి, బుచ్చన్న గౌడ్, ఎండి.మోషిన్, ఎండి. జబ్బార్, దండు శ్రీనివాసులు, చందు, అంజయ్య, సుభాన్, ఇమ్రాన్, ఎండి.ఇమామ్, కురుమయ్య, అల్తాఫ్, బాలస్వామి పాల్గొన్నారు.

అక్రమ దందాలకు అండగా అధికార పార్టీ

ప్రతిపక్షాలను అణచివేయడమే కాంగ్రెస్ పాలనా?ఎమ్మెల్యే హామీలపై నిలదీసిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హరీష్ రెడ్డి

గోదావరిఖని, నవంబర్ 02 (సింగిడి):



ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజా సమస్యలపై పోరాడుతున్న ప్రతిపక్షాలను అడ్డుకోవడమే లక్ష్యంగా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వ్యాల్ల హరీష్ రెడ్డి విమర్శించారు. అంతర్గాం మండలంలో ప్రజా సమస్యలు పేరుకుపోతున్నా పరిష్కారానికి చర్యలు తీసుకోకుండా పోలీసుల ద్వారా ప్రతిపక్ష నాయకులను కట్టడి చేయాలని చూడటం సరికాదన్నారు.అధికార పార్టీ నాయకుల అండతో ఇసుక, బూడిద అక్రమ వ్యాపారాలు కొనసాగుతున్నాయని, కోట్లాది రూపాయల అక్రమ సంపాదనకు తెరలేపుతున్నారని ఆరోపించారు. మరోవైపు ప్రజల తరపున గొంతెత్తుతున్న బీఆర్ఎస్ నాయకులు ఏర్పాటు చేసే ఫ్లెక్సీలను తొలగించడం ద్వారా తమ రాజకీయ కక్షను బయటపెట్టుకుంటున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును హరించే అధికారం ఎవరికీ లేదని స్పష్టం చేశారు.రామగుండం నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఇచ్చిన హామీల అమలుపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు సాధించిన పురోగతి ఏమిటో వెల్లడించాలని ప్రశ్నించారు. గత మూడేళ్లలో ఎంతమంది యువతకు ఉద్యోగాలు కల్పించారో లెక్కలు ప్రజల ముందు ఉంచాలని అన్నారు.ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలున్న నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తం కావాలని సూచించారు. సాగునీటి కొరత ఏర్పడకుండా కాళేశ్వరం ప్రాజెక్టు రిజర్వాయర్లలో నీటి నిల్వలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అంతర్గాం మండలంలోని ఖుర్జు భూముల సమస్యను ఇకనైనా పరిష్కరించాలని హరీష్ రెడ్డి కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జీవో 127 ద్వారా పెద్దంపేట, రాయదండి గ్రామాలకు చెందిన సుమారు 50 మంది రైతులకు పట్టాలు అందించినట్లు గుర్తుచేశారు. మిగిలిన రైతులకు కూడా పట్టాలు మంజూరు చేసి వారి భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని కోరా రు. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజల దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, కౌశిక హరి, మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ మేకల సమన్న, జహీద్ పాషా, మండల అధ్యక్షుడు కోల సంతోష్, మూల విజయరెడ్డి, మాజీ ఎంపీటీసీ కొలిపాక మధుకర్ రెడ్డి, పెద్దంపేట సర్పంచ్ శ్రీనివాస్, ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

రోడ్లే కష్టాలకు నిలయాలు..

కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 02 (సింగిడి)



కామారెడ్డి జిల్లా: జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల పరిస్థితి రోజు రోజుకూ ఆందోళనకరంగా మారుతోంది. సరైన రహదారి సౌకర్యాలు లేకపోవడంతో గ్రామీణ ప్రజలు, రైతులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా కల్వర్టులు లేకపోవడం, రోడ్ల పక్కన మట్టి పేరుకుపోవడం, రహదారులు దెబ్బతినడం వంటి సమస్యలు ప్రయాణికులకు ప్రమాదకరంగా మారుతున్నాయి.అడుగడుగునా సమస్యలే..కామారెడ్డి జిల్లాలోని పలు గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల పరిస్థితి అధ్వానంగా కనిపిస్తోంది. గ్రామాల నుంచి మండల కేంద్రాలకు, పట్టణాలకు వెళ్లే ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రోడ్లు కూడా సమస్యలతో సతమతమవుతున్నాయి. రోడ్లకు ఇరువైపులా సరైన డ్రైనేజీ, కల్వర్టుల సౌకర్యాలు లేకపోవడంతో వర్షాకాలంలో నీరు రహదారులపై ప్రవహించి రోడ్లు దెబ్బతింటున్నాయి.రైతులకు తప్పని ఇబ్బందులు..గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయమే ప్రధాన జీవనాధారం. రైతులు తమ పంటలను మార్కెట్లకు తరలించేందుకు, వ్యవసాయ పనుల నిమిత్తం రాకపోకలు సాగించేందుకు రహదారులపై ఆధారపడుతున్నారు. అయితే సరైన కల్వర్టులు, రోడ్డు సౌకర్యాలు లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది.ప్రమాదాలకు ఆహ్వానం పలుకుతున్న రోడ్లు..రోడ్ల పక్కన మట్టి పేరుకుపోవడం, రహదారుల అంచులు సరిగ్గా లేకపోవడం వల్ల ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. రాత్రి వేళల్లో ప్రయాణించే వారు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, అత్యవసర సేవల వాహనాలు సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.అధికారులు స్పందించాలి..గ్రామీణ రహదారుల పరిస్థితిని సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. అవసరమైన ప్రాంతాల్లో కల్వర్టుల నిర్మాణం చేపట్టడంతో పాటు రహదారుల మరమ్మతులు, రోడ్ల పక్కన మట్టి తొలగింపు, నీటి పారుదల సౌకర్యాలను మెరుగుపరచాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రమాదాలు జరిగిన తర్వాత స్పందించకుండా ముందస్తు చర్యలు చేపట్టి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని గ్రామీణ ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

బెజ్జంకి,నవంబర్ 02(సింగిడి):



మండలంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన పిఎసిఎస్ చైర్మన్ ఒగ్గు దామోదర్ సహాయ సహకార సంఘం తరఫున ముత్తన్నపేట, వీరాపూర్,తోటపల్లి, ఐకెపి ఆధ్వర్యంలో బెజ్జంకి క్రాసింగ్, గుగ్గిళ్ళ, రేగులపల్లి,వీలాపూర్ గ్రామలలో వరి ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులను, మహిళా సంఘాల సభ్యులను తుఫాన్ల దృశ్య రైతులను అప్రమత్తం చేసి ధాన్యం తడవకుండా, తర్పాల్లు,సురక్షిత ప్రాంతాల్లో మాత్రమే వరి ధాన్యం నిలువ చేసుకోవాలని కోరడం జరిగింది. ఏఎంసీ చైర్మన్ శిరీష అనిల్, వైస్ ఛైర్మన్ పర్శ సంతోష్,మండల అధ్యక్షులు లింగాల శ్రీనివాస్,మాజీ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గుడేల్లి శ్రీకాంత్,సర్పంచులు గుర్రాల అనురాధ బాల్ నరసింహారెడ్డి,జట్టి రమేష్ ,గాజ రవళి శ్రీనివాస్,జంగిలీ లక్ష్మీ తిరుపతి,గండికోట సురేష్,శానగొండ స్వరూప,చిలుమల సతీష్ ,అశ్విని శ్రీనివాస్,మల్లయ్య, చెప్యాల శ్రీనివాస్, బైరా సంతోష్,కుక్కల రాములు,కుంట హరికృష్ణ,లింగం,రామ కృష్ణ రెడ్డి, రామచంద్రం, నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలి

సంగారెడ్డి బ్యూరో , నవంబర్ 2 (సింగిడి):



ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రానున్న రోజుల్లో ఇంధన వనరుల వినియోగంలో పొదుపు పాటిస్తూ, విద్యుత్ సంరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అదనపు కలెక్టర్ సంగీత సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో టీజీఆర్ఈడీసీఓ సంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో మిషన్ లైఫ్ – పర్యావరణ పరిరక్షణ, ఇంధన పొదుపుపై అవగాహన కల్పించేందుకు నిర్వహించిన ప్రతిజ్ఞ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంగీత వివిధ శాఖల అధికారులతో కలిసి ఇంధన పరిరక్షణ ప్రతిజ్ఞ చేశారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం కారణంగా వాతావరణ పరిస్థితుల్లో మార్పులు, ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని విద్యుత్, ఇంధన వినియోగంలో పొదుపు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ జానకిరెడ్డి, సాంఖిక సంక్షేమ శాఖ డీడీ అఖిలేష్ రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి జగదీష్, జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి లలిత దేవి, డీఏహెచ్ఓ వసంతకుమారి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకే ఇళ్లు మంజూరు చేయాలి

కోహెడ, నవంబరు 2 (సింగిడి):



ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ జోక్యాన్ని నివారించి, అర్హులైన నిరుపేదలకు న్యాయం చేయాలని సామాజిక కార్యకర్త, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ జేఏసీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల జయశంకర్ డిమాండ్ చేశారు. కోహెడ మండలంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, ఆ పార్టీకి అనుకూలంగా ఉన్నవారికి, రాజకీయ పలుకుబడి కలిగినవారికే ఇళ్ల మంజూరులో ప్రాధాన్యత ఇస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని జయశంకర్ పేర్కొన్నారు. ఇప్పటికే ఇళ్లు ఉన్నవారికి, ఆర్థికంగా స్థిరపడినవారికి, కార్లు, ట్రాక్టర్లు ఉన్నవారికి, భూస్వాములకు ఇళ్లు మంజూరు చేస్తున్నారనే ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులను గుర్తించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, క్షేత్రస్థాయిలో స్వయంగా సర్వే నిర్వహించి అర్హత ఆధారంగా ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. 30 మందికి పైగా బాధితులు, కోహెడ ఎంపీడీవో కార్యాలయానికి చేరుకుని ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించారు.

ఆర్ అండ్ బీ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష

అల్వాల్ టీమ్స్, వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల పనులను వేగవంతం చేసి ఈ ఏడాదిలోనే అందుబాటులోకి తీసుకురావాలి .. అధికారులను ఆదేశించిన మంత్రి

ఉమ్మడి నల్గొండ బ్యూరో
నవంబర్ 2 (సింగిడి)



డా. బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఆర్ అండ్ బీ శాఖ ఉన్నతాధికారులతో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సోమవారం నాడు సుదీర్ఘ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న రహదారుల నిర్మాణ పనులు, హామ్ రోడ్ల పురోగతి, టిమ్స్ ఆస్పత్రులు, ఉస్మానియా జనరల్ ఆస్పత్రి, నిమ్స్ విస్తరణ, నూతన హైకోర్టు భవన నిర్మాణాలపై సమీక్షించారు. ఆల్వాల్ టిమ్స్, వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల పనులను వేగవంతం చేసి, ఈ ఏడాదిలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.ఈ నెల 19 నుంచి 22 వరకు హైదరాబాద్ హైటెక్స్‌లో నిర్వహించనున్న 85వ ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ (IRC) సదస్సు ఏర్పాట్లపై ప్రత్యేకంగా సమీక్షించారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ గారు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి చేతుల మీదుగా ప్రారంభం కానున్న ఈ ప్రతిష్టాత్మక సదస్సును తెలంగాణ అభివృద్ధి, సంస్కృతి, మౌలిక వసతులు, పెట్టుబడుల అవకాశాలను ప్రపంచానికి చాటే
వేదికగా మలచాలని సూచించారు.సదస్సులో ప్రత్యేక తెలంగాణ పెవిలియన్ ఏర్పాటు చేయడంతో పాటు, దేశంలోని ప్రధాన నగరాల్లో విస్తృత ప్రచారం చేపట్టాలని, డిసెంబర్‌లో నిర్వహించనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ' గ్లోబల్ సమ్మిట్‌కు ఈ సదస్సును ప్రీ-సమ్మిట్‌గా వినియోగించుకోవాలని మంత్రి దిశానిర్దేశం చేశారు.85వ IRC వేదికగా రాష్ట్ర రహదారి నెట్‌వర్క్, రైల్వే ప్రాజెక్టులకు సంబంధించిన కీలక ప్రకటనలు వెలువడనున్న నేపథ్యంలో, ఈ సదస్సును విజయవంతం చేసి తెలంగాణ అభివృద్ధికి, పెట్టుబడుల ఆకర్షణకు కొత్త అవకాశాలు సృష్టించాలని అధికారులకు సూచించారు.

మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ కోనరావుపేటలోని గిరిజన ఆశ్రమ విద్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

రాజన్న సిరిసిల్ల , ప్రతినిధి
నవంబర్ 02 (సింగిడి)



కోనరావుపేటవిద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. కోనరావుపేట మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ విద్యాలయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా అధికారులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ తనిఖీ చేశారు. విద్యార్థుల సంఖ్యను అడిగి తెలుసుకొని.. వారి హాజరు రిజిస్టర్ పరిశీలించారు. మెనూ చార్ట్ పరిశీలించి.. కిచెన్ గోదాంలో బియ్యం, పప్పులు ఇతర ఆహార పదార్థాలను నాణ్యతను తనిఖీ చేశారు. మెనూ ప్రకారం ఈ రోజు ఆహార పదార్థాలు సిద్ధంగా ఉన్నాయో పరిశీలించారు. మెనూ, భోజనం తదితర అంశాలపై విద్యార్థులతో ఆరా తీశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. హాస్టల్ ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులు హాస్టల్ లో వసతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రణాళిక ప్రకారం ఉన్నత విద్య అభ్యసించాలని, అనుకున్న లక్ష్యం చేరుకోవాలని ఆకాంక్షించారు.

నిఘా నీడలో హరిదాస్ నగర్ గ్రామం

కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా 08 సీసీ కెమెరాల ఏర్పాటు.సీసీ కెమెరాలను ప్రారంభించిన సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి నవంబర్ 02 (సింగిడి):



ఎల్లారెడ్డిపేట మండలం హరిదాస్ నగర్ గ్రామంలో కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా గ్రామ పంచాయతీ సహకారంతో ఏర్పాటు చేసిన 08 సీసీ కెమెరాలను సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి. ప్రారంభించారు.ఈ సందర్భంగా నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల ప్రాముఖ్యతపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ.కమ్యూనిటి మరియు నేను సైతం పోసిలింగ్ లో భాగంగా ప్రజల భాగస్వామ్యంతో జిల్లాలో నిరంతరంగా కొత్త సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు, వ్యాపారులు, ప్రజాప్రతినిధులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ గ్రామాలు, కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు.నేరాల నియంత్రణ, నేరాలకు పాల్పడిన నిందితులను త్వరగా గుర్తించడం, శాంతిభద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ నేరాలను అరికట్టడంతో పాటు నిందితులపై త్వరితగతిన చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.గ్రామాల భద్రత ప్రజలందరి బాధ్యత అని, పోలీసులకు ప్రజలు సహకరిస్తూ నేరరహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని డీఎస్పీ కోరారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట సర్కిల్ సిఐ వెంకటేష్, ఎస్.ఐ రమేష్ , గ్రామపంచాయతీ పాలక వర్గం , మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య,ఏఏంసీ చైర్మెన్ దేవానందం,వైస్ చైర్మెన్ నంది కిషన్,పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు..

నగరపాలక సంస్థ ప్రజావాణికి 22 దరఖాస్తులు

పట్టణ ప్రణాళిక విభాగానికి అత్యధికంగా 10 వినతులు

కరీంనగర్, నవంబర్2(సింగిడి)



నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి వివిధ సమస్యలపై ప్రజల నుంచి 22 దరఖాస్తులు అందాయి. అదనపు కమిషనర్ ఆయాజ్, ఉప కమిషనర్ ఖాదర్ మొహియొద్దీన్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.వాటిలో పట్టణ ప్రణాళిక విభాగానికి 10, ఇంజినీరింగ్‌కు 7, రెవెన్యూకు 2, పారిశుధ్య విభాగానికి 2, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఒక దరఖాస్తు వచ్చాయి. అక్రమ నిర్మాణాలు, పన్నుల సవరణ, ఆస్తుల బదిలీ, ఇందిరమ్మ ఇళ్లతో పాటు ఇతర సమస్యలపై ప్రజలు వినతులు సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ శ్రీధర్, దుర్గాప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళా భవనానికి నిధులు కేటాయించాలని ఈటలకు వినతి

మల్కాజిగిరి, నవంబర్ 2 (సింగిడి)

గౌతమ్ నగర్ డివిజన్ ఐ ఎన్ నగర్ లోని బీహార్ బస్తి వాసులు ఎన్నో ఏళ్ల నుంచి మహిళా భవనం గురించి భవాని, మహిళలందరూ కలిసి బిజెపి పార్టీ గౌతమ్ నగర్ డివిజన్ అధ్యక్షులు ఈసం రాకేష్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ను మర్యాద పూర్వకంగా కలిసి సమస్య వివరించి విన్నతపత్రం ను అందజేశారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ వెంటనే స్పందించి నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. వారికి మహిళలందరూ కూడా మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ ముదిరాజ్, మాజీ అధ్యక్షులు మనోజ్, రాజ్ కుమార్, ప్రకాష్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

నిలిచిపోయిన ప్రాజెక్టులపై అంతర్గంలో నిరసన దీక్ష

ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్‌దోవరి వంతెన, పెద్దంపేట ఆర్వోబీ, ఖుర్జీ భూ పట్టాలు, ఇండస్ట్రియల్ పార్క్ పనులు ఎప్పుడు ప్రారంభిస్తారు?హామీలు నెరవేర్చే వరకు ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తాం: మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కౌశిక్ హరి

గోదావరిఖని, నవంబర్ 02 (సింగిడి):



అంతర్గాం మండల అభివృద్ధిని ప్రభుత్వం విస్మరించిందని, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న కీలక అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో భారీ నిరసన దీక్ష చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కౌశిక్ హరి, వ్యాల్ల హరీష్ రెడ్డి దీక్షను ప్రారంభించి ప్రభుత్వ వైఖరిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కోరుకంటి చందర్ మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అంతర్గాం మండల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటినా అభివృద్ధి పనుల్లో పురోగతి లేక పోవడం దురదృష్టకరమన్నారు. గతంలో మంజూరైన ప్రాజెక్టులు సైతం ముందుకు సాగక పోవడం పాలకుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోందని విమర్శించారు.మంచిర్యాల–అంతర్గాం మధ్య గోదావరిపై వంతెన నిర్మాణం, పెద్దంపేట రైల్వే ఓవర్ బ్రిడ్జి, ఖుర్జీ భూములకు అర్హులైన రైతులకు పట్టాల పంపిణీ, యువతకు ఉపాధి కల్పించే ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు వంటి కీలక అంశాలను ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. గోదావరి వంతెన నిర్మాణం పూర్తయితే రెండు ప్రాంతాల మధ్య రవాణా సౌకర్యాలు మెరుగుపడటమే కాకుండా వాణిజ్య, ఆర్థిక కార్యకలాపాలకు ఊతం లభిస్తుందని వివరించారు. పెద్దంపేట ఆర్వోబీ నిర్మాణంతో రైల్వే గేటు వద్ద ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు.అదే విధంగా ఖుర్జీ భూముల విషయంలో అర్హులైన రైతులకు పట్టాలు అందించాలని, స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా ఇండస్ట్రియల్ పార్క్ నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇవి ఏ ఒక్కరి వ్యక్తిగత ప్రయోజనాల కోసం చేస్తున్న డిమాండ్లు కావని, మండల ప్రజల చిరకాల ఆకాంక్షలని స్పష్టం చేశారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తే బీఆర్ఎస్ పార్టీ నిశ్శబ్దంగా ఉండబోదని చందర్ హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని, పెండింగ్ ప్రాజెక్టులకు కార్యరూపం దాల్చే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని ప్రకటించారు. అంతర్గాం అభివృద్ధి విషయంలో ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన దీక్షలో నడిపెల్లి మురళీధర్ రావు, మూల విజయరెడ్డి, కౌశిక్ హరి, కొంకటి లక్ష్మీనారాయణ, వ్యాల్ల హరీష్ రెడ్డి, మేకల సమ్మయ్య యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ మట్ట లక్ష్మీ మహేందర్ రెడ్డితో పాటు పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

73 పాఠశాలలకు రూ.22.33 కోట్ల నాబార్డు నిధులు

కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 02 (సింగిడి)

ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయి. ఎమ్మెల్యే మదన్ మోహన్ చొరవతో నాబార్డు నిధుల ద్వారా గాంధారి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు రూ.4.20 కోట్ల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వెల్లడించింది. నియోజకవర్గవ్యాప్తంగా 73 ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి మొత్తం రూ.22.33 కోట్ల నిధులు కేటాయించినట్లు తెలిపింది.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడంతో పాటు తరగతి గదుల కొరతను అధిగమించేందుకు ఈ నిధులను వినియోగించనున్నారు. అదనపు తరగతి గదుల నిర్మాణం ద్వారా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన వసతులు అందుబాటులోకి రానున్నాయి.ప్రభుత్వ పాఠశాలలోనే విద్యనభ్యసించిన ఎమ్మెల్యే మదన్ మోహన్, ప్రభుత్వ విద్యా వ్యవస్థలోని సమస్యలు, అవసరాలను గుర్తించి పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించినట్లు క్యాంపు కార్యాలయం పేర్కొంది. గాంధారి మండలంలో పాఠశాలల వారీగా నిధుల వివరాలు:1. సోమారం తండా ఎంపీపీఎస్ – రూ.13.55 లక్షలు.2. బూర్గుల్ ఎంపీపీఎస్ – రూ.13.55 లక్షలు.3. గౌరారం కలాన్ జెడ్పీహెచ్ఎస్ – రూ.13.55 లక్షలు.4. వెంకటాపూర్ ఎంపీపీఎస్ – రూ.13.55 లక్షలు.5. గండివేట్ ఎంపీపీఎస్ – రూ.13.55 లక్షలు.6. మేడిపల్లి ఎంపీపీఎస్ – రూ.27.10 లక్షలు (2 గదులు).7. రాంపూర్ గడ్డ ఎంపీపీఎస్ – రూ.40.65 లక్షలు (3 గదులు).8. గాంధారి ఎస్సీ వాడ ఎంపీపీఎస్ – రూ.13.55 లక్షలు.9. మాధవపల్లి ఎంపీయూపీఎస్ – రూ.13.55 లక్షలు.10. గాంధారి పీఎంఎస్‌హెచ్‌ఆర్ఐ జెడ్‌పీహెచ్ఎస్ – రూ.1.62 కోట్లకు పైగా (12 గదులు).11. జువ్వాడి ఎంపీయూపీఎస్ – రూ.13.55 లక్షలు.12. వండ్రికల్ ఎంపీయూపీఎస్ – రూ.13.55 లక్షలు.13. గాంధారి పీఎంఎస్‌హెచ్‌ఆర్ఐ జెడ్‌పీహెచ్ఎస్ – రూ.67.75 లక్షలు (5 గదులు).విద్యాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యంప్రభుత్వ పాఠశాలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణం పూర్తయితే విద్యార్థులకు సరిపడా తరగతి గదులు, ఉపాధ్యాయులకు బోధనకు అనుకూలమైన వాతావరణం అందుబాటులోకి రానుంది.

వీళ్లకు మటన్ విషంతో సమానం..

మటన్‌లో సాచురేటెడ్ ఫ్యాట్స్, కొలెస్ట్రాల్ శాతం చాలా ఎక్కువగా ఉంటుంది. ఇప్పటికే గుండె సంబంధిత సమస్యలు, హైపర్‌టెన్షన్ లేదా చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) సమస్యతో బాధపడేవారు మటన్ తింటే పరిస్థితి మరింత క్షీణించవచ్చు. ఇది రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోయేలా చేసి, గుండెపోటు లేదా స్ట్రోక్ వచ్చే ప్రమాదాన్ని పెంచుతుంది. యూరిక్ యాసిడ్, కీళ్ల నొప్పులు: కీళ్ల నొప్పులు, గౌట్ సమస్య ఉన్నవారు మటన్‌ను పూర్తిగా నివారించాలి.



గుండె జబ్బులు, హై కొలెస్ట్రాల్ ఉన్నవారు: మటన్‌లో ప్యూరిన్స్ అనే పదార్థాలు అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిలను అకస్మాత్తుగా పెంచుతాయి. ఫలితంగా కీళ్లలో విపరీతమైన నొప్పులు, వాపులు వచ్చే అవకాశం ఉంది. **కిడ్నీ వ్యాధిగ్రస్తులు:** కిడ్నీ సంబంధిత సమస్యలు ఉన్నవారు మాంసాహారాన్ని తక్కువగా తీసుకోవాలని డాక్టర్లు చెబుతారు. ముఖ్యంగా మటన్‌లో ఉండే హై ప్రొటీన్ కంటెంట్ కిడ్నీలపై అదనపు భారాన్ని మోపుతుంది. దీనివల్ల మలినాలను వడకట్టడంలో కిడ్నీలు ఇబ్బంది పడతాయి. **జీర్ణ సమస్యలు, ఊబకాయం:** మటన్ జీర్ణం కావడానికి చాలా ఎక్కువ సమయం పడుతుంది. బలహీనమైన జీర్ణశక్తి ఉన్నవారు లేదా తరచూ అజీర్ణం, గ్యాస్, కడుపు ఉబ్బరంతో బాధపడేవారు మటన్‌ను జీర్ణించుకోవడం కష్టం. అలాగే బరువు తగ్గాలనుకునేవారు, ఊబకాయం సమస్య ఉన్నవారు దీనికి దూరంగా ఉండటం మంచిది. మటన్‌లో పోషకాలు ఉన్నప్పటికీ, కొందరికి అది విషంతో సమానం కావచ్చు. కాబట్టి, మీకు పైన పేర్కొన్న ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే, మీ డైట్‌లో మార్పులు చేసుకునే ముందు తప్పనిసరిగా వైద్యుల లేదా పోషకాహార నిపుణుల సలహా తీసుకోవడం ఉత్తమం. ఆరోగ్యం ముఖ్యం అనే విషయాన్ని ఎప్పుడూ మరువకండి!

పసిడి ప్రియులకు గుడ్‌న్యూస్..

10 రోజుల్లో బంగారం, వెండి ఎంత తగ్గిందో తెలిస్తే ఆశ్చర్యపోతారు!

స్టాక్ మార్కెట్ Stock Market



గత కొన్ని రోజులుగా బులియన్ మార్కెట్‌లో నిరంతర హెచ్చుతగ్గులు చోటుచేసుకుంటున్నాయి. దీని కారణంగా విలువైన లోహాల ధరలలో భారీ మందగమనం నమోదైంది. గత 10 రోజుల డేటాను పరిశీలిస్తే, కొనుగోలుదారులకు భారీ ప్రయోజనం చేకూరింది. ఈ సమయంలో, 10 గ్రాముల 24-క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర రూ. 5,840 మేర తగ్గింది. దీనితో పాటు, ఆభరణాల తయారీకి ఉపయోగించే 22-క్యారెట్ల బంగారం కూడా 10 గ్రాములకు రూ. 5,050 కంటే తక్కువకు పడిపోయింది.



వెండి ధరలలో భారీ పెరుగుదల: బంగారం మాత్రమే కాదు, వెండి ధర కూడా పెట్టుబడిదారులను, వినియోగదారులను ఆశ్చర్యపరిచింది. పారిశ్రామిక డిమాండ్‌లో మందగమనం మార్కెట్‌లో స్పష్టంగా కనిపిస్తోంది. దీనితో పాటు లాభాలు ఆర్జించడానికి పెట్టుబడిదారులు పెద్ద ఎత్తున అమ్మకాలు జరపడం కూడా ధరలపై ప్రభావం చూపింది. ఈ కారణంగానే గత 10 రోజుల్లో కిలో వెండి ధర రూ. 25,000 మేర పడిపోయింది.

గణాంకాల ప్రకారం.. అక్టోబర్ 23న వెండి ధర రూ. 5,000 మేర తగ్గింది. ఆ తర్వాత వరుసగా ఐదు రోజుల పాటు ధర పూర్తిగా స్థిరంగా ఉంది. కానీ ఆ తర్వాత అక్టోబర్ 29 నుండి 31 మధ్య, అంటే కేవలం మూడు రోజుల్లోనే కిలో వెండి ధర మరో రూ. 20,000 మేర పడిపోయింది. ప్రస్తుతం, జాతీయ రాజధాని ఢిల్లీలోని బులియన్ మార్కెట్‌లో కిలో వెండి రూ. 2,00,000కు ట్రేడ్ అవుతోంది. ముంబై, చెన్నై, కోల్‌కతా వంటి దేశంలోని ఇతర ప్రధాన మహానగరాల్లో కూడా ఈ లోహం ఇదే ధరకు లభిస్తోంది.

బంగారం, వెండి మెరుపు ఎందుకు తగ్గిపోతోంది?: అంతర్జాతీయ స్థాయిలో నెలకొన్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో ముడిచమురు ధరలు భారీగా పెరగడం బంగారం, వెండిల మెరుపును నేరుగా మసకబార్చింది. ఇది కాకుండా, ప్రపంచవ్యాప్తంగా కేంద్ర బ్యాంకులు అనుసరిస్తున్న కఠిన ద్రవ్య విధానం కూడా ధరల పతనానికి ప్రధాన కారణంగా మారుతోంది. వాస్తవానికి, పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి, ప్రపంచ కేంద్ర బ్యాంకులు రాబోయే కాలంలో వడ్డీ రేట్లను పెంచే అవకాశం ఉంది.

బంగారం, వెండి మెరుపు ఎందుకు తగ్గిపోతోంది?: అంతర్జాతీయ స్థాయిలో నెలకొన్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో ముడిచమురు ధరలు భారీగా పెరగడం బంగారం, వెండిల మెరుపును నేరుగా మసకబార్చింది. ఇది కాకుండా, ప్రపంచవ్యాప్తంగా కేంద్ర బ్యాంకులు అనుసరిస్తున్న కఠిన ద్రవ్య విధానం కూడా ధరల పతనానికి ప్రధాన కారణంగా మారుతోంది. వాస్తవానికి, పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి, ప్రపంచ కేంద్ర బ్యాంకులు రాబోయే కాలంలో వడ్డీ రేట్లను పెంచే అవకాశం ఉంది.

అమెరికా కేంద్ర బ్యాంకు అయిన ఫెడరల్ రిజర్వ్, సెప్టెంబర్‌లో వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్లు పెంచింది. ఫెడరల్ రిజర్వ్ తన అక్టోబర్ పాలసీ సమీక్షలో వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచినప్పటికీ, భవిష్యత్తులో పెంపులు ఉంటాయనడానికి స్పష్టమైన సూచనలు ఉన్నాయి. మరోవైపు, భారతదేశంలో కూడా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) అక్టోబర్ ప్రారంభంలో వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్లు పెంచింది. బులియన్ మార్కెట్ ప్రత్యక్ష నియమం ఏమిటంటే, వడ్డీ రేట్లు పెరిగే వాతావరణం ఉన్నప్పుడల్లా, పెట్టుబడిదారులు సురక్షితమైన పెట్టుబడిగా బంగారంలో పెట్టుబడి పెట్టడానికి బదులుగా ఇతర ఎంపికల వైపు మొగ్గు చూపుతారు. దీని కారణంగా బంగారానికి డిమాండ్ తగ్గుతుంది. ప్రస్తుతం బంగారం, వెండి ధరలపై తీవ్ర ఒత్తిడి ఉండటానికి ఇదే ప్రధాన కారణం.

బెండకాయ వేపుడు..

ఇలా చేస్తే చాలు...



బెండకాయలు: కిలో, ఎండు మిరపకాయలు: 7 , నూనె: 2 టేబుల్‌స్పూన్లు, పల్లీలు: 1 టేబుల్‌స్పూన్, ఆవాలు: 1/2 టీస్పూన్, మినప్పప్పు: 1/2 టీస్పూన్, పచ్చిశనగపప్పు: 1/2 టీస్పూన్, జీలకర్ర: 1/4 టీస్పూన్,ఎండు మిరపకాయ: 1, పచ్చిమిర్చి: 1 ,ఉల్లిపాయ: 1 , కరివేపాకు: కొద్దిగా, పసుపు పొడి: 1/4 టీస్పూన్, వెల్లుల్లి రెబ్బలు: 8, ఉప్పు: రుచికి సరిపడా, ధనియాల పొడి: 1/2 టీస్పూన్, ఎండు కొబ్బరి పొడి: 1/2 టీస్పూన్.

తయారీలోకి వెళ్లితే..
ముందుగా కేజీ బెండకాయలను తీసుకోవాలి. 1/2 కిలో బెండకాయలను నీట్‌గా కడిగి, ఒక పొడి క్లాత్‌తో తడి లేకుండా తుడిచి చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి. తడి ఉండటం వల్ల బెండకాయలు జిగురుగా మారతాయి, కాబట్టి తడి లేకుండా చూసుకోవడం ముఖ్యం. ఇలా చేస్తే వేపుడు క్రిస్పీగా వస్తుంది.

స్టవ్ వెలిగించి పాన్ పెట్టి, రెండు టేబుల్‌స్పూన్ల నూనె వేయాలి. నూనె వేడి అయ్యాక, ఒక టేబుల్‌స్పూన్ పల్లీలు వేసి మీడియం ఫ్లేమ్‌లో దోరగా వేయించి పక్కన పెట్టుకోవాలి. పల్లీలు వేపుడు రుచిని పెంచుతాయి. అదే నూనెలో, కట్ చేసిన బెండకాయ ముక్కలను రెండుసార్లుగా వేసి వేయించాలి. ఇలా రెండుసార్లుగా చేయడం వల్ల జిగురు పోయి, బెండకాయలు చక్కగా క్రిస్పీగా వేగుతాయి.



బెండకాయలన్నీ వేయించిన తర్వాత, పాన్‌లో మిగిలిన నూనె సరిపోతుంది. ఇందులో ఆవాలు, మినప్పప్పు, పచ్చిశనగపప్పు, జీలకర్ర వేసి వేయించాలి. పోపు దినుసులు వేగిన తర్వాత, ఒక ఎండు మిరపకాయను తుంచి వేయాలి. తరువాత, చిన్న ముక్కలుగా కట్ చేసుకున్న ఒక పచ్చిమిర్చి,కొద్దిగా కరివేపాకు వేసి మంచిగా వేయించాలి. తర్వాత, ముందుగా వేయించి పెట్టుకున్న బెండకాయ ముక్కలు వేసి కలపాలి.

ఒక రెండు నిమిషాలు వేగిన తర్వాత, పొట్టు తీయకుండా కచ్చాపచ్చాగా దంచిన ఎనిమిది వెల్లుల్లి రెబ్బలు, రుచికి సరిపడా ఉప్పు వేసి కలపాలి. వెల్లుల్లి వేపుడుకు మంచి వాసనను, రుచిని ఇస్తుంది. తర్వాత ధనియాల పొడి వేసుకోవాలి. ఉప్పు కారం, ముందుగా వేయించిన పల్లీలు వేసుకోవాలి. ఐదు నిమిషాల తర్వాత స్టవ్ ఆఫ్ చేయాలి. అంతే బెండకాయ వేపుడు రెడీ.

10 నిమిషాల్లో చేసే స్వీట్..



కావలసిన పదార్థాలు: 1 కప్పు గోధుమ రవ్వ, 1 కప్పు తురిమిన బెల్లం, 4 కప్పులు నీళ్లు, 4 నుండి 5 టేబుల్ స్పూన్ల స్వచ్ఛమైన నెయ్యి, 2 టేబుల్ స్పూన్ల జీడిపప్పు , బాదం పలుకులు, 1 టేబుల్ స్పూన్ సన్నగా తరిగిన ఎండు కొబ్బరి ముక్కలు, గుప్పెడు పూల్ మఖానా, అర టీస్పూన్ యాలకుల పొడి
తయారీ విధానం: స్టవ్‌పై కుక్కర్ పెట్టి 1 టేబుల్ స్పూన్ నెయ్యి వేసి వేడిచేయాలి. నెయ్యి కాగిన తర్వాత జీడిపప్పు, బాదం పలుకులు వేసి వేయించాలి. అవి సగం వేగాక సన్నగా తరిగిన ఎండు కొబ్బరి ముక్కలు, గుప్పెడు పూల్ మఖానా వేసి మరో రెండు నిమిషాలు దోరగా వేయించి ఒక గిన్నెలోకి తీసుకుని పక్కన పెట్టుకోవాలి. అదే కుక్కర్‌లో మరో 2 టేబుల్ స్పూన్ల నెయ్యి వేసి వేడిచేయాలి. ఇందులో 1 కప్పు గోధుమ రవ్వను వేయాలి.మంటను మీడియం ఫ్లేమ్‌లో ఉంచి గరిటెతో కలుపుతూ రవ్వ మంచి గోల్డెన్ బ్రౌన్ రంగులోకి మారి కమ్మటి సువాసన వచ్చే వరకు సుమారు 10 నిమిషాలు వేయించాలి. రవ్వ చక్కగా వేగిన తర్వాత సరిగ్గా 3 కప్పుల నీళ్లు పోసి కలపాలి. కుక్కర్ మూతకు రబ్బర్, విజిల్ పెట్టి మీడియం మంటపై సరిగ్గా 3 విజిల్స్ రానిచ్చి స్టవ్ ఆఫ్ చేయాలి. రవ్వ ఉడికేలోగా.. పక్క స్టవ్‌పై గిన్నె పెట్టి 1 కప్పు తురిమిన బెల్లం, 1 కప్పు నీళ్లు పోయాలి. బెల్లం పూర్తిగా కరిగిన తర్వాత 1 నిమిషం పాటు మరిగించి స్టవ్ ఆఫ్ చేసి పక్కన ఉంచుకోవాలి తీగ పాకం అవసరం లేదు. కుక్కర్‌లోని ఆవిరి పూర్తిగా పోయిన తర్వాత మూత తీసి చూడాలి. రవ్వను వేలితో నొక్కి చూస్తే మెత్తగా ఉడికి ఉండాలి. ఇప్పుడు కరిగించిన బెల్లం నీటిని టీ జల్లెడతో వడకడుతూ కుక్కర్‌లోకి పోయాలి. స్టవ్ ఆన్ చేసి మీడియం మంటపై రవ్వ బెల్లం పాకాన్ని పీల్చుకునేలా కలుపుతూ ఉడికించాలి. ఉడుకుతున్న సమయంలో మధ్యమధ్యలో 3 సార్లు ఒక్కో టేబుల్ స్పూన్ చొప్పున నెయ్యి వేస్తూ కలపాలి. హల్వాలోని నీరంతా ఇంకిపోయి, పాన్ అంచుల నుండి నెయ్యి వదులుతూ ముద్దలా దగ్గరపడేంత వరకు ఉడికించాలి.

హల్వా చక్కగా దగ్గరపడ్డాక.. ముందుగా వేయించి పెట్టుకున్న జీడిపప్పు, బాదం, కొబ్బరి, ఫూల్ మఖానా పలుకులను వేయాలి. చివరగా అర టీస్పూన్ యాలకుల పొడి వేసి అంతా కలిసేలా ఒక్కసారి బాగా తిప్పి వెంటనే స్టవ్ ఆఫ్ చేయాలి. అంతే, నోరూరించే కమ్మటి 'గోధుమ రవ్వ హల్వా' సిద్ధం! ప్లేట్‌లో పెట్టి స్పూన్‌తో తుంచుతుంటే జెల్లీలా సాఫ్ట్‌గా ఉంటూ, నోట్లో వేస్తే నేతి పరిమళం, బెల్లం కమ్మదనంతో వెన్నలా కరిగిపోతూ అతిథులను అమితంగా మెప్పిస్తుంది!

గుప్పెడు చాలు..

వీటితో ఐదు రెట్లు ఎక్కువ..శక్తి



100 గ్రాముల పొద్దుతిరుగుడు పప్పు దాదాపు బాదం పప్పుకు సమానమైన శక్తిని, పోషకాలను అందిస్తుంది. ఇది చికెన్, మటన్ కంటే ఐదు రెట్లు ఎక్కువ బలాన్ని ఇస్తుంది. మానసిక ఆరోగ్యానికి విటమిన్ బి6 చాలా అవసరం. ఇది నరాల పనితీరును మెరుగుపరుస్తుంది. జీర్ణకోశ సంబంధిత సమస్యలు రాకుండా నిరోధిస్తుంది. ఎంజైములు, హార్మోన్‌లు సమృద్ధిగా ఉత్పత్తి అవ్వడానికి దోహదపడుతుంది. రక్తం ఉత్పత్తికి కూడా విటమిన్ బి6 కీలకం. మనం తినే దంపుడు బియ్యం, మిల్లెట్స్ వంటి వాటిలో బి6 ఉన్నప్పటికీ, ఉడికించడం వల్ల కొంత నష్టపోవచ్చు. అయితే, పొద్దుతిరుగుడు పప్పును నానబెట్టి తినడం వల్ల విటమిన్ బి6 నశించకుండా పూర్తిగా శరీరానికి అందుతుంది.

యవ్వనంగా ఎక్కువ కాలం ఉండటానికి, చర్మం ముడతలు పడకుండా నిరోధించడానికి, స్ట్రెచ్ మార్క్స్ త్వరగా రాకుండా ఉండటానికి విటమిన్ ఈ అత్యంత కీలకం. ఇది శరీరాన్ని జబ్బుల బారి నుండి రక్షించడానికి కూడా సహాయపడుతుంది. ఒక రోజుకు 15 మిల్లీగ్రాముల విటమిన్ ఈ అవసరం కాగా, బాదం పప్పులో 28 మిల్లీగ్రాములు, పొద్దుతిరుగుడు పప్పులో 35 మిల్లీగ్రాములు ఉంటుంది. చాలా మంది తారలు యవ్వనంగా కనిపించడానికి విటమిన్ ఈ క్యాప్సూల్స్, లోషన్స్ ఉపయోగిస్తుంటారు.
శరీరానికి అవసరమైన అనేక ఖనిజాలలో మెగ్నీషియం ఒకటి. ఈ మధ్య కాలంలో చాలా మందిలో మెగ్నీషియం లోపం కనిపిస్తుంది. పొద్దుతిరుగుడు పప్పు మెగ్నీషియం లోపాన్ని నివారించి, ఈ ఖనిజాన్ని సమృద్ధిగా అందిస్తుంది.



మెగ్నీషియం కోసం కూడా ఇది నంబర్ వన్ ఆహారంగా చెప్పవచ్చు.
ఉదయం నీటిలో వేసి సాయంత్రం పండ్లతో పాటు డిన్నర్‌లో తీసుకోవచ్చు. లేదా రాత్రి నానబెట్టి ఉదయం అల్పాహారంలో మొలకలతో పాటు తినవచ్చు. నానబెట్టడం వల్ల జీర్ణం సులువు అవుతుంది. పోషకాలు శరీరానికి పూర్తిగా అందుతాయి. ప్రయాణాలలో నానబెట్టడం సాధ్యం కాకపోతే, శాండ్ రోస్టెడ్ విత్తనాలను తీసుకోవచ్చు. బరువు తగ్గాలనుకునేవారు తక్కువ మోతాదులో, బరువు పెరగాలనుకునేవారు కాస్త ఎక్కువ రోజుకు 25-40 గ్రాములు తీసుకోవచ్చు

6న దిల్‌సుఖ్‌నగర్‌లో వేగా జ్యువెలర్స్ షోరూమ్ ప్రారంభం







హైదరాబాద్ బ్యూరో, (సింగిడి): వేగా జ్యువెలర్స్ తన ఏడో, అతిపెద్ద షోరూమ్‌ను నవంబర్ 6న దిల్‌సుఖ్‌నగర్‌లో ప్రారంభించనుంది. 17 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ షోరూమ్ ప్రారంభ తేదీ ప్రకటన కార్యక్రమంలో నటీమణులు స్రవంతి చొక్కారపు, దివి, కామాక్షి భాస్కర్ల, మిస్ ఇండియా తెలంగాణ ఊర్మిళ చౌహాన్ పాల్గొన్నారు. ప్రారంభోత్సవం సందర్భంగా బంగారు ఆభరణాలపై 2.99 శాతం నుంచి వేస్టేజ్ ఛార్జీలు, మేకింగ్ ఛార్జీలు లేకుండా ప్రత్యేక ఆఫర్లు ప్రకటించారు. లక్కీ డ్రా ద్వారా 100 మందికి ఒక్కొక్కరికి 5 గ్రాముల చొప్పున మొత్తం 500 గ్రాముల బంగారం అందించనున్నట్లు సంస్థ తెలిపింది. ఈ ఆఫర్లు నవంబర్ 30 వరకు అమల్లో ఉంటాయని వెల్లడించింది.

కోటగల్లి మాల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగ

నిజామాబాద్ ప్రతినిధి, (సింగిడి): నిజామాబాద్ నగరం లోని కోటగల్లి మాల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నాడు బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. కోటగల్లి మాల సంఘం నుంచి ప్రారంభమైన బోనాలు మొదట పోత లింగయ్య గుడి బయలుదేరి తర్వాత కోట గల్లి లోని మైసమ్మ గుడి చివరగా పోచమ్మ గల్లి లోని పోచమ్మ గుడి వరకు చేరింది. ఈ సందర్భంగా కోటగల్లి మాల సంఘం అధ్యక్షులు నల్ల ప్రసాద్, ప్రధాన కార్యదర్శి సక్కీ సతీష్ మాట్లాడుతూ పంటలు చేతికి వచ్చిన తర్వాత జరుపుకునే తొలి పండుగ బోనాల పండుగ అని అన్నారు. గతంలో అంటువ్యాధులు వ్యాపించినప్పుడు అమ్మవారి ఆగ్రహం వల్లే ఇవి వచ్చాయని నమ్మి ఆమెను శాంతింపజేయడానికి బోనాలు సమర్పించేవారని తెలిపారు. అమ్మవారిని వేడుకునేందుకు బోనాలు తీసామని వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి చెక్క సాగర్, ముఖ్య సలహాదారులు సుంకరి నారాయణ, నాయకులు నల్ల రాజారావు, సక్కీ శేఖర్, నల్ల గంగాధర్, తాటి పోచయ్య, సుంకరి అబ్బయ్య, సక్కి వేణు, సాధు వినోద్ తదితరులు పాల్గొన్నారు.



బడంగ్‌పేట్ సర్కిల్‌లో అభివృద్ధి కి రూ.44.90 కోట్లతో, 57 పనులకు ఆమోదం

రాజేంద్రనగర్, నవంబర్ 02 (సింగిడి): గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ శంషాబాద్ జోనల్ పరిధిలోని బడంగ్‌పేట్ సర్కిల్‌లో అభివృద్ధి పనులు,స్థానిక ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించే లక్ష్యంతో జీహెచ్ఎంసీ యంత్రాంగం భారీగా నిధులు మంజూరు చేసింది. బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలో మొత్తం 44.90 కోట్ల వ్యయంతో చేపట్టనున్న 57 అభివృద్ధి పనులకు అధికారికంగా ఆమోదం లభించింది. జీహెచ్ఎంసీలో విలీనమైన పూర్వపు కార్పొరేషన్ల పరిధిలోని కాలనీలకు రవాణా, పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాలను మరింత పటిష్టం చేసేందుకు అధికారులు ప్రణాళికలు రూపొందించారు. ఇందులో భాగంగా పూర్వపు బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 17 కాలనీల్లో రూ. 15 కోట్ల వ్యయంతో మొత్తం 30 అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. పూర్వపు మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 30 కాలనీల్లో రూ. 29.90 కోట్ల భారీ నిధులతో 27 పనులను నిర్వర్తించనున్నారు.

మౌలిక వసతులే ధ్యేయంగా..

ఈ ప్రత్యేక నిధులతో ఆయా కాలనీల రూపురేఖలు మారనున్నాయి. ప్రధానంగా సీసీ రోడ్లు, బీటీ రోడ్ల నిర్మాణం, మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు, వర్షపు నీరు నిలవకుండా స్ట్రామ్ వాటర్ కాలువల నిర్మాణం చేపట్టనున్నారు. అలాగే ప్రజల ఆహ్లాదం కోసం కాలనీల్లో పార్కుల అభివృద్ధికి కూడా పెద్దపీట వేశారు. ఈ పనులన్నీ అత్యున్నత నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, ఎటువంటి జాప్యం జరగకుండా సకాలంలో పూర్తి చేసేలా అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభించనున్నారు. ఈ మౌలిక వసతుల కల్పనతో బడంగ్‌పేట్ సర్కిల్ ప్రజల చిరకాల కోరిక నెరవేరనుండగా, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వ్యర్థాల నిర్వాహణ అంటే రీసైక్లింగ్ పర్యావరణ పరిరక్షణ, ప్రజారోగ్యం కాపాడుట

- ఏరా ఐస్ సిటీస్ ఫోరం 2026 ఢిల్లీ సదస్సులో ఎమ్మెల్యే కేపీ వివేకానంద





కుత్బుల్లాపూర్, నవంబర్ 02 (సింగిడి): వ్యర్థాల నిర్వహణ అంటే కేవలం వ్యర్థాలను ఒక చోట నుంచి మరోచోటికి తరలించడం కాదని, వ్యర్థాల ఉత్పత్తిని తగ్గించడం, రీసైక్లింగ్, పర్యావరణ పరిరక్షణ, ప్రజల ఆరోగ్యం కాపాడడం ప్రధానమని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ తెలిపారు. ఢిల్లీలో జరిగిన 2026 ఎరైజ్ సిటీస్ ఫోరం సదస్సులో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్ – గాగిల్లాపూర్ లోని పర్యావరణ ఆందోళనపై ప్రస్తావించారు. ఇటీవల ఢిల్లీలో నిర్వహించిన 2026 ఎరైజ్ సిటీస్ ఫోరం సదస్సులో తెలంగాణ శాసనసభ్యులుగా ప్రాతినిధ్యం వహించిన ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ వ్యర్థాల నిర్వాహణ,ఉత్పత్తిని తగ్గించడం, రీసైక్లింగ్ వంటి అంశాలపై ప్రస్తావించారు. హైదరాబాద్ ఘన వ్యర్థాల నిర్వాహణ సమస్యలను ప్రస్తావిస్తూ, ప్రత్యేకంగా జవహర్‌నగర్, దుండిగల్--గాగిల్లాపూర్‌లలో ఏర్పడుతున్న పర్యావరణ ఆందోళనలను పేర్కొన్నారు. వ్యర్థాల నిర్వహణ కేవలం వ్యర్థాలను ఒక చోట నుంచి ఇంకొక చోటకు తరలించడం కాదని, వ్యర్థాల ఉత్పత్తిని తగ్గించడం, రీసైక్లింగ్, పర్యావరణ పరిరక్షణ, ప్రజల ఆరోగ్యంపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. రాంకీకి సంబంధించిన వ్యర్థాల నిర్వాహణ కేంద్రాలపై వస్తున్న పర్యావరణ ఆందోళనలను ప్రస్తావిస్తూ, స్వతంత్ర పర్యావరణ తనిఖీలు, గాలి,నీటి నాణ్యతపై శాస్త్రీయ పరీక్షలు, లీచేట్ సమర్థవంతంగా నిర్వహణ, వ్యర్థాల అవశేషాల సురక్షిత పారవేత తప్పనిసరిగా జరగాలన్నారు. పర్యావరణహితమైన వంటి వాటి వైపుగా కాకుండా ఉల్లంఘనలు జరిగినట్లయితే ఉల్లంఘనలు నిర్ధారితమైన చోట, బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు కాలపరిమితితో కూడిన కార్యాచరణ అమలు చేయాలని సూచించారు. హైదరాబాద్‌లో ఎదురవుతున్న సమస్యల నుంచి ఇతర నగరాలు పాఠాలు నేర్చుకునేలా, "భారత్ టు అంతాల్యాసి ఓపి 31 (జ్యూ31)కార్యక్రమంలో ఢిల్లీ డిక్లరేషన్‌లో ఆచరణాత్మక సూచనలు చేర్చాలని కోరారు. ప్రజాప్రతినిధులు, జాతీయ మరియు అంతర్జాతీయ వేదికల్లో పాల్గొని తమ ప్రాంత ప్రజలకు సంబంధించిన సమస్యలను ప్రస్తావించడం ఎంతో ముఖ్యమన్నారు. నగరాల వ్యర్థాలను ఒక చోటు నుంచి ఇంకొక చోటికి తరలించడం మాత్రమే కాకుండా, వ్యర్థాల ఉత్పత్తిని తగ్గించి, వనరులను తిరిగి వినియోగంలోకి తీసుకురావాలని, పర్యావరణాన్ని, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు. ఢిల్లీ డిక్లరేషన్ ద్వారా స్పష్టమైన కార్యాచరణ రూపొందించాలని, పారదర్శక పాలన, బాధ్యతాయుతమైన వ్యర్థాల నిర్వహణ కోసం స్పష్టమైన కార్యాచరణ తీసుకురావాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పిలుపునిచ్చారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో వికలత్వ నిర్ధారణ కేంద్రం

క్యాన్సర్ వార్డును సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్



వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 02 (సింగిడి): జిల్లా కేంద్రం వికారాబాద్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలోని వికలత్వ నిర్ధారణ కేంద్రం మరియు క్యాన్సర్ వార్డును జిల్లా అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ గురువారం సందర్శించి, అక్కడ రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా వికలత్వ నిర్ధారణ కేంద్రంలో దివ్యాంగులకు నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు, నిర్ధారణ ప్రక్రియ, వారికి అందిస్తున్న సేవల గురించి సంబంధిత వైద్యులను అడిగి తెలుసుకున్నారు. దివ్యాంగులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అవసరమైన సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం క్యాన్సర్ వార్డును సందర్శించి, చికిత్స పొందుతున్న రోగుల పరిస్థితి, వారికి అందుతున్న వైద్య సేవలు, వార్డులో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. రోగులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు, వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని వైద్యులు, ఆసుపత్రి సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో అధికారులు, వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శుభోత్, ఈఈ పి ఆర్ ఉమేష్, వైద్యులు, సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్... తరలింపు హామీ పై కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

- డంపింగ్ యార్డ్ విషయంపై బిజెపి వైఖరిని స్పష్టం చేయాలి
- రాజకీయ లబ్ధి కోసమే ఈటల రాజేందర్ పాదయాత్ర
- జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్



జవహర్‌నగర్, నవంబర్ 02 (సింగిడి): మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ లో నెలకొని ఉన్న డంపింగ్ యార్డ్ తరలింపు హామీపై కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని డంపింగ్ యార్డ్ విషయంలో బిజెపి వైఖరిని స్పష్టం చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ డిమాండ్ చేశారు. గురువారం దమ్మాయిగూడలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ హాజరై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడిగా గెలిచిన ఈటల రాజేందర్ జవహర్ నగర్ ప్రజలకు డంపింగ్ యార్డ్ కాలుష్యం నుంచి విముక్తి కల్పించాల్సింది పోయి రాజకీయ ప్రయోజనాల కోసమే పాదయాత్రలు చేస్తున్నారని విమర్శించారు. గతంలో రాష్ట్ర మంత్రిగా పనిచేసిన సమయంలో డంపింగ్ యార్డ్ తరలింపు పై ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. జవహర్ నగర్ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు ఎన్నో ఏళ్లుగా కాలుష్యంతో ఇబ్బందులు పడుతున్నా ప్రజల సమస్యను పరిష్కరించేందుకు ఇప్పటివరకు ఏం చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారానికి కట్టుబడి ఉందని కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నుంచి అవసరమైన అనుమతులు సహకారం తీసుకురావాల్సిన బాధ్యత ఎంపీగా ఈటల రాజేందర్ పై ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సింది పోయి కాంగ్రెస్ పై విమర్శలు చేయడం ఎంతవరకు సబబు అని నిలదీశారు. జవహర్ నగర్ ప్రజల ఆరోగ్యం పర్యావరణ పరిరక్షణకు బాధ్యత వహిస్తూ డంపింగ్ యార్డ్ తరలింపుపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక ప్రకటించాలని కోరారు. రాజకీయ విమర్శలకు పరిమితం కాకుండా సమస్య పరిష్కారం కోసం చిత్తశుద్ధితో పనిచేయాలని ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీసీసీ సభ్యులు, మేడ్చల్ నియోజకవర్గ డివిజన్ల అధ్యక్షులు, మున్సిపాలిటీ అధ్యక్షులు, దమ్మాయిగూడ కాంగ్రెస్ శ్రేణులు, జవహర్ నగర్ కాంగ్రెస్ శ్రేణులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, సీనియర్ నాయకులు కల్లేపల్లి సదానంద్, బూడిద వెంకటేష్, ఎర్రగుడ్ల వెంకటేశ్వర్లు, గజ్వేల్ శంకర్, సత్యం, బల్లి శ్రీనివాస్ గుప్తా, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా, మాజీ కార్పొరేటర్లు కుతాడి సాయి, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, పార్టీ శ్రేణులు ప్రజాప్రతినిధులు దమ్మాయిగూడ జేఏసీ సభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలి



కుత్బుల్లాపూర్, నవంబర్ 02 (సింగిడి): నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకొని ఎల్ని నో విపత్కర పరిస్థితి నుండి సురక్షితంగా బయటపడదామంటూ సూరారం ఎక్స్ రోడ్డు వరకు సామాజిక సేవా కార్యకర్త కోలా రవీందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నార్త్ సిటీ హై స్కూల్ విద్యార్థులతో కలిసి భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వర్షపు నీటిని కాపాడాలని, ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని, ఇంకుడు గుంత ఉంటేనే బోరు వేయడానికి అనుమతి ఇవ్వాలని అధికారులను కోరారు. బోరు నుండి వచ్చే నీరు వృధాగా బయటకు పోకుండా భూమిలో ఇంకిపోయే విధంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వీటిని పొదుపుగా వాడుకుంటే భవిష్యత్ తరాలకు నీటి కొరత ఏర్పడకుండా ఉంటుందని ప్లే కార్డ్స్ ప్రదర్శిస్తూ స్లోగన్లు చెప్పుతూ ర్యాలీ నిర్వహించారు. నీటిని వృధా చేయరాదు అంటూ నినాదాలు చేస్తూ ఊరేగింపుగా ర్యాలీ నిర్వహించి స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సామాజిక సేవా కార్యకర్త కోలా రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ బంధువులు మన ఇండ్లకు వచ్చినప్పుడు వారికి వడ్డించే భోజనాలను పేపర్ ప్లేట్లలో కాకుండా మోదుగ ఆకులతో తయారుచేసిన విస్తరాకులలో కానీ ప్రకృతి సిద్ధమైన అరటి ఆకులలో కానీ వడ్డించి వారి ఆరోగ్యాలను కాపాడాలని సూచించారు. స్నానాలు చేసే సమయంలో మగ్గులతో ఒంటిపై నీరు పోసుకుంటే సగం నీరు వృధాగా పోతుందని చిన్నచిన్న డబ్బాలు తీసుకొని స్నానం చేస్తే సగం పగటి నీటితోనే స్నానం శుభ్రంగా చేసుకోవచ్చని అవగాహన కల్పించారు. ఇంకుడు గుంతలు ఉంటేనే నూతనంగా నిర్మించే బహుళ అంతస్తుల భవనాలకు, బ్యాంకులు రుణాలు ఇవ్వాలని, ప్లాట్లు ఇల్లు రిజిస్ట్రేషన్ చేయాలని, విద్యార్థులు ర్యాలీలో నినదించారు. ఈ కార్యక్రమంలో సిఎంసి అధికారిని, పాఠశాల డ్రైవర్స్, తదితరులు పాల్గొన్నారు.



కీసర నవంబర్ 02 (సింగిడి): కీసర గ్రామానికి చెందిన గంధామల అజయ్ అదృశ్యమై 60 రోజులు గడిచినా ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యులు ఆవేదన చెందుతున్నారు. పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసినప్పటికీ సమాచారం లభించకపోవడంతో కీసర మండల సామాజిక సేవా కార్యకర్త తుడుం శ్రీనివాస్, అజయ్ తల్లిదండ్రులు, చెల్లెలు, నానమ్మను మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ వద్దకు తీసుకెళ్లారు. కుటుంబ సభ్యుల ఆవేదనను విన్న ఎంపీ వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి అజయ్ ఆచూకీ కోసం దర్యాప్తును వేగవంతం చేయాలని ఆదేశించారు. అజయ్ క్షేమంగా తిరిగి రావాలని ఆకాంక్షిస్తూ స్పందించిన ఎంపీ ఈటల రాజేందర్ కి అజయ్ తండ్రి శంకర్, తుడుం శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

గంధామల అజయ్ 60 రోజులుగా అదృశ్యం..

ఎంపీ ఈటల రాజేందర్‌కు కుటుంబ సభ్యుల వేడుకోలు

ఉద్యాన పంటల సంరక్షణపై రైతులకు అవగాహన

- నీటి పొదుపు, డ్రిప్ ఇరిగేషన్‌తో పంటలకు సమర్థవంతంగా నీటి సరఫరా
- మల్చింగ్ విధానాన్ని ప్రోత్సహించేందుకు ఎకరానికి రూ.8,000 సబ్సిడీ
- జిల్లా ఉద్యాన శాఖ అధికారి సోమేశ్వరరావు



సంగారెడ్డి బ్యూరో , నవంబర్ 02 (సింగిడి): తక్కువ వర్షపాతం నమోదవుతున్న ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో ఉద్యాన పంటలను సంరక్షించుకోవడం, నీరు మరియు ఎరువులను సమర్థవంతంగా వినియోగించుకోవడంపై రైతులకు అవగాహన కల్పించేందుకు ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో కోహీర్ మండలం వెంకటాపూర్ రైతు వేదికలో అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యంగా ఆయిల్ పామ్, ఆలు పంటలు సాగు చేస్తున్న రైతులకు పంటల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన శాఖ అధికారి సోమేశ్వరరావు మాట్లాడుతూ, తక్కువ వర్షపాతం పరిస్థితుల్లో రైతులు నీటిని పొదుపుగా వినియోగించుకుంటూ, పంటలకు అవసరమైన నీటిని సకాలంలో అందించాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సూక్ష్మ సేద్య పథకాలను సద్వినియోగం చేసుకొని, డ్రిప్ ఇరిగేషన్ ద్వారా నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. పంటల సాగులో మల్చింగ్ విధానాన్ని అవలంబించడం ద్వారా నేలలో తేమను కాపాడుకోవడంతో పాటు పంటల పెరుగుదలకు అనుకూల పరిస్థితులు కల్పించవచ్చని వివరించారు. మల్చింగ్ విధానాన్ని ప్రోత్సహించేందుకు అర్హులైన రైతులకు ఎకరానికి రూ.8,000 చొప్పున సబ్సిడీ అందిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా కూరగాయల నారును సబ్సిడీపై అందిస్తున్నట్లు పేర్కొన్నారు. జహీరాబాద్ సహాయ వ్యవసాయ సంచాలకులు వైద్యనాథ్ మాట్లాడుతూ, ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో నీటి యాజమాన్యంతో పాటు ఎరువుల యాజమాన్యానికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఉద్యాన శాఖ అధికారులు సూచించే పంటల వారీ సలహాలను పాటిస్తూ, పంట అవసరాలకు అనుగుణంగా నీరు, ఎరువులను వినియోగించుకోవాలని, తక్కువ వర్షపాతం కారణంగా పంటలకు నష్టం వాటిల్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ డివిజన్ ఉద్యాన శాఖ అధికారులు పండరి, కోహీర్ ఉద్యాన శాఖ అధికారి సునీత, వ్యవసాయ అధికారి నవీన్, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రశాంత్, జహీరాబాద్ ఉద్యాన విస్తరణ అధికారులు విట్టల్, రవీందర్, శైలజ, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

మహా పాదయాత్రకు మూడవ రోజు సంఘీభావం తెలిపిన మాజీ కార్పొరేటర్ క్యాంనం రాజ్యలక్ష్మి



మల్కాజిగిరి, నవంబర్ 02 (సింగిడి): జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్‌ను తరలించాలనే డిమాండ్‌తో గత మూడు రోజులుగా మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ చేపట్టిన మహాపాదయాత్రలో మూడవ రోజు వినాయక నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ క్యానం రాజలక్ష్మి పాల్గొన్నారు. డంపింగ్ యార్డ్ తరలింపు కోసం చేపట్టిన ఈ పాదయాత్రకు ఆమె తన మద్దతును కొనసాగిస్తూ సంఘీభావం తెలియజేశారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ సమస్యకు పరిష్కారం చూపాలనే డిమాండ్‌తో సాగుతున్న ఈ యాత్రలో క్యానం రాజలక్ష్మి పాల్గొనడం ప్రాధాన్యతను చాటుతూ వరుసగా మూడు రోజుల పాటు పాదయాత్రలో పాల్గొంటూ సమస్య పరిష్కారానికి తన మద్దతును తెలియజేయడం జరుగుతుందని తెలిపారు.

రాజ్యాధికారంతోనే బహుజనుల జీవితాల్లో వెలుగు బీఎస్పీ



వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 02 (సింగిడి): దశాబ్దాలుగా సామాజిక, రాజకీయ, ఆర్థిక సమానత్వం కోసం పోరాడుతున్న బహుజనుల జీవితాల్లో నిజమైన మార్పు రావాలంటే కేవలం రాజకీయ అధికారం ద్వారానే సాధ్యమని బహుజన్ సమాజ్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ సయ్యద్ అమీర్, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు కట్టెల మల్లేశం అన్నారు. జిల్లా పరిధిలోని తాండూరు పట్టణంలోని బీఎస్పీ కార్యాలయంలో ఆ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కృష్ణయ్య గౌడ్ అధ్యక్షతన విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడంతోపాటు, కొడంగల్ అసెంబ్లీ మాజీ ఇంచార్జ్ డాక్టర్ వెంకటేశ్వర్లు ఆకాలమృతి చెందడంతో ఆయనకు సంతాపంగా సమావేశం మౌనం పాటించింది. అనంతరం ముఖ్య అతిథులుగా హాజరైనా నాయకులు సయ్యద్ అమీర్, కట్టెల మల్లేశం మాట్లాడుతూ రాజకీయ అధికారంతోనే అనాదిగా దుర్భరమైన జీవితాలను వెల్లదీస్తున్న బహుజనుల సమస్త సమస్యల పరిష్కారానికి ఒకే ఒక్క మాస్టర్ కీ అంబేద్కర్ ఆశయాలను అమలు చేయడమేనని అన్నారు. ఈ లక్ష్యసాధన కోసం బీఎస్పీ నిరంతరం కృషి చేస్తోందన్నారు. బహుజనులు కేవలం ఓటు బ్యాంకుగానే మిగిలిపోకుండా, పాలకుల స్థానంలో కూర్చున్నప్పుడే వారి సంక్షేమం, ప్రగతి పరిపూర్ణమవుతాయని అన్నారు. రాజకీయ అధికారం లభించినప్పుడు ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు సమాజంలో వివక్షతకు గురవుతున్న వర్గాలకు సామాజిక హోదా, ఆత్మగౌరవం లభిస్తాయన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో ఖాళీల భర్తీతో పాటు, బహుజన యువతకు స్వయం ఉపాధి పథకాలు, పరిశ్రమల స్థాపనకు ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. పేదలు, భూమి లేని నిరుపేద బహుజనులకు సాగుభూమి, నివాస స్థలాల పంపిణీ చేయాలని, ఇది బహుజనుల కుటుంబాలలో స్థిరమైన ఆర్థిక భద్రతను తెస్తుందని అభిప్రాయపడ్డారు. అణచివేతకు గురవుతున్న వర్గాల రక్షణ కోసం ఉన్న చట్టాలను సమర్థవంతంగా అమలు చేసి, అట్రాసిటీల నివారణ, మహిళల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి, శాంతిభద్రతలను పటిష్టం చేయాలన్నారు. కేవలం సంక్షేమ పథకాలు, తాత్కాలిక హామీల వల్ల బహుజనుల సమస్యలు శాశ్వతంగా పరిష్కారం కావని, స్వయంపాలన, చట్టసభల్లో సరైన భాగస్వామ్యం లభించినప్పుడే విధాన నిర్ణయాలలో బహుజనుల స్వరానికి ప్రాతినిధ్యం దక్కుతుందన్నారు. ఉత్తరప్రదేశ్‌లో బీఎస్పీ అధికారంలో ఉన్న సమయంలో అమలు చేసిన అనేక విప్లవాత్మక సంక్షేమ, సామాజిక కార్యక్రమాలే దీనికి నిదర్శనమన్నారు. ఈ నేపథ్యంలో బహుజన వర్గాలు ఓటు హక్కు ప్రాధాన్యతను గుర్తించి, స్వయంపాలన దిశగా అడుగులు వేయాలని వారు పిలుపునిచ్చారు.

నియోజకవర్గ కమిటీ ఎన్నిక

ఈ సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ తాండూర్ నియోజకవర్గ కమిటీని ఎన్నుకున్నారు. ఇంచార్జీలుగా నవీన్ యాదవ్, కృష్ణయ్య గౌడ్, అధ్యక్షులుగా మ్యాతరి అనిల్ కుమార్, ఉపాధ్యక్షులుగా టిప్పర్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా ఎర్ర అనిల్, కార్యవర్గ సభ్యులుగా అడికె మల్లేష్, బహుజన వాలంటీర్ ఫోర్స్ కన్వీనర్ గా ఎం.శ్యామ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

పౌర మౌలిక సదుపాయాలు, అభివృద్ధి పనులు

సమీక్షకు క్షేత్రస్థాయి తనిఖీ

నిర్వహించిన సిఎంసి కమిషనర్ సృజన



కుత్బుల్లాపూర్, నవంబర్ 02 (సింగిడి): సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ జి. సృజన ఐఏఎస్, కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ ఐఏఎస్ తో కలిసి కీలకమైన పౌర మౌలిక సదుపాయాలు,అభివృద్ధి పనులను సమీక్షించడానికి గాజులరామారం సర్కిల్-57 లో క్షేత్రస్థాయి తనిఖీ నిర్వహించారు. మల్లారెడ్డి హాస్పిటల్ నుండి పెద్ద చెరువు వరకు జరుగుతున్న వరద నీటి కాలువ (స్టార్మ్ వాటర్ డ్రైన్) నిర్మాణ పనులను కమిషనర్ తనిఖీ చేశారు. వర్షాకాలం ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ పనుల వేగాన్ని మరింత పెంచి, త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గాజులరామారం జంక్షన్ నుండి మహాదేవపురం జంక్షన్ వరకు ప్రతిపాదించిన రోడ్డు విస్తరణ పనుల పురోగతిని ఆమె పరిశీలించారు. ఈ మార్గంలో అడ్డంకిగా ఉన్న విద్యుత్ స్తంభాల తొలగింపు (షిఫ్టింగ్) పనులను అత్యంత వేగంగా పూర్తి చేయాలని, ఆ వెంటనే రోడ్డు విస్తరణ పనులను ప్రారంభించాలని స్పష్టం చేశారు. మహాదేవపురం జంక్షన్ నుండి సిక్కు బస్తీ వరకు నిర్మాణంలో ఉన్న సీసీ రోడ్డు పనులను కమిషనర్ సందర్శించారు. ఈ పనులను వీలైనంత త్వరగా ముగించాలని ఆదేశించడంతో పాటు, రోడ్డు మార్గంలో ఉన్న ఆక్రమణలను వెంటనే క్లియర్ చేయాలని టౌన్ ప్లానింగ్ విభాగానికి కఠిన ఆదేశాలు జారీ చేశారు.ప్రజా సౌకర్యార్థం చేపడుతున్న ఈ పనుల్లో ఎలాంటి జాప్యం జరగకూడదని, నిర్దేశిత గడువులోగా పనులన్నీ పూర్తి కావాలని కమిషనర్ అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గాజులరామారం సర్కిల్ ఉప కమిషనర్ యు .వెంకట్ రాములు, గోవర్ధన్ గౌడ్ ఈ ఈ, ఇఎ.జుజు ((ఎస్ డబ్ల్యూ ఎం) నిఖిల్ రెడ్డి డిప్యూటీ ఈఈ , ఏసిపి సుమిత్ర, డిప్యూటీ ఈ (ఇంజనీరింగ్) మహదేవ్ అనురాగ్, ఎలెక్ట్రికల్ డిప్యూటీ ఈ ఈ లావణ్య, యు బి డి మేనేజర్ విజయరాణి, సంబంధిత అధికారులు, సర్కిల్ సిబ్బంది హాజరయ్యారు .

భ్రుంగి జూనియర్ కళాశాలలో పొక్సో చట్టంపై అవగాహన



వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 02 (సింగిడి): జిల్లా కేంద్రంలోని ఏసీఆర్ భృంగి కళాశాలలో పొక్సో కేసుపై అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఆర్. శాంతిలత హాజరై అవగాహన కల్పించారు. డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ వికారాబాద్, సురక్షిత్ బచ్పన్ అభియాన్ లో భాగంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు అందరూ చట్టాల పైన అవగాహన కలిగి ఉండాలని డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. మైనర్లు వాహనాలు నడపరాదన్నారు. మైనర్లపై జరిగే లైంగిక వేధింపులకు, దాడులకు పాల్పడిన వారి పైన ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేయబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఎం శ్రీనివాస్, డైరెక్టర్ కుమారస్వామి, శివప్రసాద్, కళాశాల ప్రిన్సిపల్ మహేందర్ రెడ్డి, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

కాలనీల సర్వతో ముఖాభివృద్ధికై రాజీలేని కృషిని కొనసాగిస్తాం

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా, నవంబర్ 02 (సింగిడి): ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా కాప్రా సర్కిల్ వాసవి శివనగర్, వైష్ణవి ఎన్‌క్లేవ్‌లో రూ. 3 కోట్ల 13 లక్షల వ్యయంతో చేపడుతున్న అభ

పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్



సూర్యాపేట ప్రతినిధి నవంబర్ 02 (సింగిడి):అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ అన్నారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిర్దిష్ట గడువు తేదీలోగా ఫారం 18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని రానున్న శాసనమండలి కట్టబద్దుల నియోజకవర్గ ఎన్నికల నేపథ్యంలో ఓటరు జాబితా సవరణ ప్రక్రియను ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చేపడుతుందని తెలిపారు. 2023 అక్టోబర్ 31 నాటికి గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుండి డిగ్రీ పూర్తి చేసి ఉండాలని అన్నారు. నవంబర్ 6 చివరి తేదీ కాగా తెలంగాణ ముఖ్య ఎన్నికల అధికారి వెబ్సైట్ ద్వారా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు..రాజకీయ పార్టీల ప్రతినిధులు పట్టభద్రుల సంఘాలు, విద్యా ఉద్యోగ సంఘాలు ప్రజాప్రతినిధులు ఓటర్ నమోదు పై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. దరఖాస్తుల పరిశీలన క్షేత్రస్థాయి ధ్రువీకరణ పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం పై నిరంతర పర్యవేక్షణ ఉంటుందని ఓటర్ నమోదు ప్రక్రియ పై సందేహాలు అభ్యంతరాలు ఫిర్యాదులు ఉంటే సంబంధిత ఎన్నికల నమోదు అధికారి సహాయ ఎన్నికల నమోదు అధికారి కార్యాలయాలను సంప్రదించాలని అన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్, నవంబర్ 02 (సింగిడి):శంషాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మున్ని అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. మండల సర్వసభ్య సమావేశంలో గ్రామాల అభివృద్ధి, మౌలిక వసతులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరుపై సుదీర్ఘంగా చర్చించారు.

అభివృద్ధి పనులపై ప్రత్యేక సమీక్ష

ఈ సమావేశంలో మండలంలోని వివిధ గ్రామాల అభివృద్ధి పనుల ప్రగతిని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అధికారులతో సమీక్షించారు. ప్రధానంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలైన తాగునీటి సరఫరా, విద్యుత్ అంతరాయాలు, రోడ్ల నిర్మాణం, మరమ్మతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ప్రజల నుండి వస్తున్న విజ్ఞప్తులను పరిశీలించి, వాటిని సత్వరమే పరిష్కరించాలని సూచించారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి చేరేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన గ్రాడ్యుయేట్స్ పట్టభద్రుల ఓటును నమోదు చేసుకోవాలి

తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీరామ్ ఉపేందర్

పట్టభద్రుల (గ్రాడ్యుయేట్స్) ఎమ్మెల్సీ ఓట్ల నమోదుకు శిబిరం ఏర్పాటు



మల్కాజిగిరి, నవంబర్ 02 (సింగిడి): మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు త్వరలో జరగబోయే హైదరాబాద్-రంగారెడ్డి- మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల (గ్రాడ్యుయేట్స్) ఎమ్మెల్సీ ఓట్ల నమోదు కు సంబంధించి ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ గ్రాడ్యుయేట్స్ కొరకు మల్కాజిగిరి లో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీరామ్ ఉపేందర్ అన్నారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ శుక్రవారం సుమారుగా 11 మందికి పైగా ఓటు నమోదు చేసుకున్నారని, నంబర్ 6 వరకు టైం ఉన్నది కావున అర్హులైన గ్రాడ్యుయేట్స్ ప్రతి ఒక్కరు పట్టబద్రుల ఓటును నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి బిఆర్ఎస్ పార్టీ నాయకులు నీలం సతీష్, శ్రీకాంత్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

అసోసియేషన్ విజ్ఞప్తికి స్పందించిన మున్సిపల్ అధికారులు

ఆదర్శనగర్ కాలనీలో పిచ్చి మొక్కలు, చెట్ల తొలగింపు

కమిషనర్ నిరంజన్ చొరవతో పారిశుధ్య పనులు.. కాలనీవాసులకు ఊరట



వనపర్తి ప్రతినిధి, నవంబర్ 02 (సింగిడి): వనపర్తి మున్సిపల్ అధికారులు చిట్యాల రోడ్డులోని డబుల్ బెడ్రూం ఆదర్శ నగర్ కాలనీలో పారిశుధ్య పనులు చేపట్టి ప్రజలకు ఊరట కల్పించారు. కాలనీలో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు, చెట్లతో పాటు చెత్తాచెదారాన్ని శుక్రవారం మున్సిపాలిటీ జెసిబీ సహాయంతో తొలగించారు. కాలనీలోని బ్లాకుల మధ్య పిచ్చి మొక్కలు, చెట్లు విపరీతంగా పెరగడంతో పాములు, తేళ్లు సంచరిస్తున్నాయని, దీంతో కాలనీ ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని కాలనీ అసోసియేషన్ సభ్యులు గురువారం మున్సిపల్ కమిషనర్ నిరంజన్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల సమస్యను సానుకూలంగా స్పందించిన కమిషనర్ వెంటనే చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. కమిషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం కాలనీకి జెసిబీని పంపించి పారిశుధ్య పనులు చేపట్టారు. కాలనీ అసోసియేషన్ సభ్యులు దగ్గరుండి బ్లాకుల మధ్య ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు, చెట్లను తొలగించడంతో పాటు చెత్తాచెదారాన్ని శుభ్రం చేయించారు. ప్రజల సమస్యలను గుర్తించి తక్షణమే స్పందించిన మున్సిపల్ కమిషనర్ నిరంజన్, సంబంధిత సిబ్బంది చొరవపై కాలనీ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ఇలాంటి పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని కాలనీ వాసులు కోరుతున్నారు. కాలనీ అసోసియేషన్ సభ్యుల విజ్ఞప్తులకు స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం మున్సిపల్ అధికారుల బాధ్యతాయుతమైన పనితీరుకు నిదర్శనంగా నిలుస్తోందని, ఈ సందర్భంగా కాలనీ అసోసియేషన్ తరపున కమిషనర్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ఎండి. సర్దార్ ఖాన్, సభ్యులు మండ్ల రాజు, గోపాలకృష్ణ, ఎండి. జమీరుద్దీన్, జర్నలిస్టులు ఎండి. నిరంజన్, ధనుంజయ చారి, గిరి, ఎండి. సాజిద్, బుచ్చన్న గౌడ్, సుబాన్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతిఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 02 (సింగిడి): రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన రోడ్డు భద్రతా సమీక్ష సమావేశంలో జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు, ప్రమాదాలకు కారణాలు, ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్ స్పాట్లను గుర్తించి తక్షణమే అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. రోడ్లపై గుంతల మరమ్మతులు, రోడ్డు సూచిక బోర్డులు, వీధి దీపాలు, స్పీడ్ బ్రేకర్లు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలను పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ స్నేహ మెహర మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, హెల్మెట్ మరియు సీటు బెల్ట్ ధరించకపోవడం వంటి కారణాలతో ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీటు బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలల్లో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రజల్లో ట్రాఫిక్ నిబంధనలపై చైతన్యం కల్పించాలని అధికారులకు సూచించారు. అనంతరం మత్తు పదార్థాల పై సమీక్షించారు. మత్తు పదార్థాల వినియోగానికి యువత దూరంగా ఉండాలని,మత్తు పదార్థాల వినియోగం వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా కుటుంబ వ్యవస్థకు, సమాజానికి తీవ్ర నష్టం కలిగిస్తుందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణా మరియు విక్రయాలను అరికట్టేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

రోడ్డు భద్రతా సమావేశంలో భాగంగా మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు ఆకర్షితులు కాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు.

జిల్లా ఎస్పీ స్నేహ మెహర మాట్లాడుతూ గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలు మరియు వినియోగంపై పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తుందని తెలిపారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల యువత భవిష్యత్తు నాశనం కావడంతో పాటు నేరప్రవృత్తి పెరిగే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని, వాహనదారులు ఎట్టి పరిస్థితుల్లోనూ మత్తు స్థితిలో వాహనాలు నడపకూడదని సూచించారు. మత్తు పదార్థాల రహిత సమాజ నిర్మాణానికి ప్రజలందరూ భాగస్వాములు కావాలని, మత్తు పదార్థాల అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని కోరారు. పోలీస్ అధ్వర్యంలోరోడ్డు ప్రమాదాలపై ఏర్పాటు చేసిన వీడియో ను పి పి టి ద్వార వివరించారు. ఈ సమావేశంలో ట్రైని కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుటుర్, అడిషనల్ ఎస్ పి రాజేష్ మీనా , ఆర్ అండ్ బి ఇ ఇ శ్రీధర్ రెడ్డి, ఇ ఇ పి ఆర్ ఉమేష్ కుమార్,డి పి ఓ జయ సుధ, వైద్య అధికారి చంద్ర శేఖర్,డి ఎ స్ పి లు , సి ఐ లు, డ్రగ్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్, మున్సిపల్ కమిషనర్ లు,సంబంధిత శాఖల అధికారులు, పోలీస్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం





● మంత్రి శ్రీధర్ బాబు

భూపాలపల్లి, నవంబర్ 02 (సింగిడి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం ఒడితల గ్రామంలో 2.2 కోట్ల వ్యయంతో నిర్మించిన 33/11కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ ను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... విద్యుత్తు రంగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా, సాగు నీటి సదుపాయాల కల్పనతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్న అని తెలిపారు. గత రెండున్నర ఏళ్లలో ఉపముఖ్యమంత్రి చొరవతో జిల్లాలో 12 కొత్త విద్యుత్ సబ్ స్టేషన్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వ్యవసాయానికి విద్యుత్తు పరంగా రైతులు ఎట్లాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రభుత్వ అవసరమైన చర్యలు చేపడుతుందని మంత్రి తెలిపారు. భూగర్భ జలాల ఆధారంగా వ్యవసాయం చేసే రైతులకు బోర్లు, మోటార్ల ద్వారా సాగు చేసేందుకు విద్యుత్ సదుపాయాలను మెరుగుపరుస్తూ అండగా నిలుస్తామని వివరించారు. గోదావరి నది జలాలను, అందుబాటులో ఉన్న సాగునీటి వనరులలో రైతులకు చేరువ చేసేందుకు డిబిఎం -38 ద్వారా నీటిని అందించే కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. ఎల్ నినో ప్రభావంతో ఏర్పడుతున్న వాతావరణం మార్పులు, ప్రకృతి వైపరీత్యాలలో దృష్టిలో ఉంచుకొని రైతులకు నీటి వసతులు కల్పించడంతోపాటు ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని వివరించారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి మేలు చేకూర్చేలా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు సరఫరా, పేదలకు న్యాయమైన సన్నబియ్యం పంపిణీ మహిళలకు బస్సు వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందని మంత్రి పేర్కొన్నారు.

విద్యుత్ రంగంలో గణనీయమైన అభివృద్ధి : ఎమ్మెల్యే గండ్ర

సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్తు రంగానికి ప్రాధాన్యతనిస్తూ ఉత్పత్తి సామర్థ్యాన్నిసుమారు 14 వేల మెగావాట్ల నుంచి 21 వేల మెగావాట్లకు పెంచిందని తెలిపారు. రైతులకు సాగు అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన విద్యుత్తు అందించడంతోపాటు, గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్తు సమస్యల పరిష్కారానికి నూతన సబ్ స్టేషన్ ఏర్పాటు, ట్రాన్స్ఫార్మర్ల సామర్థ్యం పెంపు వంటి చర్యలు చేపడుతున్నట్లు వివరించారు.

విద్యుత్ పొదుపులో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి : జిల్లా కలెక్టర్

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.. నూతన విద్యుత్తు ఉపకేంద్రం ప్రారంభంతో ఐదు గ్రామాల ప్రజలకు మెరుగైన విద్యుత్తు సేవలు అందుబాటులోకి రావడం సంతోషకరమన్నారు. విద్యుత్ సరఫరా వ్యవస్థను సమర్థవంతం గావినియోగించుకోవడంతోపాటు విద్యుత్తు వృధాను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అవసరం లేనప్పుడు విద్యుత్ పరికరాలను ఆపివేయాలని, విద్యుత్తును విచక్షణతో, పొదుపుగా వినియోగించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీసీఎల్ డైరెక్టర్ మోహన్ రావు, జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమరయ్య, సర్పంచ్ భగవాన్, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సర్వే నంబర్ 107లో నిర్మాణ అనుమతులపై సమగ్ర విచారణ జరపాలి

అనుమతులను మించి నిర్మాణాలు, చర్యలు తీసుకొని అధికారులు

రికార్డుల పరిశీలనలో నిర్లక్ష్యమా? నిబంధనలు ఉల్లంఘనా!

స్థానికుల అనుమానాలు అధికారులు నివృత్తి చేయాలి



కుత్బుల్లాపూర్, నవంబర్ 02 (సింగిడి): కొంపల్లి మున్సిపల్ సర్కిల్ సాయిబాబా నగర్ డివిజన్‌లో సర్వే నంబర్ 107కు సంబంధించి ప్రభుత్వం రిజిస్ట్రేషన్లు, నిర్మాణ అనుమతులు నిలిపివేసినట్లు చెబుతున్నప్పటికీ, తప్పుడు సర్వే నెంబర్లు డాక్యుమెంట్లు సృష్టిస్తూ అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయనే ఆరోపణలు స్థానికులలో వ్యక్తమవుతున్నాయి. అక్రమంగా చేపట్టిన నిర్మాణాలు జరుగుతున్న స్థలము సర్వే నంబర్ 107లో ఉండగా, సమర్పించిన పత్రాలు మాత్రం 108, 109 లేదా 106 సర్వే నంబర్లకు సంబంధించినవిగా ఉన్నాయన్న ఫిర్యాదులు వస్తున్నాయని స్థానిక ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యత్యాసాలను పరిశీలించకుండా సర్వే నంబర్ 107లో నిర్మాణ అనుమతులు అధికారులు ఎలా మంజూరు చేస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఇది రికార్డుల పరిశీలనలో నిర్లక్ష్యమా? నిబంధనల ఉల్లంఘనా? ఇతర అక్రమాలకు తావుందా? అనే విషయాలపై సమగ్ర విచారణ ద్వారా తేల్చాలని స్థానిక ప్రజలు అధికారులను కోరుతున్నారు. సాయిబాబా నగర్ పరిధిలోని మరాఠా బస్తి పక్కన ఉన్న భవాని నగర్ లో సర్వే నెంబర్లను మార్చుతూ అధికారులను తప్పుతో పట్టిస్తున్న అక్రమ నిర్మాణదారులపై సంబంధిత ఉన్నతాధికారులు ప్రభుత్వ నిషేధ ఉత్తర్వుల పరిధిని స్పష్టం చేసి, మంజూరైన అనుమతులు, సమర్పించిన యాజమాన్య పత్రాలు, సర్వే రికార్డులు, వాస్తవ స్థల వివరాలను సరిపోల్చి పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు.అక్రమాలు నిర్ధారణైతే సంబంధిత అనుమతులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుని, బాధ్యులపై చర్యలు చేపట్టాలని, సమగ్ర విచారణ వివరాలను ప్రజలకు వెల్లడించి సందేహాలను నివృత్తి చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

రీసర్వే పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్



వనపర్తి ప్రతినిధి, నవంబర్ 02 (సింగిడి): పానగల్ మండలంలోని జమ్మాపూర్, బండపల్లి గ్రామాల్లో కొనసాగుతున్న భూముల రీసర్వే ప్రక్రియను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామాల్లో జరుగుతున్న రీసర్వే పనుల పురోగతిని పరిశీలించి సర్వేయర్లకు పలు సూచనలు చేశారు. రీసర్వే ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. భూముల హద్దులను కచ్చితంగా గుర్తించి సర్వే వివరాల్లో ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు ముందస్తు సమాచారం అందిస్తూ వారి సమక్షంలోనే సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని, రీసర్వే పనులను నిర్దిష్ట గడువులోగా నాణ్యతతో పూర్తి చేయాలని సర్వేయర్లకు సూచించారు. మండల తహసీల్దార్, సర్వేయర్ లు తదితరులు ఉన్నారు.



కన్నీటి కష్టాల్లో కలం యోధుడు!

ఎనిమిదేళ్లుగా కిడ్నీ వ్యాధితో పోరాటం..

గుండెకు శస్త్రచికిత్స పూర్తయినా..

కిడ్నీ మార్పిడి కోసం ఎదురుచూపు ఆపరేషన్‌కు

రూ.20 లక్షలు అవసరం..

దాతల సాయం కోసం వేడుకోలు



కోదాడ, నవంబర్ 02 (సింగిడి):నిత్యం ప్రజా సమస్యలపై కలం కదిపే ఓ జర్నలిస్ట్ నేడు తన ప్రాణాలను కాపాడుకునేందుకు దాతల సాయం కోసం ఎదురుచూస్తున్నాడు. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉండాల్సిన వ్యక్తి.. ఎనిమిదేళ్లుగా కిడ్నీ వ్యాధితో పోరాడుతూ ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాడు. సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణానికి చెందిన ఆవుల మల్లికార్జునరావు దీనస్థితి పలువురిని కలచివేస్తోంది.మధ్యతరగతి కుటుంబానికి చెందిన మల్లికార్జునరావు జర్నలిస్టుగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. సుమారు ఎనిమిదేళ్ల క్రితం కిడ్నీ వ్యాధి బారిన పడటంతో ఆయన జీవితం ఒక్కసారిగా తలకిందులైంది. కిడ్నీ ఫెయిల్యూర్‌తో ఆరోగ్యం క్షీణించడంతోపాటు అదే సమయంలో గుండెలోరంధ్రం ఉన్నట్లువైద్యులు గుర్తించారు. కిడ్నీమార్పిడికోసం జీవన్‌దాన్ పథకం కింద దరఖాస్తు చేసుకున్నప్పటికీ గుండె సంబంధిత సమస్య కారణంగా రిజిస్ట్రేషన్ సాధ్యం కాలేదు.

ఒక ఆపరేషన్ పూర్తయింది.. మరో పరీక్ష ఎదురైంది!

గుండె సమస్యకు ఇటీవల శస్త్రచికిత్స చేయించుకోగా సుమారు రూ.3 లక్షలు ఖర్చయ్యాయి. ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని గుండె ఆపరేషన్ పూర్తి చేసుకున్న ఆయనకు ఇప్పుడు కిడ్నీ మార్పిడి రూపంలో మరో పెద్ద సవాలు ఎదురైంది. కిడ్నీమార్పిడి శస్త్రచికిత్సకు సుమారు రూ.20 లక్షలు అవసరమవుతాయని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే వైద్య ఖర్చులతో ఆర్థికంగా చితికిపోయిన కుటుంబానికి ఇంతటి భారీ మొత్తాన్ని సమకూర్చుకోవడం భారంగా మారింది.

నాన్న కోసం ఎదురుచూస్తున్న చిన్నారులు..

మల్లికార్జునరావు తల్లి, భార్య, ఇద్దరు చిన్నారులు ఆయనపైనే ఆధారపడి జీవిస్తున్నారు. కుటుంబానికి అండగా నిలవాల్సిన ఆయన అనారోగ్యంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఓవైపు ఆరోగ్య సమస్యలు.. మరోవైపు ఆర్థిక ఇబ్బందులు.. ఇంకోవైపు తనపై ఆధారపడిన కుటుంబ భవిష్యత్తు ఆయనను కలవరపెడుతున్నాయి. ఈ పరిస్థితుల్లో దాతలు, దయార్ద్ర హృదయులు స్పందించి కిడ్నీ మార్పిడి చికిత్సకు ఆర్థిక సహాయం అందించాలని మల్లికార్జునరావు వేడుకుంటున్నారు.

దాతలు తమకు తోచిన సహాయాన్ని గూగుల్ పే నంబర్ 9010201870కు లేదా ఎస్‌బీఐ కోదాడ మెయిన్ బ్రాంచ్ ఖాతా నంబర్ 20070785532, ఐఎఫ్ఎస్‌సీ కోడ్ SBIN0006315 ద్వారా పంపించాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

నిండు ప్రాణానికి అండగా ఉందాం..

ఒక్కొక్కరి చిన్న సహాయం సైతం ఓ నిండు ప్రాణానికి అండగా నిలవగలదు. మల్లికార్జునరావుకు అండగా నిలిచి ఆయన తిరిగి ఆరోగ్యంగా కుటుంబంతో కలిసి జీవించేలా చేయూతనివ్వాలని మానవతావాదులు, జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలకు విజ్ఞప్తి. మీ సాయం ఆయన కుటుంబానికి కొండంత ధైర్యం.. ఆయన జీవితానికి కొత్త ఆశ!

మున్సిపల్ భవన నిర్మాణ పనుల పరిశీలించిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 02 (సింగిడి): జిల్లా పరిధిలోని పరిగి పట్టణంలో రూ.8 కోట్ల అంచనా వ్యయంతో అధునాతన సౌకర్యాలతో నూతనంగా నిర్మిస్తున్న మున్సిపల్ భవన నిర్మాణ పనులను పరిగి ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ (సర్) డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరిగి పట్టణంలో రూ.8 కోట్లతో నిర్మిస్తున్న నూతన మున్సిపల్ భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. మున్సిపల్ పరిపాలన సజావుగా సాగాలంటే అన్ని శాఖలకు అవసరమైన సౌకర్యాలు, వసతులతో కూడిన ఆధునిక పరిపాలనా భవనం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన మున్సిపల్ సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ భవనాన్ని నిర్మిస్తున్నామని, నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు.



పత్తి పంటపై రైతులకు శిక్షణ



వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 02 (సింగిడి): జిల్లా పరిధిలోని నవాబుపేట మండలంలోని లింగంపల్లి గ్రామంలో అధిక సాంద్రత పత్తి సాగుపై రైతులకు క్షేత్ర స్థాయిలో ప్రదర్శన, శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. మిషన్ ఫర్ కాటన్ ప్రోడక్టివిటి (ఎం సీ పీ) లో భాగంగా ఈ కార్యక్రమం వ్యవసాయాధికారుల ఆధ్వర్యంలో కొనసాగింది. రాశి కంపెనీ షిఫ్ట్ పత్తి రకం విత్తనాలను రైతులకు ఖరీఫ్ పంట విత్తే సాయంలో ఉచితంగా అందజేశారు. ఈ నేపథ్యంలోనే పంట తీరును అధికారులు, రైతులు క్షేత్ర స్థాలో పరిశీలన చేశారు. ఈ పంట సాగులో ఆధునిక పద్ధతులతో తెగుళ్ళ నివారణ, దిగుబడి పెంచే విధానాన్ని అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా తీసునే చర్యలను వారు సూచించారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించే విధానాన్ని అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా మండల వ్యవసాయాధికారులు ప్రజాప్రతినిధుల హక్కులను కాలరాస్తున్నారనే ఆరోపణలు అధికంగా వకనిపిస్తున్నాయి. మహిళా సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు ఉన్న స్థానాల్లో వారి భర్తలను వేదిక లపై కి ఆహ్వానించి మహిళల హక్కులను కాల రాస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా వ్యవసాయశాఖ అధికారులు ఈ చర్యలు పాల్పడుతున్నారని అంటున్నారు. పత్తి పంట అవగాహన, శిక్షణ కార్యక్రమంలో అదేజరిగిందని కొందరు అన్నారు. మహిళా అధికారులై ఉండి సాటి మహిళా ప్రజాప్రతినిధుల హక్కులకు బంగం కలిగించడం ఎంతవరకు సమంజసమని కొందరు ప్రశ్నించారు. ఈలాంటి పొరపాట్లు మరోసారి చోటు చేసుకోకుండా పై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శోభ, ఏపో జ్యోతి, ఏ ఈ వో లోకేశ్వర్, ఉపసర్పంచ్, రాశి కంపెని మేనేజర్ నాగేశ్వర్, ఆనంద్ రెడ్డి పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ తహసీల్దార్ ఆధ్వర్యంలో గిరి ప్రసాద్ విజ్ఞాన కేంద్రంలో మానవ హక్కుల దినోత్సవం



కుత్బుల్లాపూర్, నవంబర్ 02 (సింగిడి): మానవ హక్కుల దినోత్సవం (సివిల్ రైట్స్ డే) సందర్భంగా అక్టోబర్ 30 శుక్రవారం జగద్గిరిగుట్ట గిరి ప్రసాద్ విజ్ఞాన కేంద్రంలో కుత్బుల్లాపూర్ తహసిల్దార్ ఆధ్వర్యంలో డిప్యూటీ ఎమ్మార్వో సుధాకర్, ఆర్ ఐ ఖలీల్, పోలీస్ డిపార్ట్మెంట్ తరపున ఎస్సై శేఖర్, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మోజెస్ హాజరు అయినారు. దళితుల సమస్యలపై చర్చించారు. పోలీసు వారు ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు ఏమీ లేవని నిర్ధారించారు. వచ్చిన అధికారులను హాజరైన సభ్యులు నిరుద్యోగులైన ఎస్సీలు ఆర్థిక పరమైన లోన్ల విషయంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ విషయంలో ప్రశ్నలు వేసి సమాధానాలు నివృత్తి చేసుకున్నారు. ఎస్సీలకు కుల ధ్రువీకరణ పత్రాలు త్వరితగతిన ఇవ్వవలసిందిగా కోరారు. ఎస్సీలకు ఇందిరమ్మ ఇల్లు కావాలని వృద్ధులకు పింఛన్లు, ఎస్సీ వాడల్లో మంచినీటి సరఫరా చేయాలని దళిత నాయకులు అందరూ కోరినారు. ఎస్సీ కార్పొరేషన్ తరపున మోజెస్ మాట్లాడుతూ ఎస్సీ మహిళలకు బిఎస్సి నర్సింగ్ చేసిన వారికి టాంకాం ఆధ్వర్యంలో నైపుణ్య శిక్షణ ఇచ్చి జర్మనీ భాష నేర్పించి విదేశాలకు పంపుతున్నారని, అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని కోరారు. నిరుద్యోగులకు ఎలక్ట్రిక్ వాహనాలను, ఈ రిక్షాలను సబ్సిడీ ద్వారా అందిస్తున్నామని, విద్యావంతులైన నిరుద్యోగ యువత అందరూ ఎంప్లాయిమెంట్ లో అనేక అవకాశాలు ఉన్నాయని వారికి తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. వీటిని అమలుపరచుటకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిహెచ్చిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కే. ఏసురత్నం, డివిఎంసి సభ్యులు బూదాల బాబురావు, డిహెచ్చిఎస్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి బోనాల ప్రవీణ్ కుమార్, డిహెచ్చిఎస్ మండల కార్యదర్శి కే వెంకటేష్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి హరినాథ్ రావు, సిపిఐ శాఖ కార్యదర్శి ఎమ్మెస్ రెడ్డి, బీసీ నాయకులు సి. వెంకటేష్, దళిత నాయకులు సిహెచ్ దాస్, ఏ భిక్షపతి, కే యాదగిరి, మొదలైన వారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కోకాపేట్ శాంతి నగర్‌లో 'వన్ డే -- వన్ వార్డ్' కార్యక్రమం విజయవంతం



రాజేంద్రనగర్, నవంబర్ 02 (సింగిడి): నార్సింగి సర్కిల్--45 పరిధిలోని ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని, వాటికి త్వరితగతిన పరిష్కారం చూపించాలనే లక్ష్యంతో చేపట్టిన 'వన్ డే -- వన్ వార్డ్' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కోకాపేట్‌లోని శాంతి నగర్‌లో డి సీ లక్ష్మారెడ్డి పర్యటించారు. ఈ పర్యటనలో స్థానిక ప్రజలు తమ కాలనీలో ఎదుర్కొంటున్న పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.స్థానికులు అధికారులకు వివరించిన ప్రధాన సమస్యలు:సుమారు 150 నుండి 200 కుటుంబాలు తీవ్రమైన కాలుష్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు.డ్రైనేజీ పైపులైన్లలో తరచుగా మురుగునీరు నిలిచిపోయి తీవ్ర దుర్వాసన వస్తోందని పేర్కొన్నారు. తాగునీటి సరఫరా సక్రమంగా లేక ప్రజలు అవస్థలు పడుతున్నట్లు వెల్లడించారు.కాలనీలో వీధి దీపాలు సరిగా వెలగక చీకట్లు అలుముకుంటున్నాయని తెలిపారు.నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతాల సమీపంలో దుమ్ము, ధూళి ఎగిసిపడుతుండటంతో అనారోగ్య సమస్యలు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.స్థానిక పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం అండర్‌గ్రౌండ్ సంప్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని కోరారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, ప్రజల సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అన్ని చర్యలు తీసుకొని సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కారం చూపడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఎల్ అన్వేష్ రెడ్డి డి ఈ, సంతోష్ ఏ ఈఈ,విజయ్ బాబు మాజీ వైస్ చైర్మన్, ప్రభాకర్ వార్డు ఆఫీసర్,అరుణ్ వర్మ ఇన్‌స్పెక్టర్, లచ్చిరామ్ శానిటేషన్ రిసోర్స్ పర్సన్,వెంకట్ రెడ్డి బిల్ కలెక్టర్ స్థానిక ప్రజలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు,

దేశ శాస్త్ర సాంకేతిక ప్రగతికి విశేష కృషి చేసిన మహనీయుడు డా"హోమి జెహంగీర్ బాబా

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా, నవంబర్ 02 (సింగిడి): భారత అణు విజ్ఞాన శాస్త్ర పితామహుడు, ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ హోమీ జెహంగీర్ భాభా జయంతి సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ భారతదేశాన్ని అణు విజ్ఞాన రంగంలో ప్రపంచ స్థాయికి తీసుకెళ్లడంలో హోమీ జె. భాభా చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. దేశ శాస్త్ర సాంకేతిక రంగ అభివృద్ధికి అందించిన సేవలు తరతరాలకు స్ఫూర్తిదాయకమని, భారతదేశ అణు పరిశోధనలకు పునాది వేసి, దేశ శాస్త్ర సాంకేతిక ప్రగతికి విశేష కృషి చేసిన మహనీయుడు హోమీ జె. భాభా అని కొనియాడారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని యువత శాస్త్ర సాంకేతిక రంగాల్లో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు,బీ ఆర్ ఎస్ మాజీ డివిజన్ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, స్ఫూర్తి గ్రూప్ అధ్యక్షులు గొడుగు యాదగిరి, చల్ల లీలావతి, శారదా, శ్రవణ్ కుమార్, బాలు,ప్రభాకర్, వెంకటేశ్వరరావు, శ్రీమన్నారాయణ, పాషా, సత్యనారాయణ, సదాశివ హై స్కూల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

యువత రాజకీయాల్లో ఉన్నప్పుడే..

దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుంది

- జవహర్‌నగర్ యూత్ బిఆర్ఎస్ అధ్యక్షుడుగా అశోక్ కుమార్ ఎన్నిక
- మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి





జవహర్‌నగర్, నవంబర్ 02 (సింగిడి): యువత రాజకీయాల్లో ఉన్నప్పుడే దేశం అభివృద్ధి పదంలోకి పయనిస్తుందని మేడ్చల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి పేర్కొన్నారు జవహర్ నగర్ బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడిగా పోలాస అశోక్ కుమార్ శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు, ఎమ్మెల్యే మల్లారెడ్డి పార్టీ శ్రేణులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపార్టీ బలోపేతానికి, యూత్ విభాగాన్ని ముందంజలో ఉంచేందుకు అశోక్ కుమార్ కృషి చేస్తారని మాజీ మంత్రి మల్లారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో యువతను ఏకం చేస్తూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆయన సూచించారు. అనంతరం అశోక్ కుమార్ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని నాకు ఇచ్చిన పార్టీకి ముఖ్యంగా మల్లారెడ్డికి, జవహర్ నగర్ బిఆర్ఎస్ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మాజీ మేయర్ మేకల కావ్య, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్లు ఆలూరి సంగీత రాజశేఖర్, పల్లపు రవి, బి ఆర్ఎస్ నాయకులు సింగన్న బాలరాజ్ పటేల్, సిద్ధులు యాదవ్, బండి నవీన్, పొలాస సాయి, కృష్ణ యాదవ్, యాకమ్మ మల్లమ్మ, విమల తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అశోక్ కుమార్‌కు పలువురు నాయకులు, శ్రేణులు అభినందనలు తెలిపారు.

పట్టభద్రుల ఓటు నమోదు వేగవంతం చేయండి

అమిత్ షా మహా పాదయాత్రను విజయవంతం చేద్దాం

చంద్రకాంత్



వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 02 (సింగిడి): బీజేపీ శ్రేణులకు రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ ప్రతాప్ రెడ్డి, బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు మమత ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా పరిధిలోని నవాబు పేట మండల కేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని బీజేపీ మండలం అధ్యక్షులు చంద్రకాంత్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మండల బీజేపీ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ సొల్కర్ రెడ్డి మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు ప్రక్రియ చివరి దశకు చేరుకుంటున్న నేపథ్యంలో అర్హులైన ప్రతి పట్టభద్రుడి ఓటును నమోదు చేయించేలా బీజేపీ నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు.

గ్రామగ్రామాన పర్యటిస్తూ అర్హులైన పట్టభద్రులను గుర్తించి, ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ ఐటీ సెల్ జాయింట్ కన్వినర్ శ్రీకాంత్ రెడ్డి, కిషన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్ గారు మండల ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, ఉప అధ్యక్షులు మహేందర్ రెడ్డి, మండల, అసెంబ్లీ కో కన్వినర్ చంద్రశేఖర్ రెడ్డి, కన్వినర్ మల్లేశం, కో కన్వినర్ బీమ్ రెడ్డి యువ మోర్చా జిల్లా ఉప అధ్యక్షుడు శ్రీహరి, మహిళా మోర్చా జిల్లా ఆఫీస్ సెక్యూరిటీ భవాని, మాజీ సర్పంచ్ జైపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ మహేందర్ సీనియర్ నాయకులు లక్ష్మణ్, నర్సిములు, దుర్గయ్య, నర్సిములు గారు శ్రీనివాస్ గారుబూత్ అధ్యక్షుడు శ్రీకాంత్, ఆంజనేయులు, అశోక్, యువ మోర్చా నాయకులు మణికంఠ రెడ్డి, వందేమాతరం సదానందం రమేష్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్ర ను విజయవంతం చేద్దాం

నవంబర్ 2న నిర్వహించనున్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా మహా పాదయాత్రను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొడుతూ, ప్రజలకు వాస్తవాలను వివరించాలని అన్నారు. ఓటరు జాబితాల ప్రక్షాళన ప్రక్రియ ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేస్తూ, ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. పట్టభద్రుల ఓటరు నమోదు పార్టీకి అత్యంత కీలకమైన కార్యక్రమమని, అర్హులైన ఒక్క పట్టభద్రుడు కూడా ఓటు నమోదు చేసుకోకుండా మిగిలిపోకూడదని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త బాధ్యతగా తీసుకొని పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను విజయవంతం చేయడంతో పాటు, నవంబర్ 2న జరిగే అమిత్ షా మహా పాదయాత్రలో పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

విద్యుత్ అక్రమ కనెక్షన్లు తీసివేసి విద్యుత్‌ను ఆదా చేయండి

సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్



కుత్బుల్లాపూర్, నవంబర్ 02 (సింగిడి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారంలోని ప్రభుత్వ భూములలో వెలిసిన అనేక అక్రమ బస్తీలలో ఉన్న గృహాలకు ఎటువంటి విద్యుత్ కనెక్షన్ లేకుండా కేవలం వైర్ల ద్వారా విద్యుత్ పొందుతూ విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్నారని అలాంటి కనెక్షన్లను గుర్తించి తొలగించి విద్యుత్ ఆదా చేయాల్సిందిగా నేడు సిపిఐ కుత్బుల్లాపూర్ మండల సమితి ఆధ్వర్యంలో గాజులరామారం సబ్ ఇంజనీర్ సునైనా కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాజులరామారంలోని ప్రభుత్వ భూములు కబ్జాదారులు కబ్జాలు చేసి అనేక వందల ఇండ్లను నిర్మించి కొన్నింటికి ఎలాంటి విద్యుత్ మీటర్లు లేకుండా నీటికి విద్యుత్తును పొందుతున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఇప్పటికే ఎల్ నినో ప్రభావంతో నీరు లేకపోవడం వల్ల విద్యుత్తు తగినంతగా ఉత్పత్తి లేకపోవడం వల్ల విద్యుత్తును కూడా ఆదా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుతున్న సందర్భంలో ఇక్కడి విద్యుత్ అధికారులు, సిబ్బంది విద్యుత్ చౌర్యాన్ని అడ్డుకొని విద్యుత్తును ఆదా చేయాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఇచ్చిన ఫిర్యాదుకు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ మండల కార్యదర్శి కే స్వామి, సహాయ కార్యదర్శి హరినాథ్ రావు, కోశాధికారి సదానంద, యువజన సంఘం అధ్యక్షుడు ప్రవీణ్, సిపిఐ నాయకులు నర్సింహులు శ్రీనివాస్ విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

బోరు మున్సిపాలిటీది.. పెత్తనం మాత్రం కొందరిదా?

- 20 రోజులుగా మంజీరా నీటి సరఫరా బంద్..
- 30 కుటుంబాలకు తప్పని తాగునీటి కష్టాలు
- బోరు నీటి వినియోగంపై ఆధిపత్యం కొనసాగుతోందంటూ ఆరోపణలు..
- ఇళ్లు ఖాళీ చేయాలని బెదిరిస్తున్నారంటూ బాధితుల ఆవేదన



సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 02 (సింగిడి): సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని మూడో వార్డు బ్రాహ్మణవాడలో తాగునీటి సమస్య తీవ్రరూపం దాల్చింది. మంజీరా నీటి సరఫరా నిలిచిపోయి దాదాపు 20 రోజులు గడుస్తున్నా సమస్య పరిష్కారం కాకపోవడంతో స్థానికంగా నివసిస్తున్న సుమారు 30 కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. కనీసం తాగునీటి అవసరాలు తీర్చుకోవడానికి కూడా ఇబ్బందులు పడుతూ, బిందెలతో నీటి కోసం తిరగాల్సిన దుస్థితి నెలకొందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మున్సిపల్ బోరు నీటిపై కొందరి ఆధిపత్యం?

స్థానికంగా ఉన్న మున్సిపల్ బోరు నీటిని కొందరు తమ వ్యక్తిగత అవసరాలకు ముందుగా వినియోగించుకున్న తర్వాతే ఇతర కుటుంబాలకు నీటిని తీసుకునే అవకాశం కల్పిస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. వాహనాలు కడగడం, చెట్లకు నీళ్లు పోయడం వంటి అవసరాలకు నీటిని వినియోగించిన అనంతరం మిగిలిన నీరు ఇతర కుటుంబాలకు సరిపోవడం లేదని వాపోతున్నారు. మున్సిపల్ బోరు అందరికీ ఉపయోగపడాల్సి ఉండగా, కొందరి నియంత్రణలో ఉండటంతో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని బాధిత కుటుంబాలు పేర్కొంటున్నాయి.

ఇళ్లు ఖాళీ చేయాలని బెదిరింపుల ఆరోపణలు

బ్రాహ్మణవాడలో నివసిస్తున్న పలు కుటుంబాలు అద్దె ఇళ్లలో ఉంటున్నాయి. ఈ నేపథ్యంలో కొందరు తమను ఇళ్లు ఖాళీ చేసి వెళ్లిపోవాలని బెదిరిస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. ఒకవైపు తాగునీటి సమస్య, మరోవైపు బెదిరింపులతో తీవ్ర మానసిక ఆందోళనకు గురవుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అధికారులు స్పందించేది ఎప్పుడు?

ఈ సమస్యను స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ దృష్టికి తీసుకెళ్లినా, సమస్యపరిష్కారానికి చర్యలు తీసుకోకుండా 'రేపు వస్తా.. ఈ రోజు వస్తా' అంటూ కాలయాపన చేస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. 20 రోజులు గడుస్తున్నా సమస్యకు పరిష్కారం లభించకపోవడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

కలెక్టర్, కమిషనర్ తక్షణమే స్పందించాలి

జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించి బ్రాహ్మణవాడలోని సుమారు 30 కుటుంబాలకు నిరంతరాయంగా తాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. మున్సిపల్ బోరు నీటిని ప్రతి కుటుంబానికి సమానంగా అందుబాటులోకి తీసుకురావాలని, బెదిరింపులు, వేధింపుల ఆరోపణలపై విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని వారు అధికారులను విజ్ఞప్తి చేస్తున్నారు.

దర్గా షరీఫ్"లో ఘనంగా ఉర్స్ ఉత్సవాలు

ముఖ్యఅతిథిగా హాజరైన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



కుత్బుల్లాపూర్, నవంబర్ 02 (సింగిడి): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 128 - చింతల్ డివిజన్ దర్గా షరీఫ్ లో ఉర్స్ - ఈ - షరీఫ్ ఆఫ్ హజ్రత్ జిందా షాహ్ మదార్ (ఆర్.ఏ.) వేడుకల్లో భాగంగా శుక్రవారం నిర్వహించిన చిరాగ్, కవ్వాలి కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గంగా, జమునా తహజీబ్ కు నిదర్శనం హైదరాబాద్ నగరమని, మతసామరస్యం, ఐకమత్యంతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ విజయ్ శేఖర్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు ఎర్ర శంకరయ్య, మసీద్ కమిటీ ప్రెసిడెంట్ ఎండీ.అబ్దుల్ ఖాదర్, సలహాదారులు ఎండీ.సిరాజ్, ఎండి.రషీద్, ఎండీ. రియాజ్, సభ్యులు బాబుమియా, గౌస్ భాయ్, వాజిద్, షేక్ అలీ, సీనియర్ నాయకులు ఫెరోజ్, బస్వరాజ్, ఆకుల ప్రభాకర్ గుప్తా, జల్దా లక్ష్మీనాథ్, మంజూర్ అలీ, సతీష్ గట్టోజి, మెహరున్నిసా బేగం, జునైద్, శౌకత్ అలీ, రమ్మీ గౌడ్, అల్లావుద్దీన్, ఇర్ఫాన్, జునైద్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వరుణ యాగం



కుత్బుల్లాపూర్, నవంబర్ 02 (సింగిడి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్‌లోని శ్రీ నల్లపోచమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో వరుణ యాగాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు సస్యశ్యామలంగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ ఈ యాగ క్రతువును చేపట్టారు.వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు, ప్రత్యేక హోమాలు నిర్వహించారు. లోక కల్యాణం, ప్రజా సంక్షేమం, ప్రకృతి అనుకూలతను కాంక్షిస్తూ యాగంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

కమ్యూనిటీ భవనాలు కాలనీల సమష్టి ఐక్యతకు ప్రతీకలు

- వందనపురి కాలనీలో నూతన కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమిపూజ
- ముఖ్య అతిథిగా హాజరైన మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్
- భవన నిర్మాణానికి పూర్తి సహకారం అందిస్తానని భరోసా



అమీన్‌పూర్,నవంబర్ 02 (సింగిడి): ప్రతి కాలనీలో కమ్యూనిటీ భవనాల నిర్మాణం ఎంతో ఆవశ్యకమని, అవి కాలనీవాసుల ఐక్యతకు, సమష్టి జీవనానికి వేదికలుగా నిలుస్తాయని అమీన్‌పూర్ పురపాలక సంఘ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ పేర్కొన్నారు. బీరంగూడ పరిధిలోని వందనపురి కాలనీలో నూతనంగా నిర్మించతలపెట్టిన కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణ పనులకు కాలనీ పెద్దలతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై శాస్త్రోక్తంగా భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు, అసోసియేషన్ ప్రతినిధులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం నందారం నరసింహ గౌడ్ మాట్లాడుతూ... ఒక కాలనీ పురోగతి సాధించాలంటే మౌలిక వసతులతో పాటు ప్రజలందరూ ఒకచోట కలుసుకునేందుకు ఇలాంటి కమ్యూనిటీ భవనాలు అత్యంత కీలకమన్నారు. ఈ భవనం కేవలం శుభకార్యాలకే పరిమితం కాకుండా, పిల్లల విద్యా సంబంధిత కార్యక్రమాలకు, మహిళల సమావేశాలకు, వయోవృద్ధులు విశ్రాంతిగా గడిపేందుకు, కాలనీ సమస్యలపై చర్చించుకునేందుకు బహుళార్థ సాధకంగా ఉపయోగపడుతుందని స్పష్టం చేశారు. అందువల్ల ప్రతి కాలనీలో ఇలాంటి భవనాలు ఏర్పాటు కావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. వందనపురి కాలనీ కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేసేందుకు తన వంతు సహకారాన్ని తప్పక అందిస్తానని, ఎల్లవేళలా కాలనీ అభివృద్ధికి అండగా ఉంటానని కాలనీవాసులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు, ప్రముఖులు, స్థానిక మహిళలు, పెద్ద సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

ఓటు హక్కు పరిరక్షణ కోసం ఢిల్లీకి బయలుదేరిన వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు



వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 02 (సింగిడి): ఓట్ చోరీకి వ్యతిరేకంగా గళమెత్తడానికి చలో ఢిల్లీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశ రాజధాని ఢిల్లీకి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు బయలుదేరారు. దేశ ప్రజాస్వామ్య పరిరక్షణే లక్ష్యంగా, ఓటు హక్కు పవిత్రతను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ చేపట్టిన చలో ఢిల్లీ ఓట్ చోరీకి వ్యతిరేక పోరాటంలో పాల్గొనేందుకు నాయకులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడటం, ప్రతి పౌరుడి ఓటు హక్కును పరిరక్షించడం మనందరి బాధ్యత అని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో వికారాబాద్, పరిగి, తాండూర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వికారాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లేశం, కర్ణాకర్ రెడ్డి, భాస్కర్, నర్సప, ప్రవీణ్, విజయ్ కుమార్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

పత్తి పంటపై రైతులకు శిక్షణ



వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 02 (సింగిడి): జిల్లా పరిధిలోని నవాబుపేట మండలంలోని లింగంపల్లి గ్రామంలో అధిక సాంద్రత పత్తి సాగుపై రైతులకు క్షేత్ర స్థాయిలో ప్రదర్శన, శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. మిషన్ ఫర్ కాటన్ ప్రోడక్టివిటి (ఎం సీ పీ) లో భాగంగా ఈ కార్యక్రమం వ్యవసాయాధికారుల ఆధ్వర్యంలో కొనసాగింది. రాశి కంపెనీ షిఫ్ట్ పత్తి రకం విత్తనాలను రైతులకు ఖరీఫ్ పంట విత్తే సాయంలో ఉచితంగా అందజేశారు. ఈ నేపథ్యంలోనే పంట తీరును అధికారులు, రైతులు క్షేత్ర స్థాలో పరిశీలన చేశారు. ఈ పంట సాగులో ఆధునిక పద్ధతులతో తెగుళ్ళ నివారణ, దిగుబడి పెంచే విధానాన్ని అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా తీసునే చర్యలను వారు సూచించారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించే విధానాన్ని అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా మండల వ్యవసాయాధికారులు ప్రజాప్రతినిధుల హక్కులను కాలరాస్తున్నారనే ఆరోపణలు అధికంగా వకనిపిస్తున్నాయి. మహిళా సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు ఉన్న స్థానాల్లో వారి భర్తలను వేదిక లపై కి ఆహ్వానించి మహిళల హక్కులను కాల రాస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా వ్యవసాయశాఖ అధికారులు ఈ చర్యలు పాల్పడుతున్నారని అంటున్నారు. పత్తి పంట అవగాహన, శిక్షణ కార్యక్రమంలో అదేజరిగిందని కొందరు అన్నారు. మహిళా అధికారులై ఉండి సాటి మహిళా ప్రజాప్రతినిధుల హక్కులకు బంగం కలిగించడం ఎంతవరకు సమంజసమని కొందరు ప్రశ్నించారు. ఈలాంటి పొరపాట్లు మరోసారి చోటు చేసుకోకుండా పై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శోభ, ఏపో జ్యోతి, ఏ ఈ వో లోకేశ్వరి, ఉపసర్పంచ్, రాశి కంపెని మేనేజర్ నాగేశ్వర్, ఆనంద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ తహసీల్దార్ ఆధ్వర్యంలో గిరి ప్రసాద్ విజ్ఞాన కేంద్రంలో మానవ హక్కుల దినోత్సవం



కుత్బుల్లాపూర్, నవంబర్ 02 (సింగిడి): మానవ హక్కుల దినోత్సవం (సివిల్ రైట్స్ డే) సందర్భంగా అక్టోబర్ 30 శుక్రవారం జగద్గిరిగుట్ట గిరి ప్రసాద్ విజ్ఞాన కేంద్రంలో కుత్బుల్లాపూర్ తహసిల్దార్ ఆధ్వర్యంలో డిప్యూటీ ఎమ్మార్వో సుధాకర్, ఆర్ ఐ ఖలీల్, పోలీస్ డిపార్ట్మెంట్ తరపున ఎస్సై శేఖర్, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మోజెస్ హాజరు అయినారు. దళితుల సమస్యలపై చర్చించారు. పోలీసు వారు ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు ఏమీ లేవని నిర్ధారించారు. వచ్చిన అధికారులను హాజరైన సభ్యులు నిరుద్యోగులైన ఎస్సీలు ఆర్థిక పరమైన లోన్ల విషయంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ విషయంలో ప్రశ్నలు వేసి సమాధానాలు నివృత్తి చేసుకున్నారు. ఎస్సీలకు కుల ధ్రువీకరణ పత్రాలు త్వరితగతిన ఇవ్వవలసిందిగా కోరారు. ఎస్సీలకు ఇందిరమ్మ ఇల్లు కావాలని వృద్ధులకు పింఛన్లు, ఎస్సీ వాడల్లో మంచినీటి సరఫరా చేయాలని దళిత నాయకులు అందరూ కోరినారు. ఎస్సీ కార్పొరేషన్ తరపున మోజెస్ మాట్లాడుతూ ఎస్సీ మహిళలకు బిఎస్సి నర్సింగ్ చేసిన వారికి టాంకాం ఆధ్వర్యంలో నైపుణ్య శిక్షణ ఇచ్చి జర్మనీ భాష నేర్పించి విదేశాలకు పంపుతున్నారని, అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని కోరారు. నిరుద్యోగులకు ఎలక్ట్రిక్ వాహనాలను, ఈ రిక్షాలను సబ్సిడీ ద్వారా అందిస్తున్నామని, విద్యావంతులైన నిరుద్యోగ యువత అందరూ ఎంప్లాయిమెంట్ లో అనేక అవకాశాలు ఉన్నాయని వారికి తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. వీటిని అమలుపరచుటకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కే. ఏసురత్నం, డివిఎంసి సభ్యులు బూదాల బాబురావు, డిహెచ్పిఎస్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి బోనాల ప్రవీణ్ కుమార్, డిహెచ్పిఎస్ మండల కార్యదర్శి కే వెంకటేష్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి హరినాథ్ రావు, సిపిఐ శాఖ కార్యదర్శి ఎమ్మెస్ రెడ్డి, బీసీ నాయకులు సి. వెంకటేష్, దళిత నాయకులు సిహెచ్ దాస్, ఏ భిక్షపతి, కే యాదగిరి, మొదలైన వారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కోకాపేట్ శాంతి నగర్‌లో 'వన్ డే -- వన్ వార్డ్' కార్యక్రమం విజయవంతం



రాజేంద్రనగర్, నవంబర్ 02 (సింగిడి): నార్సింగి సర్కిల్--45 పరిధిలోని ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని, వాటికి త్వరితగతిన పరిష్కారం చూపించాలనే లక్ష్యంతో చేపట్టిన 'వన్ డే -- వన్ వార్డ్' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కోకాపేట్‌లోని శాంతి నగర్‌లో డి సీ లక్ష్మారెడ్డి పర్యటించారు. ఈ పర్యటనలో స్థానిక ప్రజలు తమ కాలనీలో ఎదుర్కొంటున్న పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.స్థానికులు అధికారులకు వివరించిన ప్రధాన సమస్యలు:సుమారు 150 నుండి 200 కుటుంబాలు తీవ్రమైన కాలుష్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు.డ్రైనేజీ పైపులైన్లలో తరచుగా మురుగునీరు నిలిచిపోయి తీవ్ర దుర్వాసన వస్తోందని పేర్కొన్నారు. తాగునీటి సరఫరా సక్రమంగా లేక ప్రజలు అవస్థలు పడుతున్నట్లు వెల్లడించారు.కాలనీలో వీధి దీపాలు సరిగా వెలగక చీకట్లు అలుముకుంటున్నాయని తెలిపారు.నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతాల సమీపంలో దుమ్ము, ధూళి ఎగిసిపడుతుండటంతో అనారోగ్య సమస్యలు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.స్థానిక పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం అండర్‌గ్రౌండ్ సంప్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని కోరారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, ప్రజల సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అన్ని చర్యలు తీసుకొని సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కారం చూపడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఎల్ అన్వేష్ రెడ్డి డి ఈ, సంతోష్ ఏ ఈ ఈ,విజయ్ బాబు మాజీ వైస్ చైర్మన్, ప్రభాకర్ వార్డు ఆఫీసర్,అరుణ్ వర్క్ ఇన్‌స్పెక్టర్, లచ్చిరామ్ శానిటేషన్ రిసోర్స్ పర్సన్,వెంకట్ రెడ్డి బిల్ కలెక్టర్ స్థానిక ప్రజలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు,

దేశ శాస్త్ర సాంకేతిక ప్రగతికి విశేష కృషి చేసిన మహనీయుడు డా"హోమి జెహంగీర్ బాబా

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా, నవంబర్ 02 (సింగిడి): భారత అణు విజ్ఞాన శాస్త్ర పితామహుడు, ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ హోమీ జెహంగీర్ భాభా జయంతి సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ భారతదేశాన్ని అణు విజ్ఞాన రంగంలో ప్రపంచ స్థాయికి తీసుకెళ్లడంలో హోమీ జె. భాభా చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. దేశ శాస్త్ర సాంకేతిక రంగ అభివృద్ధికి అందించిన సేవలు తరతరాలకు స్ఫూర్తిదాయకమని, భారతదేశ అణు పరిశోధనలకు పునాది వేసి, దేశ శాస్త్ర సాంకేతిక ప్రగతికి విశేష కృషి చేసిన మహనీయుడు హోమీ జె. భాభా అని కొనియాడారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని యువత శాస్త్ర సాంకేతిక రంగాల్లో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు,బీ ఆర్ ఎస్ మాజీ డివిజన్ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, స్ఫూర్తి గ్రూప్ అధ్యక్షులు గొడుగు యాదగిరి, చల్ల లీలావతి, శారదా, శ్రవణ్ కుమార్, బాలు,ప్రభాకర్, వెంకటేశ్వరరావు, శ్రీమన్నారాయణ, పాషా, సత్యనారాయణ, సదాశివ హై స్కూల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

యువత రాజకీయాల్లో ఉన్నప్పుడే..
దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుంది

- జవహర్‌నగర్ యూత్ బిఆర్ఎస్ అధ్యక్షుడుగా అశోక్ కుమార్ ఎన్నిక
- మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి





జవహర్‌నగర్, నవంబర్ 02 (సింగిడి): యువత రాజకీయాల్లో ఉన్నప్పుడే దేశం అభివృద్ధి పదంలోకి పయనిస్తుందని మేడ్చల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి పేర్కొన్నారు జవహర్ నగర్ బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడిగా పోలాస అశోక్ కుమార్ శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు, ఎమ్మెల్యే మల్లారెడ్డి పార్టీ శ్రేణులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపార్టీ బలోపేతానికి, యూత్ విభాగాన్ని ముందంజలో ఉంచేందుకు అశోక్ కుమార్ కృషి చేస్తారని మాజీ మంత్రి మల్లారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో యువతను ఏకం చేస్తూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆయన సూచించారు. అనంతరం అశోక్ కుమార్ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని నాకు ఇచ్చిన పార్టీకి ముఖ్యంగా మల్లారెడ్డికి, జవహర్ నగర్ బిఆర్ఎస్ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మాజీ మేయర్ మేకల కావ్య, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్లు ఆలూరి సంగీత రాజశేఖర్, పల్లపు రవి, బి ఆర్ఎస్ నాయకులు సింగన్న బాలరాజ్ పటేల్, సిద్ధులు యాదవ్, బండి నవీన్, పొలాస సాయి, కృష్ణ యాదవ్, యాకమ్మ మల్లమ్మ, విమల తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అశోక్ కుమార్‌కు పలువురు నాయకులు, శ్రేణులు అభినందనలు తెలిపారు.

పట్టభద్రుల ఓటు నమోదు వేగవంతం చేయండి

అమిత్ షా మహా పాదయాత్రను విజయవంతం చేద్దాం
చంద్రకాంత్



వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 02 (సింగిడి): బీజేపీ శ్రేణులకు రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ ప్రతాప్ రెడ్డి, బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు మమత ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా పరిధిలోని నవాబుపేట మండల కేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని బీజేపీ మండలం అధ్యక్షులు చంద్రకాంత్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మండల బీజేపీ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ సొల్కర్ రెడ్డి మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు ప్రక్రియ చివరి దశకు చేరుకుంటున్న నేపథ్యంలో అర్హులైన ప్రతి పట్టభద్రుడి ఓటును నమోదు చేయించేలా బీజేపీ నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు.

గ్రామగ్రామాన పర్యటిస్తూ అర్హులైన పట్టభద్రులను గుర్తించి, ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ ఐటీ సెల్ జాయింట్ కన్వినర్ శ్రీకాంత్ రెడ్డి, కిషన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్ గారు మండల ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, ఉప అధ్యక్షులు మహేందర్ రెడ్డి, మండల, అసెంబ్లీ కో కన్వినర్ చంద్రశేఖర్ రెడ్డి, కన్వినర్ మల్లేశం, కో కన్వినర్ బీమ్ రెడ్డి యువ మోర్చా జిల్లా ఉప అధ్యక్షుడు శ్రీహరి, మహిళా మోర్చా జిల్లా ఆఫీస్ సెక్యూరిటీ భవాని, మాజీ సర్పంచ్ జైపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ మహేందర్ సీనియర్ నాయకులు లక్ష్మణ్, నర్సిములు, దుర్గయ్య, నర్సిములు గారు శ్రీనివాస్ గారుబూత్ అధ్యక్షుడు శ్రీకాంత్, ఆంజనేయులు, అశోక్, యువ మోర్చా నాయకులు మణికంఠ రెడ్డి, వందేమాతరం సదానందం రమేష్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్ర ను విజయవంతం చేద్దాం

నవంబర్ 2న నిర్వహించనున్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా మహా పాదయాత్రను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొడుతూ, ప్రజలకు వాస్తవాలను వివరించాలని అన్నారు. ఓటరు జాబితాల ప్రక్షాళన ప్రక్రియ ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేస్తూ, ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. పట్టభద్రుల ఓటరు నమోదు పార్టీకి అత్యంత కీలకమైన కార్యక్రమమని, అర్హులైన ఒక్క పట్టభద్రుడు కూడా ఓటు నమోదు చేసుకోకుండా మిగిలిపోకూడదని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త బాధ్యతగా తీసుకొని పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను విజయవంతం చేయడంతో పాటు, నవంబర్ 2న జరిగే అమిత్ షా మహా పాదయాత్రలో పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

విద్యుత్ అక్రమ కనెక్షన్లు తీసివేసి విద్యుత్‌ను ఆదా చేయండి
సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్



కుత్బుల్లాపూర్, నవంబర్ 02 (సింగిడి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారంలోని ప్రభుత్వ భూములలో వెలిసిన అనేక అక్రమ బస్తీలలో ఉన్న గృహాలకు ఎటువంటి విద్యుత్ కనెక్షన్ లేకుండా కేవలం వైర్ల ద్వారా విద్యుత్ పొందుతూ విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్నారని అలాంటి కనెక్షన్లను గుర్తించి తొలగించి విద్యుత్ ఆదా చేయాల్సిందిగా నేడు సిపిఐ కుత్బుల్లాపూర్ మండల సమితి ఆధ్వర్యంలో గాజులరామారం సబ్ ఇంజనీర్ సునైనా కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాజులరామారంలోని ప్రభుత్వ భూములు కబ్జాదారులు కబ్జాలు చేసి అనేక వందల ఇండ్లను నిర్మించి కొన్నింటికి ఎలాంటి విద్యుత్ మీటర్లు లేకుండా నీటికి విద్యుత్తును పొందుతున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఇప్పటికే ఎల్ నినో ప్రభావంతో నీరు లేకపోవడం వల్ల విద్యుత్తు తగినంతగా ఉత్పత్తి లేకపోవడం వల్ల విద్యుత్తును కూడా ఆదా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుతున్న సందర్భంలో ఇక్కడి విద్యుత్ అధికారులు, సిబ్బంది విద్యుత్ చౌర్యాన్ని అడ్డుకొని విద్యుత్తును ఆదా చేయాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఇచ్చిన ఫిర్యాదుకు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ మండల కార్యదర్శి కే స్వామి, సహాయ కార్యదర్శి హరినాథ్ రావు, కోశాధికారి సదానంద, యువజన సంఘం అధ్యక్షుడు ప్రవీణ్, సిపిఐ నాయకులు నర్సింహులు శ్రీనివాస్ విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

బోరు మున్సిపాలిటీది.. పెత్తనం మాత్రం కొందరిదా?

- 20 రోజులుగా మంజీరా నీటి సరఫరా బంద్..
- 30 కుటుంబాలకు తప్పని తాగునీటి కష్టాలు
- బోరు నీటి వినియోగంపై ఆధిపత్యం కొనసాగుతోందంటూ ఆరోపణలు..
- ఇళ్లు ఖాళీ చేయాలని బెదిరిస్తున్నారంటూ బాధితుల ఆవేదన



సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 02 (సింగిడి): సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని మూడో వార్డు బ్రాహ్మణవాడలో తాగునీటి సమస్య తీవ్రరూపం దాల్చింది. మంజీరా నీటి సరఫరా నిలిచిపోయి దాదాపు 20 రోజులు గడుస్తున్నా సమస్య పరిష్కారం కాకపోవడంతో స్థానికంగా నివసిస్తున్న సుమారు 30 కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. కనీసం తాగునీటి అవసరాలు తీర్చుకోవడానికి కూడా ఇబ్బందులు పడుతూ, బిందెలతో నీటి కోసం తిరగాల్సిన దుస్థితి నెలకొందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మున్సిపల్ బోరు నీటిపై కొందరి ఆధిపత్యం?

స్థానికంగా ఉన్న మున్సిపల్ బోరు నీటిని కొందరు తమ వ్యక్తిగత అవసరాలకు ముందుగా వినియోగించుకున్న తర్వాతే ఇతర కుటుంబాలకు నీటిని తీసుకునే అవకాశం కల్పిస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. వాహనాలు కడగడం, చెట్లకు నీళ్లు పోయడం వంటి అవసరాలకు నీటిని వినియోగించిన అనంతరం మిగిలిన నీరు ఇతర కుటుంబాలకు సరిపోవడం లేదని వాపోతున్నారు. మున్సిపల్ బోరు అందరికీ ఉపయోగపడాల్సి ఉండగా, కొందరి నియంత్రణలో ఉండటంతో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని బాధిత కుటుంబాలు పేర్కొంటున్నాయి.

ఇళ్లు ఖాళీ చేయాలని బెదిరింపుల ఆరోపణలు

బ్రాహ్మణవాడలో నివసిస్తున్న పలు కుటుంబాలు అద్దె ఇళ్లలో ఉంటున్నాయి. ఈ నేపథ్యంలో కొందరు తమను ఇళ్లు ఖాళీ చేసి వెళ్లిపోవాలని బెదిరిస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. ఒకవైపు తాగునీటి సమస్య, మరోవైపు బెదిరింపులతో తీవ్ర మానసిక ఆందోళనకు గురవుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అధికారులు స్పందించేది ఎప్పుడు?

ఈ సమస్యను స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ దృష్టికి తీసుకెళ్లినా, సమస్యపరిష్కారానికి చర్యలు తీసుకోకుండా 'రేపు వస్తా.. ఈ రోజు వస్తా' అంటూ కాలయాపన చేస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. 20 రోజులు గడుస్తున్నా సమస్యకు పరిష్కారం లభించకపోవడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

కలెక్టర్, కమిషనర్ తక్షణమే స్పందించాలి

జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించి బ్రాహ్మణవాడలోని సుమారు 30 కుటుంబాలకు నిరంతరాయంగా తాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. మున్సిపల్ బోరు నీటిని ప్రతి కుటుంబానికి సమానంగా అందుబాటులోకి తీసుకురావాలని, బెదిరింపులు, వేధింపుల ఆరోపణలపై విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని వారు అధికారులను విజ్ఞప్తి చేస్తున్నారు.

కమ్యూనిటీ భవనాలు కాలనీల సమష్టి ఐక్యతకు ప్రతీకలు

- వందనపురి కాలనీలో నూతన కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమిపూజ
- ముఖ్య అతిథిగా హాజరైన మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్
- భవన నిర్మాణానికి పూర్తి సహకారం అందిస్తానని భరోసా



అమీన్‌పూర్,నవంబర్ 02 (సింగిడి): ప్రతి కాలనీలో కమ్యూనిటీ భవనాల నిర్మాణం ఎంతో ఆవశ్యకమని, అవి కాలనీవాసుల ఐక్యతకు, సమష్టి జీవనానికి వేదికలుగా నిలుస్తాయని అమీన్‌పూర్ పురపాలక సంఘ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ పేర్కొన్నారు. బీరంగూడ పరిధిలోని వందనపురి కాలనీలో నూతనంగా నిర్మించతలపెట్టిన కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణ పనులకు కాలనీ పెద్దలతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై శాస్త్రోక్తంగా భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు, అసోసియేషన్ ప్రతినిధులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం నందారం నరసింహ గౌడ్ మాట్లాడుతూ... ఒక కాలనీ పురోగతి సాధించాలంటే మౌలిక వసతులతో పాటు ప్రజలందరూ ఒకచోట కలుసుకునేందుకు ఇలాంటి కమ్యూనిటీ భవనాలు అత్యంత కీలకమన్నారు. ఈ భవనం కేవలం శుభకార్యాలకే పరిమితం కాకుండా, పిల్లల విద్యా సంబంధిత కార్యక్రమాలకు, మహిళల సమావేశాలకు, వయోవృద్ధులు విశ్రాంతిగా గడిపేందుకు, కాలనీ సమస్యలపై చర్చించుకునేందుకు బహుళార్థ సాధకంగా ఉపయోగపడుతుందని స్పష్టం చేశారు. అందువల్ల ప్రతి కాలనీలో ఇలాంటి భవనాలు ఏర్పాటు కావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. వందనపురి కాలనీ కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేసేందుకు తన వంతు సహకారాన్ని తప్పక అందిస్తానని, ఎల్లవేళలా కాలనీ అభివృద్ధికి అండగా ఉంటానని కాలనీవాసులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు, ప్రముఖులు, స్థానిక మహిళలు, పెద్ద సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

ఓటు హక్కు పరిరక్షణ కోసం ఢిల్లీకి బయలుదేరిన వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు



వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 02 (సింగిడి): ఓట్ చోరీకి వ్యతిరేకంగా గళమెత్తడానికి చలో ఢిల్లీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశ రాజధాని ఢిల్లీకి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు బయలుదేరారు. దేశ ప్రజాస్వామ్య పరిరక్షణే లక్ష్యంగా, ఓటు హక్కు పవిత్రతను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ చేపట్టిన చలో ఢిల్లీ ఓట్ చోరీకి వ్యతిరేక పోరాటంలో పాల్గొనేందుకు నాయకులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడటం, ప్రతి పౌరుడి ఓటు హక్కును పరిరక్షించడం మనందరి బాధ్యత అని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో వికారాబాద్, పరిగి, తాండూర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వికారాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లేశం, కర్ణాకర్ రెడ్డి, భాస్కర్, నర్సప, ప్రవీణ్, విజయ్ కుమార్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

దర్గా షరీఫ్"లో ఘనంగా ఉర్స్ ఉత్సవాలు
ముఖ్యఅతిథిగా హాజరైన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



కుత్బుల్లాపూర్, నవంబర్ 02 (సింగిడి): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 128 - చింతల్ డివిజన్ దర్గా షరీఫ్ లో ఉర్స్ - ఈ - షరీఫ్ ఆఫ్ హజ్రత్ జిందా షాహ్ మదార్ (ఆర్.ఏ.) వేడుకల్లో భాగంగా శుక్రవారం నిర్వహించిన చిరాగ్, కవ్వాలి కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గంగా, జమునా తహజీబ్ కు నిదర్శనం హైదరాబాద్ నగరమని, మతసామరస్యం, ఐకమత్యంతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ విజయ్ శేఖర్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు ఎర్ర శంకరయ్య, మసీద్ కమిటీ ప్రెసిడెంట్ ఎండీ.అబ్దుల్ ఖాదర్, సలహాదారులు ఎండీ.సిరాజ్, ఎండి.రషీద్, ఎండీ. రియాజ్, సభ్యులు బాబుమియా, గౌస్ భాయ్, వాజిద్, షేక్ అలీ, సీనియర్ నాయకులు ఫెరోజ్, బస్వరాజ్, ఆకుల ప్రభాకర్ గుప్తా, జల్దా లక్ష్మీనాథ్, మంజూర్ అలీ, సతీష్ గట్టోజి, మెహరున్నిసా బేగం, జునైద్, శౌకత్ అలీ, రమ్మీ గౌడ్, అల్లావుద్దీన్, ఇర్ఫాన్, జునైద్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వరుణ యాగం



కుత్బుల్లాపూర్, నవంబర్ 02 (సింగిడి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్‌లోని శ్రీ నల్లపోచమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో వరుణ యాగాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు సస్యశ్యామలంగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ ఈ యాగ క్రతువును చేపట్టారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు, ప్రత్యేక హోమాలు నిర్వహించారు. లోక కల్యాణం, ప్రజా సంక్షేమం, ప్రకృతి అనుకూలతను కాంక్షిస్తూ యాగంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

singidinews@gmail.com

SIR నిరసనలో పాల్గొన్నందుకు సారీ..



కోర్టుకు నటుడు ఇమ్రాన్ ఖాన్ క్షమాపణలు

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) ప్రక్రియకు వ్యతిరేకంగా జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొనడంపై బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ ఖాన్ బాంబే హైకోర్టులో బేషరతుగా క్షమాపణలు చెప్పారు. భవిష్యత్తులో ఇలాంటి ధర్నాలు, ఆందోళనల్లో పాల్గొనబోనని కోర్టుకు హామీ ఇచ్చారు. నిర్వాహకులతో తనకు ఎలాంటి సంబంధాలు లేవని, ఈ నిరసనలో పాల్గొంటే వచ్చే తీవ్రమైన పరిణామాల గురించి తనకు అవగాహన లేదని ఇమ్రాన్ ఖాన్ కోర్టుకు తెలిపారు.

ఈ నిరసనలో పాల్గొన్నందుకు గాను అక్టోబర్ 10న ఇమ్రాన్ ఖాన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో పాటు ఫారినర్స్ రీజినల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ ఆయనకు 'లీవ్ ఇండియా నోటీసు' (భారత్ వదిలి వెళ్లాలని) జారీ చేసింది.

మాకు అనవసరం..

తిరుపతి నుంచే ప్రయాణం మొదలైందంటూ మహాలక్ష్మి ఎమోషనల్ పోస్ట్



తమిళ సీరియల్ నటి మహాలక్ష్మి, తమిళ ప్రముఖ నిర్మాత రవీందర్ వివాహం 2022లో జరిగిన విషయం తెలిసిందే. అప్పట్లో వీరి పెళ్లి సౌత్ సినీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా మహాలక్ష్మి కేవలం డబ్బు కోసమే రవీందర్‌ను పెళ్లి చేసుకుందని, కొన్ని రోజులకే వీరిద్దరూ విడిపోతారని సోషల్ మీడియాలో నెటిజన్లు రకరకాల కామెంట్లు చేస్తూ విమర్శలు గుప్పించారు. అయితే ఆ ప్రచారాలన్నింటికీ ఈ జంట తమ ప్రేమతో చెక్ పెడుతోంది. నిత్యం వచ్చే వార్తలకు తమదైన శైలిలో రియాక్ట్ అవుతుంటారు. ఇదిలా ఉంటే..

తాజాగా ఈ క్రేజీ జంట తమ నాలుగో వివాహ వార్షికోత్సవాన్ని శ్రీవేంకటేశ్వరస్వామి దివ్యక్షేత్రమైన తిరుమలలో జరుపుకుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని మహాలక్ష్మి సోషల్ మీడియాలో ఒక ఎమోషనల్ పోస్ట్‌ను పంచుకుంది. తమ ప్రయాణం, జీవితం, ఒక అందమైన కొత్త ప్రారంభం నాలుగేళ్ల క్రితం సరిగ్గా ఈ తిరుపతి పవిత్ర పుణ్యక్షేత్రం నుంచే మొదలయ్యాయని ఆమె రాసుకొచ్చింది. అంతేకాకుండా, ఇతరులు తమ గురించి ఏమి చూస్తారు, ఏమి చెబుతారు లేదా ఎలాంటి వ్యాఖ్యలు చేస్తారు అనే దానితో ప్రేమకు సంబంధం లేదని స్పష్టం చేసింది. ప్రేమ అంటే ఇద్దరూ ఒకరినొకరు ఎలా భావిస్తున్నారు, ఒకరిపై ఒకరు ఎంత శ్రద్ధ వహిస్తున్నారు, ఒకరినొకరు ఎలా రక్షించుకుంటున్నారు అనేదే అసలైన విషయమని తెలిపింది. తామిద్దరం ఎప్పుడూ ఒకరినొకరు ప్రేమిస్తూ, శ్రద్ధ వహిస్తూ, రక్షించుకుంటూ ముందుకెళ్తామని చెబుతూ ట్రోలర్స్ నోళ్లు మూయించింది.



ప్రభాతనవ
SINGIDI తెలుగు దినపత్రిక
సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం



పూజా కార్యక్రమాలతో మొదలైన 'డేర్ డెవిల్'..

అజిత్ సరసన హీరోయిన్ ఎవరంటే?



కోలీవుడ్ అజిత్ కుమార్, మాస్ డైరెక్టర్ అధిక్ రవిచంద్రన్ కాంబినేషన్‌లో రాబోతున్న పవర్ ఫుల్ ప్రాజెక్ట్ 'డేర్ డెవిల్'. 'గుడ్ బ్యాడ్ అగ్లీ' తర్వాత వీరిద్దరి కాంబోలో వస్తున్న రెండో సినిమా కావడం వల్ల ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈనేపథ్యంలో.. తాజాగా, ఈ మూవీ పూజా కార్యక్రమాలతో గ్రాండ్‌గా ప్రారంభమైంది. ఈ వేడుకల్లో దర్శకుడు అధిక్ రవిచంద్రన్ ముహూర్తపు షాట్‌కు క్లాప్ కొట్టి షూటింగ్‌ను అధికారికంగా షురూ చేశారు. ఇక ఇందులో రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ పాల్గొన్నారు. ఈ చిత్రంలో ఉన్నిముకుందన్, పార్తిబన్, రెడిన్ కింగ్స్లీ, ప్రభు, సునీల్ కీలక పాత్రల్లో కనిపించబోతున్నట్లు మేకర్స్ స్పష్టం చేశారు. ఇక గత కొద్ది కాలంగా అజిత్ కుమార్ సరసన హీరోయిన్ ఎవరు నటిస్తున్నారనేదానిపై రకరకాల వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్ట్ నుంచి శ్రీలీల తప్పుకోగా, కొత్త భామ కోసం మేకర్స్ వెతుకుతున్నట్లు పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. తాజాగా జరిగిన 'డేర్ డెవిల్' పూజా కార్యక్రమాల్లో శ్రీలీల పాల్గొనడంతో ఆ పుకార్లన్నింటికీ చెక్ పడినట్లయింది. ఇక ఈ సినిమాతో అజిత్ భార్య, అందాల నటి షాలిని 'బ్రేవ్ హార్ట్ ప్రొడక్షన్' బ్యానర్‌ను స్థాపించి నిర్మాతగా ప్రయాణం స్టార్ట్ చేస్తుండటం విశేషం.

మళ్లీ మొదలైన వివాదం..

కెరీర్‌ను నాశనం చేశారంటూ త్రివిక్రమ్‌ను ఉద్దేశించి పూనమ్ కౌర్ సంచలన పోస్ట్..

నటి పూనమ్ కౌర్ చాలా కాలంగా సినిమాలకు దూరంగా ఉంటున్నప్పటికీ, నిత్యం ఏదో ఒక వివాదంతో వార్తల్లో నిలుస్తూనే ఉన్నారు. సోషల్ మీడియాలో ఆమె పెట్టే సంచలన పోస్టులు తీవ్ర దుమారం రేపుతుంటాయి. ముఖ్యంగా స్టార్ డైరెక్టర్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్‌కు, పూనమ్ కౌర్‌కు మధ్యగత కొద్దికాలంగా పరోక్ష యుద్ధం నడుస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఆమె పెట్టిన ఒక పోస్ట్ నెట్టింట తీవ్ర చర్చనీయాంశంగా మారింది. త్రివిక్రమ్ పేరును నేరుగా ప్రస్తావించకుండా ఆయనను ఫేక్ గురూజీ అని సంబోధిస్తూ పూనమ్ కౌర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తన కెరీర్‌ను ఆయనే ముగించారని, ఆయన చేసిన దుర్వినియోగాన్ని, ప్రవర్తనను తను ప్రశ్నించాననే కారణంతోనే ఇలా చేశారా అని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇప్పుడు దేవుడు ఆయనకు ఏం చేశాడో చూడాలంటూ, ఇప్పటికైనా కనీసం కొంతైనా సిగ్గుపడాలని సంచలన వ్యాఖ్యలు చేశారు. స్టేజీలు ఎక్కివేదికలపై నీతులు చెప్పవచ్చు కానీ, తను మాత్రం నిజ జీవితంలో వాటిని ఆచరిస్తానని ఘాటుగా రాసుకొచ్చారు. ఈ వ్యాఖ్యలు నేరుగా త్రివిక్రమ్‌ను ఉద్దేశించే పెట్టారంటూ సోషల్ మీడియాలోనూ పెద్ద ఎత్తున చర్చలు జరుగుతున్నాయి. ఇక ఈ పోస్ట్‌పై సోషల్ మీడియా వేదికగా నెటిజన్ల నుంచి భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొంతమంది నెటిజన్లు పూనమ్ ధైర్యాన్ని మెచ్చుకుంటూ ఆమెకు మద్దతుగా నిలుస్తుంటే, మరికొందరు మాత్రం ఆమె తీరును తీవ్రంగా విమర్శిస్తున్నారు.



మెగా ఇంట్లో మోగనున్న

పెళ్లి భాజాలు..

ఊహించని ట్విస్ట్ ఇచ్చిన సాయిదుర్గా తేజ్!



మెగా అభిమానులు ఎగిరి గంతేసే వార్త నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. మెగా మేనల్లుడు, యంగ్ హీరో సాయి దుర్గా తేజ్ త్వరలోనే ఒక ఇంటివాడు కాబోతున్నట్లు సోషల్ మీడియాలో పలు పోస్టులు చక్కర్లు కొడుతున్నాయి. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం.. నవంబర్ 5న అతికొద్ది మంది కుటుంబ సభ్యులు, అత్యంత ఆత్మీయుల సమక్షంలో సాయి దుర్గా తేజ్ ఎంగేజ్‌మెంట్ వేడుక చాలా సింపుల్‌గా జరగబోతున్నట్లు తెలుస్తోంది. ఇక పెళ్లికి సంబంధించి ఆల్రెడీ ముహూర్తం కూడా ఫిక్స్ చేసినట్లు టాక్. ఈ వేడుకను మెగా ఫ్యామిలీ మెంబర్స్ అందరూ కలిసి ఒక ప్రైవేట్ ఈవెంట్‌గా నిర్వహించబోతున్నారట. డిసెంబర్ 10న హైదరాబాద్ వేదికగా ఈ వివాహ వేడుక అత్యంత వైభవంగా జరగనుందని సమాచారం. తేజ్ పెళ్లి వార్త బయటకు రావడంతో మెగా అభిమానుల్లో తీవ్ర ఆసక్తి నెలకొంది. తమ అభిమాన హీరో పెళ్లి చేసుకోబోయే అమ్మాయి ఎవరు, ఆమె వివరాలు ఏంటనే దానిపై వెతుకులాట మొదలు పెట్టారు. ఆమె ఎవరో తెలుసుకునేందుకు ఫ్యాన్స్ ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. మరికొందరు మాత్రం తేజ్ ఊహించని ట్విస్ట్ ఇచ్చాడని అంటున్నారు.

Cinma సిన్మా సింగిడి Singidi

మంగళవారం
3-11-2026

Printed and Published by Mohan Pusala on behalf of Flamingo Media Networks, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar, Medchel Malkajgiri Dist.Hyderabad Telangana 500037.and Published from PLOT NO 74 A/D, KAMAKSHI NILAYAM, ESHWARIPURI COLONY, SAINIKPURI, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500094.
Editor : Pusala mohan, PRGI.REGN.NO. TGTEL/26/A4370. Cell 91 89199 18737